మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారిగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006



రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 11.09.2026 | సంపుటి : 01 | సంచిక : 253 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | FRIDAY | 11.09.2026 | Volume : 01 | Issue :253 | Pages : 12 | Cost : 2/-


### త్వరలో టీజీఎస్ఆర్టీసీలో
## కార్మిక సంఘాల ఎన్నికలు



హైదరాబాద్:గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టీజీఎస్ఆర్టీసీ మూసివేసే పరిస్థితి ఉండగా ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు పొన్నం ప్రభాకర్ సమాధానం ఇచ్చారు. పీఎం ఈడ్రైవ్ కింద హైదరాబాద్ నగరానికి 2,200 బస్సులు రాబోతున్నాయని అన్నారు. టీజీఎస్ఆర్టీసీలో కార్మిక సంఘాల ఎన్నికలను గత బీఆర్ఎస్? ప్రభుత్వం రద్దు చేసిందని, త్వరలో ఎన్నికల తేదీపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాల ఎన్నికలపై సంఘాల నేతలతో చర్చలు జరుగుతున్నాయని, కార్మిక సంఘాల ఎన్నికల తర్వాత ఆర్టీసీ వీలీన ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వంలో విలీనమైనా ఏపీ ఆర్టీసీలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలం అందించామని పేర్కొన్నారు. 347.47 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం : హైదరాబాద్ నగరానికి వంద మినీ బస్సులు రాబోతున్నాయని మంత్రి ప్రకటించారు. వాటిలో 50 పాతబస్తీకి, మరో 50 బస్సులు ఎంఎంటీఎస్, మెట్రోతో అనుసంధానిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 347.47 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పొందగలిగారని, ఇదొక రికార్డ్ అని పొన్నం వెల్లడించారు."ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత కొత్త బస్టాండ్లు నిర్మిస్తాం. వంద మినీ బస్సులు రాబోతున్నాయి.

### ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై
# అసెంబ్లీలో చర్చ



హైదరాబాద్: తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు. అయితే, దీనికి అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల కారణంగా ఒక్క మెగావాట్‌కు రూ.1.30 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. కేంద్రం నిబంధనలు సడలిస్తే పెట్టుబడులు మరింత పెరుగుతాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందని.. పారిశ్రామిక వృద్ధితో డిమాండ్ భారీగా పెరుగుతోందన్నారు. మరోవైపు, విద్యుత్ సబ్సిడీల కోసం ఏటా రూ.19 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అలాగే, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపైనా కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు అమ్రాబాద్‌లో 80 గ్రామాల సోలరైజేషన్‌కు పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇందుకోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు, ప్రజలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. అలాగే, సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలకు భట్టి విక్రమార్క సూచించారు.

### 'ఇగోలు పక్కనపెట్టి
## ప్రజాసేవకులుగా పని చేద్దాం'



అమరావతి: ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే అభివృద్ధి, పాలన కూడా పెండింగ్‌లో ఉన్నట్టేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశా రు. గత ప్రభుత్వ మద్యం విధానం అక్ర మాలను కలెక్టర్ల సదస్సులో సీఎం లేవనెత్తారు. వైఎస్సార్సీపీ హయాంలో మార్కెట్‌లోకి తెచ్చిన జే బ్రాండ్ కల్తీ మద్యం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది ఆరోగ్యం దెబ్బతిందని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఆ కల్తీ మద్యం బ్రాండ్లన్నింటినీ రద్దు చేసి ఇప్పుడు పారదర్శకంగా, నాణ్యమైన మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాధిపతులు హాజరయ్యారు. తొలి రోజు నాయక త్వం, రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ), తాగునీరు, గృహనిర్మాణం, జలధారతో పాటు జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాల పనితీరును మరింత మెరుగుపరిచే అంశాలపై సదస్సులో దిశానిర్దేశం చేశారు. రూ. 25,450 కోట్లు పెరిగిన జీఎస్టీ వసూళ్లు : ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రానికి ఉన్న అన్ని అవకాశాలను అన్‌లాక్ చేస్తూ ప్రతి శాఖలో సంస్కరణలు తీసుకొచ్చామని, ఆర్థిక ప్రగతిని ప్రతి నెలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 2022-23ను బేస్ ఇయర్‌గా తీసుకుంటే ప్రస్తుత ధరల ప్రకారం 13.44 శాతం వృద్ధి నమోదైందని, జీఎస్టీ వసూళ్లు గతేడాదితో పోలిస్తే రూ.25,450 కోట్లు పెరిగాయని వెల్లడించారు. వనరులు, టెక్నాలజీ ఉన్నా కొన్ని చోట్ల లోపం ఉందన్న సీఎం, రియాక్టివ్ గవర్నెన్స్‌కు స్వస్తి చెప్పి ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించాలని అధికారులను ఆదేశించారు.

### మంత్రి తుమ్మలపై
## బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు



హైదరాబాద్, సెప్టెంబర్ 10:
మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పనితీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంత్రిగా తుమ్మల చాలా బాగా పనిచేస్తున్నారని.. తాము ఇలాంటి మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఎప్పుడైనా ఫోన్ చేసినా తుమ్మల స్పందిస్తారని.. ఆదివారం రోజున కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పనిలో ఉన్న సమయంలో ఫోన్ ఎత్తలేకపోయినా తిరిగి కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేస్తే మంచి అని చెప్పాల్సిందేనని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.ఏదైనా సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తే ఓపికగా విని.. దాని పరిష్కారం కోసం ఫాలోఅప్ చేస్తారని బీజేపీ ఎమ్మెల్యేలు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు.. మళ్లీ ఫోన్ చేసి పరిస్థితిని వివరిస్తారని చెప్పారు. ఎప్పుడు సమస్య పరిష్కారం అవుతుందో కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తారని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

### రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన
## సోదరుడికి కట్టబెట్టాడు



హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని ఈరోజు ఆయన సందర్శించిన పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు.కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు.

### 22ఏ భూములపై చర్చకు డిమాండ్ మండలిలో రసాభాస
# బీఆర్ఎస్ వాకౌట్



హైదరాబాద్:తెలంగాణ శాసనమండలిలో 22ఏ నిషేధిత భూముల వివాదంపై తీవ్ర గందరగోళం నెలకొంది. సభ ప్రారంభమైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ రికార్డులు, 22ఏ భూములకు సంబంధించిన సమస్యలపై తక్షణమే పూర్తిస్థాయి చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే మండలి చైర్మన్ ఈ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ, ముందస్తు ఎజెండా ప్రకారం ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్మన్ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు దూసుకెళ్లి నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో సభను సజావుగా సాగనివ్వాలని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభ్యులు తమ స్థానాల్లో కూర్చుని సహకరించాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేసినప్పటికీ బీఆర్ఎస్ నేతలు శాంతించలేదు. ప్రభుత్వం చర్చకు భయపడుతోందని ఆరోపిస్తూ సభ జరుగుతున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులందరూ మండలి నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. వాకౌట్ అనంతరం మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ... శాసనమండలి ప్రాంగణంలో ప్రతిపక్ష సభ్యుల పట్ల మార్షల్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధుల హక్కులను భంగపరిచేలా మార్షల్స్ వ్యవహరించడం శోచనీయమని ఆయన మండిపడ్డారు.

### దివ్యాంగుల పింఛన్లపై సీతక్క
## కీలక ప్రకటన.

- దివ్యాంగుల పింఛన్లకు

**సెప్టెంబర్ 15 చివరి తేదీ**

హైదరాబాద్:తెలంగాణలో అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 15 చివరి తేదీ అని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,66,351 మంది దివ్యాంగులు పింఛన్లు పొందుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు దివ్యాంగుల పింఛన్ల కోసం 1,23,199 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించిన తర్వాత అర్హత ఉన్నవారికి పింఛన్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. థలసేమియా బాధితులకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు.

### రేవంత్ రెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన
## నోటీసులు ఇస్తాం



హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ఫేక్ అకౌంట్లను సృష్టించి ప్రతిపక్షాలపై అత్యంత దుర్మార్గమైన దాడికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా నిర్వహిస్తున్న ఒక ఫేక్ అకౌంట్‌లోని పోస్టులను పట్టుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం కన్నా దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదని ఎద్దేవా చేశారు. తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'సంధ్యా రావు' అనే ఫేక్ అకౌంట్ వెనుక కాంగ్రెస్ పార్టీ హ్యాండ్లర్లే ఉన్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ నకిలీ ఖాతాలో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ముఖ్యమంత్రి శాసనసభను తప్పుదోవ పట్టించారని, దీనికి బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి వెంటనే సభకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు ఫేక్ అకౌంట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, దాని వెనుక ఉన్న ముఠాను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అంశంపై ముఖ్యమంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని... అలాగే ఈ పరువు నష్టం, నకిలీ ఖాతాల వ్యవహారంపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

# తెలంగాణలో కరెంట్ వాడకం ఆల్-టైమ్ రికార్డ్.. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ వినియోగం

తెలంగాణలో 19,543 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్ గతేడాదితో పోలిస్తే 23 శాతం పెరిగిన కరెంట్ వాడకం అన్ని రంగాల్లో విద్యుత్ వినియోగం పెరగడమే కారణం తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం సరికొత్త రికార్డు సృష్టించింది. బుధవారం ఉదయం 10:41 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను విజయవంతంగా సరఫరా చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి 27న నమోదైన 19,506 మెగావాట్ల రికార్డును కేవలం ఆరు నెలల వ్యవధిలోనే అధిగమించడం గమనార్హం.గతేడాది ఇదే రోజు (2025 సెప్టెంబర్ 9) రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15,906 మెగావాట్లుగా నమోదైంది. దానితో పోలిస్తే, కేవలం ఏడాది వ్యవధిలోనే డిమాండ్ 23 శాతం పెరిగింది. రాష్ట్రంలో వ్యవసాయ, గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వాడకం గణనీయంగా పెరగడమే ఈ రికార్డు స్థాయి డిమాండ్‌కు



ప్రధాన కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ స్థిరంగా పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15,497 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ డిమాండ్, 2023-24లో 15,623 మెగావాట్లకు, 2024-25లో 17,162 మెగావాట్లకు పెరిగి, తాజాగా 19,543 మెగావాట్ల మైలురాయిని దాటింది.ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, రాష్ట్ర విద్యుత్ సంస్థలు ముందుచూపుతో ప్రణాళికలు రచించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా డిమాండ్‌కు తగినట్లుగా సరఫరాను కొనసాగించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక వ్యూహాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు ఇంధన శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో భవిష్యత్తులో పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్‌ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్‌ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. అర్హులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. ఓటీపీతో హెల్త్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.గురువారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈహెచ్‌ఎస్ కింద ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పారు. నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు 1.5 శాతం చొప్పున చెల్లింపు.. ప్రభుత్వం కూడా అంతే మొత్తం చెల్లిస్తుందని పేర్కొన్నారు. 921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఆ జాబితాలో 114 ప్రభుత్వ, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీ-ఆథరైజేషన్ చేసినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.

# కనీస వేతనాలు చెల్లించడంలో దేశానికి తెలంగాణ ఆదర్శం



**హైదరాబాద్, సెప్టెంబర్10:** కనీస వేతనాలు చెల్లించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శ ంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. గురువారం తెలంగాణ అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.అయితే ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై ప్రభుత్వం కమిటీ వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నదీమ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు.సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు.

# హైదరాబాద్ నుంచి బుల్లెట్ రైళ్లు.. మరో అప్డేట్ వచ్చేసింది

తెలంగాణ రవాణా రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిష్ఠాత్మక అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న బుల్లెట్ ట్రైన్ హబ్‌కు మొదటి అడుగు పడింది. హైదరాబాద్ మహా నగరాన్ని దేశంలోనే మొట్టమొదటి హైస్పీడ్ బుల్లెట్? ట్రైన్ కనెక్టివిటీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బుల్లెట్? ట్రైన్? హబ్?ను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో భారీ ఇంటిగ్రేటెడ్ మొబిలిటీ హబ్ పేరిట (సమీకృత సమగ్ర రవాణా కేంద్రం) ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మెగా మల్టీ మోడల్ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు అధికారికంగా ప్రారంభించారు.సర్వీస్ రోడ్డును ఆనుకుని : ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కోసం శంషాబాద్-తుక్కుగూడ ఔటర్ రింగ్ రోడ్డు (ా==) సర్వీస్ రోడ్డును ఆనుకుని ఉన్న బహదూర్‌గూడ పరిధిలో 796.28 ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఈ



మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఈ ప్రక్రియ కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం సేకరిస్తున్న మొత్తం స్థలంలో సర్వే నంబర్లు 28, 62 పరిధిలోని 750 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, మిగిలిన 46.28 ఎకరాలు ప్రైవేటు, పట్టా భూములుగా అధికారులు గుర్తించారు. నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఈ భూముల్లో ఎలాంటి లావాదేవీలు లేదా ల్యాండ్ డెవలప్‌మెంట్ పనులు చేపట్టరాదని రెవెన్యూ యంత్రాంగం స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోగా లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని పేర్కొంది.ప్రయాణికులు నేరుగా : సీఎం రేవంత్ రెడ్డి సరిగ్గా ఆరు నెలల క్రితం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. విమానాశ్రయ రన్‌వేకు అత్యంత సమీపంలో ఉండటం వల్ల భవిష్యత్తులో విమాన ప్రయాణికులు నేరుగా బుల్లెట్ రైలు సేవలను వినియోగించుకోవడానికి వీలవుతుంది. ఈ బహదూర్‌గూడ హబ్ కేంద్రంగా హైదరాబాద్-ముంబయి, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై (వయా అమరావతి) వంటి మూడు ప్రధాన హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ల కార్యకలాపాలను నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి ముంబయి, బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రయాణ సమయం కేవలం 2 గంటలకు తగ్గిపోనుందిఒకే చోట మెట్రో, అంతర్రాష్ట్ర బస్సులు : అంతేకాకుండా ఈ సమగ్ర రవాణా కేంద్రంలో 150 ఎకరాల్లో ఒక ఇంటర్నేషనల్ లెవెల్ మెగా బస్ టెర్మినల్‌ను కూడా నిర్మిస్తున్నారు. ఈ హబ్‌ను ప్రతిపాదిత నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్‌తో అనుసంధానించడం ద్వారా ప్రయాణికులు ఒకే చోట మెట్రో, అంతర్రాష్ట్ర బస్సులు, బుల్లెట్ రైళ్లు, విమాన ప్రయాణ సదుపాయాలను పొందవచ్చు. తద్వారా ఈ ప్రాంతం దక్షిణ భారతదేశంలోనే అత్యంత కీలకమైన, అతిపెద్ద ఆర్థిక-రవాణా హబ్‌గా అవతరించనుంది.

# కరెంట్ కోసం నీళ్లివ్వం.. తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ స్పష్టీకరణ

**హైదరాబాద్** :సాగు, తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేఆర్ఎంబీ ఆదేశం ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని తెలుగు రాష్ట్రాలకు సూచన నీటి పంపకాలపై ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి భగ్గుమన్న విభేదాలు 66:34 నిష్పత్తిలో నీరు కేటాయించాలని కోరుతున్న ఆంధ్రప్రదేశ్ 50:50 వాటా కావాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచించింది. ఉమ్మడి జలాశయాల నుంచి కేవలం విద్యుదుత్పత్తి కోసం నీటిని విడుదల చేయడం సాధ్యపడదని స్పష్టం చేసింది. తాగునీటికి ప్రథమ, సాగునీటికి ద్వితీయ ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే మిగిలిన అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని బోర్డు తేల్చి చెప్పింది.ఈ మేరకు సెప్టెంబరు 4న కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కంబోజ్ నేతృత్వంలో జరిగిన త్రిసభ్య




కమిటీ సమావేశ మినిట్స్‌ను బోర్డు ఇరు రాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి 2027 ఆగస్టు వరకు సాగునీటి కేటాయింపులపై ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరరాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి లేదు. ఈ అంశాన్ని త్వరలో జరగనున్న 21వ కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో చర్చించనున్నాం.అయితే, ఈ సమావేశ మినిట్స్‌లో వాస్తవాలను పొందుపరచలేదని, వాటిని తాము అంగీకరించడం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ రమేశ్ బాబు కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. మరో వైపు, తమ రాష్ట్రంలో తాగునీటి సరఫరా, చెరువుల నింపడం కోసం వచ్చే ఏడాది ఆగస్టు వరకు 104 టీఎంసీల నీరు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ బోర్డుకు విన్నవించారు. సెప్టెంబరు 3 నాటి నీటి నిల్వల ప్రకారం 66:34 నిష్పత్తిలో తమ వాటాకు రావాల్సిన 97.41 టీఎంసీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.దీనికి భిన్నంగా, నీటి పంపిణీ 50:50 ప్రాతిపదికన జరగాలని తెలంగాణ ఈఎన్సీ డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్ 12 ప్రకారమే నీటి వినియోగ ప్రాధాన్యతలను నిర్దేశించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి

**హైదరాబాద్ :**
తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గురువారం సచివాలయ ప్రాంగణంలో నిఘా ఏర్పాటు చేశారు.సచివాలయంలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.



ఆ తర్వాత సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేయడం వెనుక మరికొందరి పాత్ర ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.ఈ వ్యవహారంలో రెగ్యులర్ అధికారుల ప్రమేయం ఉందా? అన్నదీ ఏసీబీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు ప్రణాళికలు రచిస్తున్నారు: అద్దంకి దయాకర్



**హైదరాబాద్ :**అసెంబ్లీ సమావేశాల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య పోరు తీవ్రరూపం దాల్చింది. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ కక్షపూరిత కుట్రలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.”కాంగ్రెస్ శ్రేణులు డప్పులు కొడితే ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ ఏమైనా మైలపడిందా? దాన్ని శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసం?” అని బీఆర్ఎస్ నాయకులను ఆయన సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలకు ప్రజాసమస్యలు పట్టవని, కేవలం రేవంత్ రెడ్డిపై ఉన్న కడుపుమంటతోనే అసెంబ్లీని అభాసుపాలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.దళిత వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి తీవ్ర పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద నిర్వహించిన ‘చావు డప్పు’ నిరసనపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చట్టసభలు, ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు, ప్రభుత్వంపై కుట్రలకు ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు. వారే తప్పులు చేసి, పైగా ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్‌కే చెల్లిందని, వారి నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్ వయో పరిమితి మరో మూడేళ్లు పెంపు

**హైదరాబాద్** : పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) తదితర శాఖల్లో కానిస్టేబుల్ సమాన స్థాయి పోస్టుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి గరిష్ఠ వయో పరిమితిని ప్రభుత్వం మరో మూడేళ్లు పెంచింది. ఈ మేరకు సాధా రణ పరిపాలన శాఖ బుధవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ప్రభుత్వం గతంలో వివిధ ఉత్తర్వుల ద్వారా యూనిఫాం సర్వీసుల్లో ప్రత్యక్ష నియామకాలకు గరిష్ఠ వయో పరిమితిని ఏడు సంవత్సరాల పాటు పెంచింది. అయితే హోంశాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ పోస్టులకు నిర్దేశించిన వయో పరిమితుల్లో వ్యత్యాసం ఉందని సర్కారు గుర్తించింది. కానిస్టేబుల్ పోస్టులకు మూడేళ్ల వయో పరిమితి పెంపు : ప్రస్తుతం సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు గరిష్ఠ వయో పరిమితి 32 ఏళ్లు కాగా,




కానిస్టేబుల్ పోస్టులకు 29 ఏళ్లుగా ఉండటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీ లించింది. ఈ వ్యత్యాసాన్ని తొలగించే ఉద్దే శంతో కానిస్టేబుల్, సమాన స్థాయి పోస్టులకు మరో మూడేళ్ల వయో పరిమితి సడలింపు ఇవ్వా లని నిర్ణయం తీసుకుంది. ఈ తాజా నిర్ణయం ప్రకారం పోలీస్, ఫైర్ సర్వీసెస్, ప్రిజన్స్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లోని కానిస్టేబుల్, తత్సమాన స్థాయి పోస్టులకు వయో పరిమితి మరో మూడు సంవత్సరాలు పెరుగుతుంది. అయితే పోలీస్ శాఖలోని పీసీ డ్రైవర్ ఉద్యోగాలకు మాత్రం ఈ పెంపు వర్తించదు. గతంలో ఇచ్చిన ఏడేళ్ల వయో పరిమితి పెంపునకు అదనంగా ఈ మూడేళ్ల సడలింపు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు వర్తింపజేయనున్నారు. ప్రభుత్వ మేరకు తదుపరి నోటిఫికే షన్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించనున్నారు. ప్రభుత్వ విప్? బల్మూరి విజ్ఞప్తితో నిర్ణయం : పోలీస్ కానిస్టేబుల్ వయో పరిమితి పెంపు అంశాన్ని ప్రభుత్వ విప్? బల్మూరి వెంకట్ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వయో పరిమితిని పెంచుతూ జీవో జారీ చేసింది. సర్కారు నిర్ణయంపై ప్రభుత్వ విప్ బల్మూరి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సర్కారు తీసుకున్న తాజా నిర్ణయంతో ఎంతోమంది పోలీస్ అభ్యర్థులకు ఊరట లభించిందని, మళ్లీ పరీక్షలు రాసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.
పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పెంపు : తెలంగాణ పోలీస్ నియామక మండలి బోర్డు చేపట్టిన ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని పెంచారు. నేటితో గడువు ముగుస్తుండగా 16వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు పోలీస్ నియామక మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాసరావు వెల్లడించారు. అగ్నిమాపక-విపత్తు నిర్వహణ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, జైళ్ల శాఖల్లో కలిపి మొత్తం 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నియామక మండలి నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసిన విషయం తెలిసిందే.

ప్రజావాణి తెలుగు దైలీ

శుక్రవారం,
సెప్టెంబర్ 11, 2026



# మంత్రాలు చేస్తున్నారనే మూఢనమ్మకంతో మహిళ హత్య

- నెల్కి వెంకటాపూర్‌లో దారుణ ఘటన.. తల్లీకొడుకు అరెస్టు



**దండేపల్లి, సెప్టెంబర్ 10 (సమగ్ర ప్రజావాణి):** మంత్రాలు చేస్తున్నారనే మూఢనమ్మకం ఓ మహిళ ప్రాణాలను బలిగొన్న విషాద ఘటన దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్‌లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సింగతి లక్ష్మి (45) మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సింగతి రమేశ్, అతని తల్లి రాంబాయి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తమ అనారోగ్యానికి లక్ష్మి మంత్రాలు చేయడమే కారణమని వారు అనుమానించారు. ఈ మూఢనమ్మకంతో లక్ష్మిని హత్య చేయాలని తల్లీకొడుకులు పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు.మంగళవారం రాత్రి లక్ష్మి భర్త లచ్చన్న ఇంట్లో లేని సమయంలో రమేశ్ గొడ్డలితో ఆమెపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ గారు లక్షెట్టిపేట సీఐ, దండేపల్లి ఎస్సై రాజవర్ధన్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నిందితులు సింగతి రమేశ్, రాంబాయిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.మృతురాలి భర్త లచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూఢనమ్మకాల కారణంగా జరిగిన ఈ దారుణ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రజలు మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథం వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

# డీజే లు, బాణసంచా నిషేధం : సి ఐ కరుణాకర్.



**(ప్రజావాణి ) సెప్టెంబర్ :**10 వినాయకుడి ఆగమనం సందర్భంగా డీజే లు ఏర్పాటు చేయడం ,అధిక శబ్దం తో సంగీతం వినిపించడం,బాణసంచా కాల్చడం అనుమతించేది లేదు అని హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతం గా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గణేష్ మండపాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలి



- మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసిఫ్

**మద్దూరు సెప్టెంబర్ 10, ప్రజా వాణి,**వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు పలు మార్గదర్శకాలను ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ వెల్లడించారు. గణేష్ మండపాలు,విగ్రహాల రవాణా నిర్వాహకుల వివరాలను సంబంధిత ఆన్లైన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు పోలీసు నిబంధనల ప్రకారం మండపాల ఏర్పాటుకు ముందే అనుమతి తీసుకోవాలని సూచించారు ప్రతి మండపం వద్ద 24 గంటలు కనీసం ఇద్దరి వ్యక్తులు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉత్సవాల పేరుతో ప్రజల నుంచి బలవంతంగా చందాలు వసూలు చేయరాదని హెచ్చరించారు అలాగే మండపాల వద్ద లక్కీ డ్రా లు జూదం తరహా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మండపాల వద్ద బాధ్యత ప్రమాణాలను పాటించాలని ఎస్సై సూచించారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులు భక్తులు పోలీసు శాఖకు సహకరించి పండుగను శాంతియుతంగా సురక్షితంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి

- చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...
- నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ ప్రధాన కార్యదర్శి
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
- విజయ్ గణేష్ చిన్నరంగారి..





**సిద్దిపేట జిల్లా 10 సెప్టెంబర్:(ప్రజావాణి)** వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (TRRS) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని, ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయాలనీ వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో చాకలి రాష్ట్రం లో రజకుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ముందుకు సాగుతూ రజకుల హక్కుల సాధన దిశగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.హక్కుల సాధన కోసం చైతన్యంతో ముందుకు సాగాలనీ కోరారు. చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు....ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు మరియు తొగుట మండల రజక సంఘం అధ్యక్షుడు గణపతి నర్సింలు, రాచకొండ శ్రీనివాస్, చికోడ్ వేణు, పోతరాజు యాదగిరి, పరశురాములు, కనకరాజు, నరేష్, అరవింద్, వేణు సంజీవ్ లు పాల్గొన్నారు..

# నష్టపరిహారం ఇవ్వకుండా ముంపులోకి నెట్టేస్తారా 2009 సంవత్సరంలో ముల్లూరు గ్రామంలో భూమి ప్యాకేజీ ఇచ్చారు లింగాపురం గ్రామంలో 2017లో నోటీసులు ఇచ్చి నేటికీ పరిహారం లేదు బ్యాక్‌వాటర్‌తో పంటలు నష్టపోతున్నా పట్టించుకోవడంలేదు





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, సెప్టెంబర్ 10:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం ముల్లూరు గ్రామంలో పోలవరం నిర్వాసితులతో నిన్న రాత్రి ముల్లూరులో సమావేశం ఏర్పాటు చేయగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో 2009 సంవత్సరంలో భూమి ప్యాకేజీ ఇవ్వటం జరిగింది కానీ ఇంతవరకు మాకు ఆర్ అండ్ ఆర్ స్టక్చర్ గాని ఇవ్వలేదు ప్రతి సంవత్సరం వరదల్లో వస్తే బ్యాక్ వాటర్ వల్ల మా గ్రామం పొలాలు ముంపుకు గురవుతున్నాయి బ్యాక్ వాటర్ వల్ల పంటలు పండించే అవకాశం లేక ఇబ్బందులు గురవుతున్న నష్టపోతున్నాం కని మమ్మల్ని పట్టించుకోవడం లేదు కనుక మాకు ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి మాకు ఆర్ అండ్ ఆర్ పునారవాసం కల్పించి మమ్మల్ని తరలించే విధంగా చూడాలని అధికారుల్ని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం ఈరోజు లింగాపురం గ్రామాలలో సమావేశం అనంతరం ఆదివాసి గిరిజన నాయకులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావానికి గురవుతున్న తమ భూములకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని కూనవరం మండలం లింగాపురం గ్రామాల ఆదివాసీ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు నష్టపరిహారం అందిస్తామని 2017లో పోలవరం ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇచ్చినా, ఇంతవరకు పరిహారం చెల్లించలేదని వాపోయారు.గత మూడు, నాలుగు సంవత్సరాలుగా పోలవరం బ్యాక్‌వాటర్ కారణంగా సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టలేకపోతున్నామని రైతులు తెలిపారు. పంటలు వేసినా సరైన దిగుబడులు రాక పెట్టుబడులు కూడా దక్కడం లేదని, చివరకు అప్పులే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని నిల్వ చేస్తామని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయని, తమ భూములకు పరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు నీటిలో ముంచే ప్రయత్నం చేస్తున్నారని ఆదివాసీలు మండిపడ్డారు.ముల్లూరు గ్రామంలో 2009లో ఎకరాకు రూ.1.15 లక్షల చొప్పున పరిహారం ఇచ్చారని, అయితే ఇప్పటికీ మిగిలిపోయిన సుమారు 6.25 ఎకరాల భూమికి పరిహారం లేదా ప్రత్యామ్నాయ భూమి ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని చెప్పారు.

**శబరి బెల్ట్ గ్రామాల పరిస్థితి ఏమిటి?**

కూనవరం మండలంలోని శబరి బెల్ట్‌కు చెందిన పది నుంచి పన్నెండు ఆదివాసీ గ్రామాల భూముల విషయంలోనూ ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లోని భూములు 41 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతుంటే వాటికి నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఏళ్ల తరబడి పరిహారం, పునరావాసం విషయంలో కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి నీటిని నిల్వ చేసే ముందు ముంపు ప్రభావిత ప్రతి కుటుంబానికి భూమికి నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే లింగాపురం సహా శబరి బెల్ట్ గ్రామాల్లో ముంపునకు గురయ్యే భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ భూమి మరియు పునరావాసంపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ ప్రజలు కోరుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మేకల నాగేశ్వరరావు, బాబు బొర్రయ్య, సోడే శంకర్, శీలం పిచ్చయ్య, బొగ్గ వెంకమ్మ, సోడే శ్రీరాములు, పైదా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మద్దూరులో ఘనంగా ఆత్మ హత్యల నివారణ దినోత్సవం

- ఏ ఎన్ ఏం జ్యోతి ఆధ్వర్యంలో
- కిషోర బాలికలతో ప్రతిజ్ఞ
- ఆత్మ హత్యలతో సమస్యలు పరిష్కారం కావు
- మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం



**మద్దూరు సెప్టెంబర్10, ప్రజా వాణి,**ఆత్మ హత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏ ఎన్ ఏం జ్యోతి ఆధ్వర్యంలో ఆత్మ హత్యల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు, కిశోర బాలికలకు ఆత్మ హత్యల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం మాట్లాడుతూ తెలిసి తెలియని వయస్సులొ యువతి యువకులు ఒత్తిడులను జయించలేక ఆత్మ హత్యలు చేసుకోవడంతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఎవరైనా అలాంటి ఆలోచనలు కలిగి ఉంటే కుటుంబానికి మంచిది కాదని దేవుడు ఇచ్చిన ఆయుష్షు ముగిసే వరకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చే బిడ్డలుగా సమాజంలో జీవించాలని అన్నారు. మానసికంగా ఎవరైనా బాధపడుతుంటే తక్షణమే 14416 హెల్ప్ లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు మంజుల,శోభ, కిశోర బాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పై దళిత ఆత్మగౌరవ దండోరా మోగించాలి

- దళిత పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలుద్దాం..!
- గద్దల మహేందర్
- నిత్య చైతన్య భూమి నా తెలంగాణ



**మద్దూరు సెప్టెంబర్ 10, ప్రజా వాణి,**అది సాయుధ పోరాటపు అనవాళ్లు కలిగిన భూమిపై అంటరానితనం వివక్షత పరోక్ష రూపం దాల్చి, నేడు దళితులపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం అవలంబిస్తున్న తీరు పట్ల సభ్య సమాజం సిగ్గుపడేలా చేస్తుందనీ గద్దల మహేందర్అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటంలో ముందుండి, ప్రాణాలు వదిలిన వాళ్ళు ఆత్మగౌరవ నినాదంతో సాయుధులై తుపాకి తూటాలకు బలి అయిన వారు ఉన్నారు. సాయుధ పోరాటం నుండి మొదలై,శ్రీకాకుళం నక్సల్బరి తో పెనవేసి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమం నుంచి కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల కల్లోలాల ప్రాంతం నుంచి ఇంద్రవెల్లి అమరత్వం వరకు పెనుమంటలై, వరంగల్ భువనగిరి యుద్ధ నినాదమై, ప్రతి ఉద్యమంలో నా దళిత జాతి చైతన్యమై పోరాటం సాగించింది. పల్లెల్లో భూస్వామ్య వర్గాలు సాగించిన పెత్తందారులపై కమ్యూనిస్టుల నాయకత్వంలో ఉద్యమించి బానిస విముక్తి పోరులో ఎందరో అమరులైన దళిత జాతి రత్నాలు. అలాంటి చరిత్ర కలిగిన జాతిపై మనువదా భావజాల మనస్తత్వం కలిగిన బిఆర్ఎస్ పార్టీ వారి నాయకత్వం ప్రజా సమూహంలో విచ్చలవిడ ిగా సంస్కృతిని, భాషను పక్కనపెట్టి పౌరుష పదజాలంతో దూషించడం అంటే అత్యున్నత గౌరవప్రదమైన పదవిలో కొనసాగుతున్న వారిపై ఎంత చిన్నచూపు ఉందో వారి మనస్తత్వం ఏమిటో అర్థం అయింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై మొదలైన మాటల దాడి మొత్తం బిఆర్ఎస్ పార్టీ సాగించిన తీరు దళితుల పట్ల వారి ప్రేమ కనబడింది. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడే సందర్భంలో బ్లాక్ టీ షర్ట్ వేసుకొని వాటిపై నినాదాలు ముద్రించుకొని రావడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన సభ్యులు సహనం కోల్పోయి పోలీసులపై, దాడికి దిగారు.మహిళా పోలీసులతో దురుసుగా ప్రవర్తించి సీనియర్ శాసనసభ్యులు అర్ధ నగ్న ప్రదర్శన చేసి మహిళా లోకాన్ని కించపరిచేలా వ్యవహరించడం చూసాం. అంతటితో ఆగకుండా శాసనసభ సమావేశాలు జరగకుండా చేయాలనే ఒక ఎత్తుగడతో వీరు వ్యవహరించడం జరిగింది. వారి అసలు వ్యూహం ఏంటనేది ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మేము పాలకులుగా ఉండాలి తప్ప.! ప్రతిపక్షంలో ఉండకూడదనే ఒక ఆహంకార దూర్పుదితో వారి తీరు కనబడుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కేంద్రంగా వ్యూహరచన చేసిన కేసీఆర్ వారికి ఎలాంటి దిశ, నిర్దేశం చేసారో బయటకు రావాలి. ఇక్కడ ప్రభుత్వం కెసిఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అయినందువల్ల అసెంబ్లీకి రావాలని కోరడంలో ఇలాంటి ఇబ్బంది లేదు. అది రాజ్యాంగపరమైన ప్రజాస్వామ్యబద్ధంగా అడుగుతున్న డిమాండే. కానీ కెటిఆర్ ఇతర సహచర సభ్యులు చేస్తున్న హంగామా మొత్తం తెలంగాణ సమాజాన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టించే విధంగా ఉంది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షపాత్ర పోషించాల్సింది పోయి,వారి చేష్టలతో మాటలతో వ్యంగంగా ప్రవర్తించడం వెనక వీరి అగ్రవర్ణ మనువాద భావజాలం బయటపడింది. స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కేసీఆర్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలనే డిమాండ్తో కాంగ్రెస్ దళిత పక్షం ఎర్రవల్లి ఫామ్ హౌస్ ముట్టడికి పిలుపునిస్తే అక్కడ శాంతియుతంగా డబ్బులతో నిరసన తెలిపిన దళిత జాతి అడుగు జాడల్లో బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇక్కడి ప్రాంతం మహిల పడిందని, పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అంటే అది దళిత జాతి గౌరవాన్ని కించపరిచినట్లుగా భావించాలి.ఇంత అహంకార పూరితమైన మాటలు వారి చేష్టలు జరుగుతున్న పరిణామాలు నిశితంగా చూసిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మొత్తం ఘటనపై విచారణకు ఆదేశించడం దళిత సమాజం పట్ల ఆయనకున్న నమ్మకం గౌరవం గమనించవచ్చు. ఆధునిక యుగములో శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందిన దేశంలో కులాలు మతాలు లేవని మనమంతా ఒకటేనని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చెబుతుంది. దాన్ని అమలు చేయలేని వాళ్ళు ఇక్కడ అగ్రవర్ణ మనువాద భావజాలాన్ని బిఆర్ఎస్ పెంచి పోషించిన సందర్భం కనిపిస్తుందన్నారు. అంబేద్కర్ వారసులుగా ఆయన రాసిన రాజ్యాంగంపై దాడి జరుగుతుంది హక్కులు అనదొక్కబడు తున్నాయి. స్వేచ్ఛ,సమానత్వం సన్నగిల్లిపోయి దళితులను ఓటు బ్యాంకు గానే వాడుకొని, మళ్ళీ వారిని అంటరాని వారిగానే పరిగణిస్తున్న ఈ సమాజం పట్ల నిత్య చైతన్యం కావాల్సిన అవసరం ఏర్పడింది. మళ్లీ తెలంగాణలో భూస్వామ్య ఫ్యూడల్ మనువాద భావాజాలం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాములోనే మొదలైందనట్టుగా కనిపిస్తోంది. వారు వ్యవరించిన తీరు,నేటి ఈ సంఘటనను గుర్తు చేస్తున్నాయి.ఆనాడు ఉద్యమ సమయంలో దళితులకు అనేక హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ వాటి అమలులో ఎంత చిత్తశుద్ధితో ముందుకు సాగిందో గమనించాలి దళిత ముఖ్యమంత్రితో మొదలైన వారి హామీ మూడు ఎకరాల భూమితో సాగిన తీరు చివరికి మంత్రివర్గంలో దళితుల్ని ఇంటికి పంపించిన వైనం ఇసుక మాఫియాకు ఎదురు తిరిగిన నేరెళ్ల దళితులపై ఆనాటి మీ ప్రభుత్వం దర్డ్ డిగ్రీ ప్రయోగించి, వారి మానసిక హింసకు పాల్పడింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సంఘటనలకు ఆనాటి మీ ప్రభుత్వం మీ నాయకత్వం బాధ్యత వహించాల్సి వస్తుంది కావున నేడు జరిగిన ఈ పరిణామాలన్నిశీటికి బిఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలి.దళిత సమాజాన్ని కించపరిచేలా మాట్లాడిన వారిపట్ల రాజ్యాంగపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళిత సమాజం వైపు నుండి విన్నవించుకుంటున్నామన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

- కురవిలో 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 10 ప్రజావాణి:**కురవి పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ కురవి పాఠశాల ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురవి మండలంలో పనిచేస్తున్న 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి కురవి మండల శాఖ అధ్యక్షులు వెంపటి సీతారాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కురవి మండల తహసీల్దార్ విజయ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.విశిష్ట అతిథిగా హాజరైన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 6 డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు పీఆర్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాగట్లపూడి శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట శివప్రసాద్, మాజీ అధ్యక్షులు తుడి వెంకటేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, శ్యామల దేవి, దామోదర్, మధుసూదనా చారి, జిల్లా బాధ్యులు దాసరి శేఖర్, దేవేందర్, సునీత తదితరులతో పాటు పలువురు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 10 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షుడు లొంగరి మల్లేష్ ఆధ్వర్యంలో మంచాల చెరువు కట్టపైన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు ఎడ్మనరేందర్ రెడ్డి ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ రజా కారులతో ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగిన అక్కడ ప్రజలకు అండగా ఉంటూ పోరాటం చేసిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు ఆనాడు దొరలతో పోరాటం చేసి దొరలను ఎదిరించి వందలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు భూము లు పంచిన గొప్ప తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు మర్చిపోలేనివి అని ప్రతిఒక్కరు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ గీత కార్మికులకు బీడీ కార్మికులకు ప్రభుత్వం ఎలాగైతే 50 ఏండ్లు దాటిన కార్మికులకు పింఛన్లు ఇస్తుందో 50 ఏండ్లు దాటిన రజక కార్మికులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండల రజక సంఘం అధ్యక్షుడు లొంగరి మల్లేష్, మండల ఉపాధ్యక్షుడు మొగిలి శ్రీశైలం, మంచాల రజక సంఘం గౌరవ సభ్యులు చిల్లపురం గాలయ్య, అన్నారం బుగ్గరాములు, రజక సంఘం రాష్ట్ర నాయకులు అవతాపురం శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి బాలరాజ్, మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు వడ్లకొండ యాదయ్య, చిత్తపురం గ్రామశాఖ అధ్యక్షుడు నాంపల్లి శీను, తాళ్లగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు బాలరాజ్, మంచాల మండల రజక సంఘం కార్యదర్శి కొత్తపెల్లి వెంకటేష్, ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి జంగయ్య, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్, వైయస్సార్ యువసేన మండలం నాయకుడు లొంగరి యాదగిరి, మంచాల గ్రామసర్పంచ్ మానస వినయ్, ఉపసర్పంచ్ ఓరిగంటి లింగంగౌడ్, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు రావుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమాకర్ రెడ్డి, మండలం రజక సంఘంసభ్యులు నాంపల్లి రాములు, మండల గౌరాధ్యక్షుడు చిల్లపురం స్వామి, గ్రామ కార్యదర్శిలు, మండల కార్యదర్శిలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం

- మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు



**రాయికల్, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎప్పటికీ అవసరమని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. గురువారం రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో పిల్లలకు అమలు చేస్తున్న ప్రాథమిక అక్షరాభ్యాస,అంకెల అభ్యసన బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు చదవడం,రాయడం సామర్థ్యాన్ని పరీక్షించి వసతుల గురించి ఉపాధ్యాయులను ఆరా తీశారు.అనంతరం గ్రామానికి చెందిన దాతలు సుందరగిరి గంగాధర్, నీలి మహేందర్ లు 10వేల రూపాయల విలువగల రెండు నల్లబల్లలను పాఠశాలకు విరాళంగా అందజేశారు.దాతలను అధికారి అభినందించారు.గ్రామస్తుల సహకారం,దాతల తోడ్పాటు ఇలాగే కొనసాగితే వీరాపూర్ పాఠశాల ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు హరికృష్ణ, రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 'వేతన పెంపు' ఏది?

- మంత్రి హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అడుగు పడని ముందడుగు
- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని శ్రామిక వర్గం ఆవేదన

**జైపూర్/శ్రీరాంపూర్, సెప్టెంబర్ 10,ప్రజావాణి :** సింగరేణి బొగ్గు గని బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతన పెంపు అంశం మళ్లీ మొదటికొచ్చింది. నల్లబంగారం తవ్వకాల్లో శాశ్వత కార్మికులతో సమానంగా శ్రమిస్తున్న తమకు కనీస వేతనాలు అమలు కాకపోవడంపై కార్మిక లోకం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గతంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**హామీలు సరే.. అమలు ఎప్పుడు?**

శాఖాపరమైన సమీక్షలు, గనుల సందర్శనల వేళ కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ప్రకటించిన రాష్ట్ర గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాల సవరణపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. "కాంట్రాక్ట్ కార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం అందిస్తాం" అని మంత్రి చెప్పిన మాటలు క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. ప్రభుత్వంలో నెలల సమయం గడుస్తున్నా, జీతాల పెంపుపై నిర్దిష్టమైన ఉత్తర్వులు విడుదల కాకపోవడంతో దాదాపు 25 వేల మందికి పైగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.




**రూ.26 వేల కనీస వేతనం డిమాండ్**

ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి నెలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దాంతోపాటు హైపవర్ కమిటీ సిఫార్సుల ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ (ESIC) , ఉచిత వైద్య సదుపాయాలు పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని స్పష్టం చేస్తున్నాయి.

గనుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పొట్టకొట్టడం సరికాదు. మంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారమే వెంటనే వేతన జీవో విడుదల చేయాలి." --- కార్మిక సంఘాల ప్రతినిధులు

ప్రభుత్వం వైఖరిపైనే ఆశలు

కాంట్రాక్ట్ ఉద్యోగులకు గతేడాది బోనస్ రూపంలో కొంత ఊరట లభించినప్పటికీ, శాశ్వత ప్రాతిపదికన నెలానెలా వచ్చే వేతనాల పెంపు మాత్రమే తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని కార్మికులు పేర్కొంటున్నారు. కార్మిక శాఖ , సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి, మంత్రి వివేక్ ఇచ్చిన హామీ ప్రకారం జీతాల పెంపు ప్రక్రియను వేగవంతం చేయాలని బొగ్గు గని కార్మికులు కోరుతున్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ , అవుట్‌సోర్సింగ్ కార్మికులు ప్రధానంగా క్రింది డిమాండ్లను లేవనెత్తుతున్నారు:

కనీస వేతనం రూ.26,000: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని.

సమాన పనికి సమాన వేతనం: శాశ్వత (రెగ్యులర్) కార్మికులతో సమానంగా గనుల్లో శ్రమిస్తున్నందున, వారికి కూడా అదే స్థాయి వేతనాలు , ప్రయోజనాలు వర్తింపజేయాలని.

హైపవర్ కమిటీ సిఫార్సులు: హైపవర్ కమిటీ గైడ్‌లైన్స్, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం వేతన సవరణ అమలు చేయాలని.

వైద్య , ఆరోగ్య భద్రత: సింగరేణి కార్పొరేట్ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ కార్మికులకు , వారి కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్య సేవలు (OP & IP) అందించాలని.

ప్రమాద బీమా, సామాజిక భద్రత: గనుల్లో పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినా లేదా గాయపడినా యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, తగిన బీమా సౌకర్యం కల్పించాలని.పీఎఫ్ (CMPF) , ఇతర ప్రయోజనాలు: చట్టబద్ధమైన పీఎఫ్ మినహాయింపులు సక్రమంగా అమలు చేసి, ప్రతి ఏటా పీఎఫ్ స్లిప్‌లు అందజేయాలని కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# హుజురాబాద్ లో చిట్యాల ఐలమ్మ వర్ధంతి

**హుజురాబాద్ సెప్టెంబర్ : 10 (ప్రజావాణి)** హుజురాబాద్ పట్టణంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రోట్ల సుహాసిని గారు,టౌన్ సి ఐ కరుణాకర్ గారు ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొలిపాక సారయ్య,కొండపాక శ్రీనివాస్,బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకులు చిలుకమారి శ్రీనివాస్ పాల్గొన్నారు.మరియు ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొని ఐలమ్మ కు నివాళులర్పించి నినాదాలు చేశారు.



# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు ఎంపిక



**ప్రజావాణి సెప్టెంబర్ 10** జిల్లా స్థాయి యోగ పోటీలలో కమలాపూర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు వివిధ భాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు వివరాలు 12-14 ఏళ్ల విభాగం ప్రాప్తి (6 తరగతి )-1వ స్థానం దీక్షిత(7 తరగతి)-1వ స్థానం సహస్ర(6 తరగతి)-5వ స్థానం 8-10 ఏళ్ల విభాగం హారిక (5 తరగతి )-3వ స్థానం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను వారికి చక్కటి శిక్షణ అందించిన యోగ రత్న అవార్డు గ్రహీత కోట రజిత మరియు పీఈటి సంగీతను ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకం గా అభినందించారుద

# గరిడేపల్లి మండలంలో 32 చెరువులకు నీళ్లెప్పుడు?

- 15 రోజులుగా సాగర్ ఎడమ కాలువకు నీళ్లు వస్తున్నా నిండని చెరువులు
- మండలంలోని చెరువులను పరిశీలిస్తున్న సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబు

**గరిడేపల్లి సెప్టెంబర్ 10(ప్రజావాణి)** గరిడేపల్లి: నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గత 15 రోజులుగా నీళ్లు వస్తున్నా గరిడేపల్లి మండలంలోని చెరువులు, కుంటలు నిండడం లేదని, దీంతో మండలంలో తాగునీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని సుభాష్ నగర్ చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో మొత్తం 32 చెరువులు ఉన్నాయని, అందులో మూడు చెరువులకు మాత్రమే అధికారికంగా ఫీడర్ ఛానల్ ఉందని, అయినా ఇప్పటి వరకు ఒక్క చెరువు కూడా నింపలేదని విమర్శించారు. కేవలం మంచినీటి అవసరాల కోసమే నీటిని విడుదల చేస్తున్నామని చెబుతున్నారని, చెరువులు నింపకపోతే భూగర్భ జలాలు పెరగవని, ఫలితంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తప్పదన్నారు. వెంటనే మండలంలోని అన్ని చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. స్థానిక మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బోర్లు, బావుల కింద ఎక్కడో రెండు ఎకరాల వరకు వరి నాట్లు వేసుకున్న చిన్న, సన్నకారు రైతులకు సైతం చెరువుల నీరు ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రైతులు వారి మల్లారెడ్డి, వీరయ్య, గొల్ల వీరయ్య, సైదులు, గొల్ల లింగయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, గుర్రం పిచ్చయ్య, గుర్రం బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, నంద్యాల రాంరెడ్డి, చింతలచెరువు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం మాజీ ఎంపీటీసీ ఇంట్లో చోరీ కలకలం





**ముదిగొండ సెప్టెంబర్ 10 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండలం ముత్తారం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోరీ ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాలపొంగు శ్రీను ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వెండి, బంగారం, నగదును అపహరించినట్లు సమాచారం.కుటుంబ సభ్యులు ఇంటి బయట వరండాలో నిద్రిస్తుండగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది.ఈ ఘటనలో సుమారు 40 తులాల వెండి, రెండు పుస్తెలు కలిపి 8 గ్రాముల బంగారం, రెండు ఉంగరాలు కలిపి 4 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదు అపహరణకు గురైనట్లు సమాచారం.బంగారం, వెండి విలువతో కలిపి చోరీకి గురైన మొత్తం సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.చోరీ విషయాన్ని బాధితులు పోలీసులకు సమాచారం అందించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవాలకు సన్నాహాలు

- నేడు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 10** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జాతీయ, రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి. స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ, వ్యూహరచనపై చర్చించేందుకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ రోడ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ మేరకు గురువారం పెద్దపల్లిలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య పాల్గొని మాట్లాడారు. స్వర్ణోత్సవ సన్నాహక సమావేశానికి జాతీయ, రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు హాజరై ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు.జిల్లాలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా, మండల కమిటీల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సంఘం 50 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కవ్వంపల్లి సతీష్, పాల రాజేశం, జిల్లా కో-కన్వీనర్లు ఆకునూరి బాల అంకుష్, శనిగరపు పోచన్న, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ప్రజావాణి శాయంపేట** భూస్వామ్య వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా రజక కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు. వెట్టిచాకిరీ విధానాన్ని రూపుమాపడం లోనే కాకుండా తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపెల్లి రవీందర్ వైనాల కుమారస్వామి చిందం రవి కుసుమ శరత్ రవిపాల్ నిమ్మల రమేష్ బాసని రవి వరదరాజు మార్కండేయ చంద్ర మొగిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.బి



# బెజ్జంకి మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఎస్ఐ తోట తిరుపతి హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం:

ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు దీటి రాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ రజకుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూమల మహేష్, సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు తిప్పారపు మహేష్,నర్సింగరావు, ముదిరాజు సంఘం నాయకులు కొరివి తిరుపతి, యాదవ సంఘం నాయకులు కల్లూరి అజయ్, బోనగిరి లింగం, మండల రజక సంఘం నాయకులు కూరెల్ల బాలయ్య, గౌరవ అధ్యక్షులు వద్దూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేములవాడ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వంగపల్లి క్రాస్ రోడ్డు ప్రమాదాలకు నిలయం





**ప్రజావాణి సెప్టెంబర్ 10** కమలాపూర్ మండలం వంగపల్లి క్రాస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుంది వంగపల్లి క్రాస్ యూటర్న్ తీసుకునే వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వంగపల్లి వైపు నుంచి కమలాపూర్ వైపు వెళ్లే గ్రానైట్ లారీలు ఇతర లారీ వాహనాలతో పాటు బస్సులు చిన్న వాహనాలు సైతం నిబంధనలకు విరుద్ధంగా నేరుగా కమలాపూర్ రోడ్డుకు మల్లుతున్నాయని స్థానికులు చెబుతున్నారు దీంతో కమలాపూర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వంగపల్లి క్రాస్ వద్ద ప్రమాదాలు నిలయాలకు గతంలో యూటర్న్ ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ ఇప్పటికి సరైన హెచ్చరికలు బోర్డులు స్పష్టమైన రోడ్డు సూచనలు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ సమస్యలపై గతంలో పలుమార్లు కథనాలు ప్రచురించినప్పటికీ అధికారులు స్పందించలేకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ప్రమాదం జరగ ముందే సమస్యను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం మంచిదాని ప్రజలు అభిప్రాయపడుతున్నారు వంగపల్లి క్రాస్ వద్ద ప్రమాదాల నిలయాలకు వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి యూటర్న్ వద్ద వాహనాలు రాకపోకలకు క్రమబద్ధీకరించాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు

## గుడిరేవు--2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మేళా



**దండేపల్లి, సెప్టెంబర్ 10 ( సమగ్ర ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ్ మాసం వేడుకల్లో భాగంగా గురువారం దండేపల్లి మండలం గుడిరేవు--2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మేళా, పోషకాహార వంటకాల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు మమత మాట్లాడుతూ సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించే పోషణ్ మాసం వేడుకల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పోషకాహారంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమన్నారు. మేళాలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఇంటికి తీసుకెళ్లే రేషన్, వేడి వండి అందించే భోజనం, స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో తయారు చేసిన వివిధ పోషకాహార వంటకాలను ప్రదర్శించారు. శరీర ఎదుగుదలకు అవసరమైన మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాధాన్యతను వివరించారు. ఆహారంలో వైవిధ్యాన్ని పెంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ప్రజలు, తల్లులు, గర్భిణీలు, సంరక్షకులు తమ సమీపంలోని పోషణ్ మేళాల్లో పాల్గొని పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతపురి కళావతి, పల్లె దవాఖానా వైద్యుడు రాజు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రాజేశ్వరి, లక్ష్మీ, పద్మ, విజయశ్రీ, ఆయా సుజాత, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటా స్ఫూర్తితోనే సామాజిక న్యాయం సాధ్యం



**టెక్మాల్ సెప్టెంబర్ 10: (మన ప్రజావాణి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41 వ,వర్ధంతిని గురువారం టెక్మాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం అధ్యక్షులుఎర్రోళ్ల రమేష్ మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్లయ్య, రాములు,సందీప్,సాయి, లక్ష్మణ్,మధు,వంశీ, మహిళలు,యువకులు, కుల సంఘాలలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుద

## శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి: డిఎస్పీ వాహిదుద్దీన్

- రైతు వేదికలో గణేష్ ఉత్సవ కమిటీలతో అవగాహన సమావేశం
- నిబంధనలు పాటించాలని డీఎస్పీ వాహిదుద్దీన్ సూచనలు
- ప్రజలు, వాహనాలకు ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించాలి
- ఎంఆర్ఓ రహీముద్దీన్, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ సాగర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరు



**కుమురంభీమ్, సెప్టెంబర్ 10, (ప్రజావాణి) సిర్పూర్ (టి):** వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సిర్పూర్-టి రైతు వేదికలో పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వాహిదుద్దీన్ మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పోలీసులకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రహీముద్దీన్, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ సాగర్, మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- తిలక్‌నగర్‌లో 41వ వర్ధం తి సందర్భంగా ఘన నివాళులు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 10** తెలంగాణ సాయుధ పోరాటంలో వీరవనితగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్‌లో ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి దోపిడీకి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని కొనియాడారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో మహిళల్లో నూతన చైతన్యం ఏర్పడిందని పేర్కొన్నారు.



హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రజకుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దమనిషి బొడ్డుపల్లి రామ్మూర్తి, గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ



అధ్యక్షుడు భూతగడ్డ సంపత్, సామాజిక కార్యకర్త మంద భాస్కర్, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, రాచమల్ల సతీష్, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ఎలపోతారం మొగిలి, నరసయ్య, బొడ్డుపల్లి మొండయ్య, మహేష్, శ్రీనివాస్, మధునయ్య, గండు రంగయ్య, బొడ్డుపల్లి మోహన్, ముత్తునూరి మల్లికార్జున్, శ్యాంసుందర్, పవన్, ముక్కెర రాజేశం, బొడ్డుపల్లి సంతు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ ఆసుపత్రిలో రోగులకు నరకదర్శనం: అత్యవసర విభాగంలో సిబ్బంది ప్రవర్తనపై విమర్శలు!

- ఎమర్జెన్సీ సేవలందించడంలో ఆలస్యం... 'హెడ్ నర్స్' దురుసు ప్రవర్తనపై భగ్గుమంటున్న ఏజెన్సీ ప్రజలు!

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 10 (ప్రజావాణి):** స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవల కోసం వచ్చే పేద, ఏజెన్సీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల కొందరు సిబ్బంది బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారని బాధితులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు తక్షణ ప్రాథమిక చికిత్స అందించడంలో ఆలస్యం జరుగుతోందని, ఆసుపత్రి యాజమాన్య పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర విభాగంలో కాలయాపన -- 'హెడ్ నర్స్' ఇష్టారాజ్యం!

తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రి అత్యవసర విభాగానికి వచ్చే రోగులకు తక్షణమే మందులు, ప్రాథమిక చికిత్స అందించాల్సి ఉండగా, సిబ్బంది సరైన రీతిలో స్పందించడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా అక్కడ విధుల్లో ఉండే హెడ్ నర్స్ వ్యవహార శైలిపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అత్యవసర సమయంలో మందులు అడిగితే "ఇక్కడ ఏ టాబ్లెట్లూ లేవు... మేము ఇవ్వం" అంటూ అత్యంత దురుసుగా, నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి చికిత్సకు కూడా బయటి విభాగానికి వెళ్లి ఓపి చీటీలు తెచ్చుకోవాలని చెబుతూ



కాలయాపన చేస్తుండటంతో, రోగులు మరియు వారి బంధువులు ఆసుపత్రి ప్రాంగణంలోనే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

వైద్యుల గైర్హాజరు -- నిబంధనల ఉల్లంఘన

వైద్యులు అందుబాటులో లేని సమయంలో కొందరు సిబ్బంది తగిన పర్యవేక్షణ లేకుండా సొంతంగా వైద్య నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రత్యక్ష సలహా మేరకే మందులు పంపిణీ చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల రోగుల ఆరోగ్య భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. దేవుడిలా భావించే



వైద్యాన్ని అందించాల్సిన ఆసుపత్రిలో ఇటువంటి పరిణామాలు చోటుచేసుకోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు. డిఎమ్‌హెచ్‌ఓ పరిశీలించండి!

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక ప్రధాన ఆసుపత్రిలో సేవల తీరును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎమ్‌హెచ్‌ఓ) నేరుగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అత్యవసర రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్న హెడ్ నర్స్‌తో పాటు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో పూర్తిస్థాయి ఉచిత వైద్య సేవలు అందేలా చూడాలని స్థానిక ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం -- వర్ధంతి సందర్భంగా నివాళులు

**కొనరావుపేట : సెప్టెంబర్ 10 ప్రజావాణి** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఆమె త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నాటి సామాజిక, ఆర్థిక దోపిడీకి ఎదురొడ్డి పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ నేటి



తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాడటమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సమాజంలో వివక్ష, దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ప్రశ్నించే ధైర్యాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు అలువల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అలవాల,బాలయ్య,శంకరయ్య,రాజు, మల్లేశం, అంజయ్య, రమేష్, తిరుపతి,సర్పంచ్ కంటెల్లి నాగరాజు, AMC చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్,వార్డ్ సభ్యులు బుర్ర రమేష్, ఉప్పల గంగయ్య , జేఏసీ నాయకులు ఉప్పల అంజయ్య, దొబ్బల స్వామియేలు, వివిధ కులసంఘాల నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్

**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 10. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో నిర్వహించిన, 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గూడూరు జోనల్ స్థాయి క్రీడా పోటీలు, ఎంపికల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహద పడతాయని తెలిపారు. క్రీడాకారులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ, గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమిని నిరాశగా భావించకుండా ఒక సవాలుగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి పునాదులని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు మార్గాలు, మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వ్యసనాలు యువత భవిష్యత్తును



దెబ్బతీసే ప్రమాదం ఉన్నందున, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ... నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో కార్యక్రమంలో సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించవద్దని సూచించారు. అలాగే "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అనే సందేశాన్ని





విద్యార్థులకు అందించారు. క్రీడలు, విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో కృషి చేయాలని, తద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

● జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం బండారుపల్లిలోని తెలంగాణ గురుకుల పాఠశాల (బాలుర), జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, వసతిగృహం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధన, భోజన పట్టిక, సరుకుల నిల్వలకు సంబంధించిన నమోదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాల బోధన, భోజనం, వసతిగృహ సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం పరిశీలిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహేష్ రెడ్డి



**టేక్మన్ సెప్టెంబర్ 10:(మన ప్రజావాణి)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని శేర్ పల్లి గ్రామం అనే మారుమూల ప్రాంతం నుండి చిన్న రైతు కుటుంబంలో పుట్టిన మహేష్ రెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ మండల అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదగడం గర్వించదగ్గ విషయం. పదవులు చేసే పనిని బట్టి వస్తాయని, పదవులకు వన్నెతె ఇవ్వడం వ్యక్తిగత విషయం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహేష్ రెడ్డి మాట్లాడారు. నాపై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం కోసం సహకరించిన, మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, మైనంపల్లి హనుమంతరావు, రోహిత్ రావు గారికి, ఎంపీ సురేష్ షెట్కర్,మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి రావడానికి సహకరించారని, ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండల స్థాయిలో కాలేజీ స్థాయిలో ఎన్ ఎస్ యు ఐ కమిటీలు ఏర్పాటు చేయడం కోసం తాను నిరంతరం కష్టపడుతున్నానని, అన్ని కాలేజీలో యూనియన్లు వేసిన తర్వాత ఒక తాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

# భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్
- సీతాయిగూడెంలో భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- గిరిజనులతో మాట్లాడి, రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేస్తున్న కలెక్టర్







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (10 సెప్టెంబర్ 26):** చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పూర్తి ఖచ్చితత్వంతో చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పరిధిలో మొత్తం 1,823 ఎకరాలకు భూ రీ-సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం గ్రామ సరిహద్దుల నిర్ధారణతో పాటు, భూముల వివరాల పరిశీలన కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల గ్రామ సభను కూడా నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో రీ-సర్వే ప్రక్రియను చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో సుమారు 200 వరకు నివాసాలు ఉన్నట్లు అధికారులు వివరించగా, భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో భూమి వివరాలు సరిపోని వారు, రికార్డుల్లో భూముల వివరాలు నమోదు కాని సందర్భాలు కూడా ఉన్నట్లు తెలిపారు. భూ రీ-సర్వే పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితిని గుర్తించి, రికార్డుల్లో అవసరమైన సవరణలు చేయడంతో పాటు అర్హులైన భూహక్కుదారులకు పాస్‌బుక్‌లు పొందే అవకాశం కలుగుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ గ్రామంలోని గిరిజనులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే వల్ల వారికి కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియ గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు కలెక్టర్‌కు తెలిపారు. గతంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా భూములకు సంబంధించిన రికార్డుల సవరణలు, ఇతర ప్రక్రియలు పూర్తి చేసుకోలేకపోయిన వారికి ప్రస్తుత రీ-సర్వే ప్రక్రియ ద్వారా మేలు జరుగుతుందని చెప్పారు. పాత భూ రికార్డులను పరిశీలించి,క్షేత్రస్థాయిలో ఉన్న భూములను గుర్తించడం ద్వారా తమ భూ హక్కులకు మరింత స్పష్టత లభిస్తుందని గిరిజనులు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో అటవీ భూములు కూడా గణనీయంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెద్దగూడెం ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో సుమారు 5,000 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా, సీతాయిగూడెం గ్రామ పరిధిలో సుమారు 700 నుంచి 800 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం రామవరం, చంద్రుగొండ తదితర అటవీ రేంజ్‌ల పరిధిలో ఉన్నట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాత భూ రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించారు. సుమారు 1920ల నాటి పాత మ్యాప్‌లు, రికార్డులను పరిశీలిస్తూ అప్పటి భూముల హద్దులు, చెట్లు, కుంటలు, చెరువులు, తోటలు తదితర వివరాలను నమోదు చేసిన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో ఏర్పాటు చేసిన భూ హద్దు రాళ్లు ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో కనిపించడం లేదని అధికారులు వివరించగా, భూ రీ-సర్వేలో హద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్‌లో కూడా సులభంగా గుర్తించే విధంగా శాశ్వత హద్దు గుర్తులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. భూ రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలు తదితర అంశాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూమి ఉండి రికార్డుల్లో నమోదు కాకపోవడం, పాస్‌బుక్ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో భూమి వివరాలు లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రికార్డుల్లో తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రీ-సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, సర్వే అధికారులు, అటవి శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన చొప్పరి సాగర్



**మద్దూరు సెప్టెంబర్10, ప్రజా వాణి,** సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన బందారం లక్ష్మి యాకూబ్ గౌడ్ కు 15000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ధూళిమిట్ట మండల బి అర్ ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ చొప్పరి సాగర్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తూనే పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవలను జనగామ నియోజకవర్గ ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారు. ఎమ్మెల్యే మా నియోజకవర్గానికి రావడం ఎంతో అదృష్టం అని ప్రజలు భావిస్తున్నారు. ఈకార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ స్థానిక నాయకులు దాసరి శ్రీను, తుపాకుల పెద్ది రాజు,ఇస్తారీ సాయిలు మరియు వార్డు సభ్యులు నర్మెట కాశి రాములు, గంగుల సత్తయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం.. నేటి తరానికి స్ఫూర్తిదాయకం

● భూమి కోసం భరోసాగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ



**చిలుకూరు, సెప్టెంబర్ 10:** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మగా జన్మించిన ఆమె చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి, వీర వనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి ఐలమ్మ అని, సామాజిక మార్పు కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. 2022 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు సిరాపురపు శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాహెబలి, గ్రామ కార్యదర్శి చెలివేరు ఆంజనేయులు, కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య, డీవీఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్‌రావు, కాటూరి అంకుల్, రాములు, వెంకటి, అంజయ్య, సిద్ధార్థ, రామలింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకం హామీని నెరవేర్చాలి

● ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఆరోగ్య పథకం అమలు చేయాలి.. TUWJ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ డిమాండ్




**నిర్మల్ , సెప్టెంబర్ 10 (ప్రజావాణి బ్యూరో):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన ఆరోగ్య పథకం హామీని ఇంతవరకు అమలు చేయకపోవడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఃఖఔజీ) రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఃఖఔజీ ఆదిలాబాద్ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎనిమిదేళ్లుగా జర్నలిస్టుల ఆరోగ్య పథకం (JHS) అమలు కాకపోవడంతో అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక అనేకమంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ఈ సమస్యను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదన్నారు. ఇకనైనా ఆరోగ్య పథకాన్ని అమలు చేసి జర్నలిస్టులకు భరోసా కల్పించాలని కోరారు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మంజూరులో కలెక్టర్లు ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వైఖరిని విడనాడి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు మంజూరు చేయాలని విరాహత్ అలీ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జర్నలిస్టుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండించారు. జిల్లాలో 15 మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు వారికి మంజూరైన అక్రెడిటేషన్ కార్డులను లాక్కోవడం సహించరానిదన్నారు. వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

అదేవిధంగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో విచారణ చేయించడం సరికాదన్నారు. ఇద్దరు అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం జర్నలిజం వృత్తిపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్న నేపథ్యంలో నైతిక విలువలను పాటిస్తూ వృత్తి ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని సూచించారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో దశాబ్దాలుగా ఃఖఔజీ బలమైన సంఘంగా కొనసాగుతోందన్నారు. సభ్యుల విశ్వాసాన్ని కాపాడుతూ నూతన జిల్లా కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో TUWJ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ప్రకాష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్,కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రజనీ కాంత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం నాయకుడు హన్మంత్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి దేవేందర్ తదితరులతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 200 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక చాకలి ఐలమ్మ

● ఆచార్యులగూడెంలో ఘనంగా వీరనారి వర్ధంతి వేడుకలు



**చిలుకూరు, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):** మండల పరిధిలోని ఆచార్యులగూడెం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం,కమిటీ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. ఆమె ధైర్యం, తెగువ, ఆత్మగౌరవ స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రశ్నిస్తే అరెస్టులు రాష్ట్రంలో ప్రశ్నించే హక్కు లేదా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అరెస్ట్



**ప్రజావాణి శాయంపేట** జీవో నెంబర్ 97 రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు 14 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని బిఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడిలో భాగంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ను ఉదయం 5 గంటలకే శాయంపేట పోలీస్ స్టేషన్ కు తరలించి ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో గత 1000 రోజుల నుండి రాక్షస పాలన నడుస్తుందని ఎక్కడికక్కడ అరెస్టులు నిర్బంధాలు విధిస్తున్నారని ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని కనీసం విద్యాశాఖకు మంత్రి నీ నియమించకుండా తన దగ్గరే ఉంచుకొని విద్యార్థులకు తీవ్ర మనో వేదన గురి చేస్తున్నారని జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలని విద్యార్థులకు 14 వేల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి చర్యలు మానుకోవాలని రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని రాబోయే కాలంలో ప్రజల చేతిలో విద్యార్థుల చేతిలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని సందర్భంగా హెచ్చరించారు

# కమలాపూర్ భక్తి భావంతో గణేష్ ఉత్సవాలు జరగాలి సిఐ



**ప్రజావాణి సెప్టెంబర్ 10** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో జరుపుకోవాలని భద్రతా నియమాలు పాటించాలని సిఐ నవీన్ సూచించారు కమలాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులు అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు గణేష్ మండపాల్లో డీజే సౌండ్స్ నిషేధమని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు దిలీప్ మధు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పాత్రికేయుల హక్కుల సాధనే యూనియన్ ధ్యేయం..

● టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి




**టేక్మాల్ సెప్టెంబర్ 10: (మన ప్రజావాణి)** జర్నలిజం రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు, వృత్తిపరమైన భద్రత చాలా ముఖ్యమని, పాత్రికేయుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉండాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియుడబ్ల్యూ జె (ఐజెయు) మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి,పిలుపునిచ్చారు. గురువారం టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు చేర్చడంలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మన గొంతు బలపడుతుందని తెలిపారు. నేడు చేపట్టిన సభ్యత్వ నమోదు కేవలం ఒక సంప్రదాయం కాదని, అది జర్నలిస్టుల బలాన్ని చాటే ఐక్యతా వేదిక అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సకాలంలో హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు ఆనంద్, సుభాష్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, మాజీ అధ్యక్షులు బాగయ్య పాత్రికేయులు,తలారి కృష్ణ, రమేష్, నాయి కోటి రాజు, రాములు,వెంకటేష్, సాయిలు,పవన్, రాజు నాయక్, సుధాకర్,అశోక్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



**రాయపోల్ సెప్టెంబర్ 10(ప్రజావాణి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని రాయపోల్ మండల మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రెటరీ గౌరీ గారి పరుశురాములు రజక రిజర్వేషన్ సమితి జిల్లా యువజన నాయకులు చింతకింది కర్ణాకర్ గ్రామ వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు. ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ధైర్యసాహసాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక అసమానతలను తొలగించి అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు గల్వ దయాకర్ రెడ్డి రజక సంఘం సీనియర్ నాయకులు చెప్పాల స్వామి రజక సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రామాపురంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటీలు ప్రారంభం






**చిలుకూరు, సెప్టెంబర్ 10(ప్రజావాణి):** చిలుకూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడా పోటీలు గురువారం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్జీ శివకుమారి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. మైదానంలో విద్యార్థుల క్రీడాస్ఫూర్తి, పోటీతత్వం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు, చిత్తలూరి రాజారావు, కోదాడ నియోజకవర్గ ఎస్జీఎఫ్ కార్యదర్శి సునీల్, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. సీతారాంరెడ్డి, పి. ప్రకాష్, శోభన్, నరసింహారావు, ఏ. లెనిన్, క్రీడా నిర్వహణ కమిటీ కార్యదర్శి కదిరి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు.

# ఉద్యాన పంటల పరిశీలన

● ఎలావత్, కోలూరు గ్రామాల్లో పంటలను తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ





**తానూర్, సెప్టెంబర్ 10:** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఎలావత్, కోలూరు గ్రామాల్లో సాగు చేస్తున్న ఉద్యాన పంటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.వి. రమణ గురువారం పరిశీలించారు. పంటల సాగు విధానం, ప్రస్తుత పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సాంకేతిక సహకారం తదితర అంశాలపై రైతులతో చర్చించారు. పంటల సంరక్షణ, నాణ్యమైన దిగుబడుల సాధనకు అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట డివిజన్ ఉద్యాన అధికారి జావిద్ పాషా, ఉద్యాన విస్తరణ అధికారి మోహిని మియా, కోలూరు గ్రామ సర్పంచ్ బోడుకే మాధవరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. అధికారులు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# భద్రాద్రి జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ..

- నూతన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్
- రోజుకు 300--400 మందికి సేవలు
- ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (10 సెప్టెంబర్ 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, ఆధార్ సేవల నిర్వహణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా ఎంతమందికి సేవలు అందించగల సామర్థ్యం ఉంది, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు కొత్తగా ఆధార్ నమోదు చేయడం, ఆధార్‌లోని వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ప్రజలకు ఆధార్ సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఆధార్ సేవలు పొందేందుకు ప్రజలకు ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి రావడం ద్వారా తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ టోకెన్ బుకింగ్ కోసం యుఐడిఏఐ అధికారిక అపాయింట్‌మెంట్ వెబ్‌సైట్‌ను https://appointments.uidai.gov.in/bookappointment.aspx ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆధార్ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆధార్ సేవల కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు పెరిగేవని, ప్రస్తుతం స్థానికంగానే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే తల్లిదండ్రులు తదితరులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారా సేవలను పొందాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యుఐడిఏఐ రీజినల్ కార్యాలయం, హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం ఆధార్ సేవా కేంద్రం ఆపరేషనల్ మేనేజర్ వంశీ, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టిఎస్ టిఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

● జీవో నంబర్ 97ను రద్దు చేయాలి.. డీఎస్ఏ దీక్షకు స్వేరోస్ మద్దతు



**ప్రజావాణి సెప్టెంబర్ 10హనుమకొండ, సెప్టెంబర్ 10:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డీఎస్ఏ) విద్యార్థి విభాగం చేపట్టిన నిరాహార దీక్షకు స్వేరోస్ నాయకులు మద్దతు తెలిపారు. గురువారం ఏకశిలా పార్క్ వద్ద దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారు విద్యార్థుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువులు కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం

జీవో నంబర్ 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని స్వేరోస్ నాయకులు ఆరోపించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించే నిబంధనలను ప్రభుత్వం పునఃసమీక్షించి, విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తాం

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేవలం నిరాహార దీక్షలు, వినతిపత్రాలకే పరిమితం కాకుండా రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్దఎత్తున పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్వేరోస్ సీనియర్ నాయకులు, పరకాల కంటెస్టెంట్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, ఎస్ఎస్‌యూ కేడీసీ అధ్యక్షుడు చెట్టుపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మూగల కుమార్ యాదవ్

● స్వేరోస్ నాయకుల ఘన సన్మానం.. విద్యా, ఉపాధి రంగాల్లో పేద యాదవులకు అండగా ఉంటానని హామీ



**ప్రజావాణి సెప్టెంబర్ 10 హనుమకొండ:** హనుమకొండ జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ప్రముఖ విద్యావేత్త, షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్‌ను స్వేరోస్ నాయకులు ఘనంగా సన్మానించారు. స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కుమార్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగ సేవలకు గుర్తింపు

ఈ సందర్భంగా శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యారంగంలో మూగల కుమార్ యాదవ్ అందిస్తున్న సేవలు, యాదవ సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు గుర్తింపుగానే జిల్లా అధ్యక్ష పదవి లభించిందన్నారు. యాదవుల అభ్యున్నతి కోసం ఆయన మరింతగా పనిచేయాలని ఆకాంక్షించారు.

యాదవుల సంక్షేమానికి కృషి

సన్మానానికి స్పందించిన మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. జిల్లాలోని యాదవుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, నిరంతర అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన యాదవ విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాల్లో చేయూత అందిస్తానని చెప్పారు. యాదవ సమాజంలో విద్య చైతన్యం పెంపొందించడంతోపాటు విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.

స్వేరోస్ నాయకుల అభినందనలు

కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు ఒంటేరు చక్రి, బొచ్చు వినయ్, ఎల్తూరి సాయికుమార్, చెట్టుపల్లి శివకుమార్ తదితరులు పాల్గొని మూగల కుమార్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా గూడూరులో చాకలి ఐలమ్మ 41 వర్ధంతి వేడుకలు

● గూడూరు మండల రజక సంఘం అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య ఆధ్వర్యంలో





**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబరు 10. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కోదూరు మండల కేంద్రం పరిధిలోని 365 జాతీయ రహదారి సమీపంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను, గూడూరు మండల రజక సంఘం ఆధ్వర్యంలో, గూడూరు మండల రజక సంఘం అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల మాజీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, బిజెపి రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, ఎం సి పి ఐ (యు) రాష్ట్ర నాయకుడు పానుగంటి నరసయ్య లు వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. తదానంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాట స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు రాచర్ల నాగయ్య, రాసమల్ల రాములు, అమ్మరాజు సాంబయ్య, రాసమల్ల యాదగిరి, రాపర్తి అశోక్ మడిపెద్ది శ్రీనివాస్, సిరికొండ సాయిలు, సిరికొండ వీరయ్య, తంగేళ్లపల్లి కృష్ణ, రూపురెడ్డి వెంకట్ రెడ్డి, చీదురు వెంకన్న, మేరుగు మల్లయ్య గౌడ్, ఓర్సు బిక్షపతి, కటిక కుమార్, సుర గంగయ్య, సుర శ్రీను, రాజేష్, పేరాల సురేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అధ్యర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం శిక్షణకు దరఖాస్తులు

**భద్రాచలం/మన ప్రజావాణి (10 సెప్టెంబర్ 26):** గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అధ్యర్యంలో శ్రీరామ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో, యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2027 (ప్రిలిమ్స్, మెయిన్స్, పర్సనాలిటీ టెస్ట్) కోసం 'ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ స్కీమ్' కింద అభ్యర్థులను ఎంపిక చేసే అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన ఎస్టీ, ఎస్సీ, బిసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్, మానసహిల్స్ వద్ద ఉన్న "ఐఏఎస్" స్టడీ సర్కిల్ ఫర్ ఎస్టీస్'లో రెసిడెన్షియల్ పద్ధతిలో (అంటే అక్కడే ఉంటూ చదువుకునేలా) 8 నెలల పాటు లేదా ప్రిలిమ్స్ పరీక్ష తేదీ వరకు (ఏది ముందైతే అది) ఉచిత కోచింగ్, మార్గదర్శకత్వం అందించబడుతుందని ఆయన అన్నారు. అభ్యర్థులు www.sriramsias.com వెబ్సైట్ ద్వారా ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని అన్నారు. అభ్యర్థులకు ఈనెల 27వ తేదీ నాడు యూపీఎస్సీ, సిఎస్సి ప్రిలిమ్స్ ప్రమాణాల సమయం ప్రకారం ఉదయం 9



గంటల నుండి 11:30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని, అక్టోబర్ 1 నాడు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని, అక్టోబర్ 2న ఎంపికైన అభ్యర్థుల తుది ఫలితాలు వెలువడుతాయని, అక్టోబర్ 5 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

అభ్యర్థుల అర్హత ప్రమాణాలు:

1). వయస్సు: 1 ఆగస్టు, 2026 నాటికి అభ్యర్థి కనీసం 21 ఏళు నిండి ఉండాలి. గరిష్ట వయస్సు పరిమితి: ఎస్,టి ఎస్సి అభ్యర్థులకు 32 ఏళ్లు, బిసి అభ్యర్థులకు 32 ఏళ్లు, (దివ్యాంగ) అభ్యర్థులకు 35 ఏళ్లు మించకూడదు.

2). విద్యా అర్హత: అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హతను కనీసం 50శాతం మార్కులతో (ఫైనల్ పర్సెంటేజ్) ఉత్తీర్ణులై ఉండాలి. 3). ఆదాయ పరిమితి: కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలకు మించకూడదు

4). అర్హత పరీక్ష: గిరిజన సంక్షేమ శాఖ, శ్రీరామ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష రాయడం ద్వారా ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశం లభిస్తుంది. ఈ పరీక్షలో జీఎస్ పేపర్ --1, సీఎస్ఏటీ అనే రెండు పేపర్లు ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/3 నెగటివ్ మార్కింగ్ ఉంటుంది. యూపీఎస్సీ సీఎస్ఈ ప్రామాణిక విధానం ప్రకారం మూల్యాంకనం జరగాలంటే, అభ్యర్థులు జీఎస్ పేపర్ --1 కోసం సీఎస్ఏటీలో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

# ఇనుగుర్తి లో ముగిసిన ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు..

- **జోన్ స్థాయికి 74 మంది బాల బాలికలు ఎంపిక..**



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోమండల స్థాయి 70వ, ఎస్ జి ఎఫ్ ఖో-ఖో,వాలీబాల్,కబడ్డీ క్రీడా పోటీల ఎంపికలు గురువారం జరిగాయి. 74 మంది జోన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అంతకు మునుపు క్రీడా పోటీలను స్థానిక ఎంఈఓ వెన్న వెంకటరెడ్డి, ఉపసర్పంచి సత్తూరి యాదగిరి,దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, హెచ్ఎం అమ్మ యాకయ్య ప్రభుత్వంలో హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులలో రాణిస్తూనే క్రీడలలో ఆసక్తి పెంచుకొని ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం, జాతీయ సమైక్యత పెంపొందుతుందన్నారు.

జోన్ స్థాయికి 74 మంది ఎంపిక: పిడి ప్రణయ్ ఇనుగుర్తి జడ్పీహెచ్ఎస్ లో జరిగిన మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల బాల బాలికలు 280 మంది ప్లేయర్స్ పాల్గొన్నారు అని స్థానిక ఫిజికల్ డైరెక్టర్ తాళ్ల ప్రణయ్ తెలిపారు. వీరిలో అసాధారణ ప్రతిభ కనబరిచిన 74 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. సంబంధిత క్రీడాకారులు త్వరలో కేసముద్రం మండలం పెనుగొండ హై స్కూల్ లో జరిగే జోన్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీ డబ్ల్యూ ఆర్ ఎస్ ప్రిన్సిపల్ ఆశ, వీరన్న,ఎండి రహీంబి రజినీకాంత్, భాస్కర్ రెడ్డి,ఉప్పలయ్య,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఫిజికల్ డైరెక్టర్లు మధుకర్, కవిత, మహేశ్వరి,కూటికంటి ప్రణయ్,సీనియర్ క్రీడాకారులు ఎండి పాషా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా కేంద్ర ఆస్పత్రి యందు క్లిష్టమైన శస్త్రచికిత్స..

- **సూపరిండెండింట్ డాక్టర్ రాజశేఖర్**

**సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదకు పునర్జన్మ అందించి,తమ ప్రతిభను చాటుకున్నారు. దీర్ఘకాలిక కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ కు ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్స చేసి ఉపశమనం కల్పించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన జి. యాదమ్మ (46) గత రెండేళ్లుగా తీవ్రమైన రక్తస్రావం, కడుపుబ్బరం, తీవ్రమైన కడుపునొప్పి, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో భారీ ఖర్చుతో కూడుకున్న చికిత్స చేయించుకోలేని ఆర్థిక స్థితిలో ఆమె గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు.పరిస్థితి తీవ్రతను గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ తక్షణమే స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రోగికి అవసరమైన వైద్య పరీక్షలు, ముందస్తుగా రక్తమార్పిడి, ఎమర్జెన్సీ మందులు సమకూర్చి ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేశారు. సర్జన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ మహిపాల్ సహకారంతో



ఈ సంక్లిష్ట శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. పేషెంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

నిరుపేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా అందుబాటులో ఉన్నాయని నిరూపించడంలో గజ్వేల్ జిల్లా ఆసుపత్రి ముందుంటోందని సూపరింటెండెంట్ అన్నారు. క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులు, ఇతర సిబ్బందిని ఆసుపత్రి పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించారు.. ఇటువంటి



క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా జిల్లా కేంద్ర ఆస్పత్రి గజ్వేల్ నందు జరుగుతున్నాయని ఇటువంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ డాక్టర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. రోగి బంధువులు డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఆర్.ఎం.వోస్. డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్, జనరల్ సర్జరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్, అనస్థీషియా డాక్టర్ మైపాల్, హెడ్ నర్స్ రాంబాయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ యాదమ్మ ,ఓ.టి టెక్నీషియన్ రాజు, వెంకట్ ,పేషంట్ కేర్ సిబ్బంది రాజు, సంతోష, ఆరోగ్యశ్రీ సిబ్బంది సురేందర్ సంతోష్, వెంకట్ పాల్గొనడం జరిగింది.

# మద్దూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బూర్గు రాజుగౌడ్ నియామకం

**మద్దూరు సెప్టెంబర్10, ప్రజా వాణి,** జనగామ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి సూచనల మేరకు మద్దూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ భాస్కర్ రెడ్డి



మద్దూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బూరుగు రాజు గౌడ్ ను నియమస్తూ గురువారం ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షునికి శాలువా కప్పి ఆర్థిక శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండల్ ఉపాధ్యక్షులు.జీడికంటి సురేష్,మండల మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శిలు.చిలుక రాంబాబు,బోయిని రాంబాబు,మరియు సీనియర్ నాయకులు తాజ్ భాయ్. మహమ్మద్ షౌకత్,మద్దూర్ వార్డ్ మెంబర్ సురేష్.మొహమ్మద్ ముంతాజ్,తదితరులు పాల్గొన్నారు.

# జనమే బలం.. సేవే బాట.. సీజీఆర్!

- **జన్మదిన వేడుకలు సేవా బాటలో..**
- **339 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దు స్తుల పంపిణీ**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):** పదవి ఉన్నా.. లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ, నిరుపేదల కష్టాల్లో అండగా నిలిచే నాయకుడే నిజమైన ప్రజా నాయకుడని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నిరూపిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు.

గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగివున్న క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే సంకల్పంతో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గుమ్మడిదలలో 136 మంది, అనంతారంలో 63 మంది, కానుకుంటలో 140 మంది చొప్పున మొత్తం 339 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేశారు.చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నదే సీజీఆర్ ట్రస్ట్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి



కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

ప్రజల కష్టాల్లో 'నేనున్నా' అంటూ..

ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో ఆపన్నులకు చేయూతనందించే నాయకుడిగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉందని నాయకులు తెలిపారు. ఆలయాల నిర్మాణానికి సహకారం అందించడం, ఉచిత తాగునీటి సరఫరా, పేద విద్యార్థుల చదువులకు చేయూత, అత్యవసర పరిస్థితుల్లో ఆపన్నులకు సహాయం వంటి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు.

ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న చిమ్ముల



గోవర్ధన్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గుమ్మడిదల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, సీజీఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.కృష్ణ, సర్పంచ్ కొమ్ము శ్రీను, నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, యాదిరెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, సదానంద రెడ్డి, సూర్యనారాయణ, గోపాల్, భాస్కర్, జయపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మోసిన్, కాంతారావు, రాజు, పోచయ్యతో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

- **తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి**
- **సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి: మంద సంపత్**



**ప్రజావాణి ప్రతినిధి నవీన్ బ్యూరో హనుమకొండ, సెప్టెంబర్ 10:** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం హనుమకొండ దక్షిణ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.హనుమకొండ 31వ డివిజన్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ రెండో దశలో ఉన్న ఐలమ్మ విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో గురువారం వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమైందన్నారు. భూస్వామ్య దొరల దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. భూమి కోసం, విముక్తి కోసం సాగిన పోరాటంలో ఆమె ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.కమ్యూనిస్టుల అండదండలతో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ప్రజలపై కొనసాగిన దోపిడీ, వెట్టిచాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుకు దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ప్రస్తుతం సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలను అరికట్టేందుకు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు దాసరి నరేష్, పొడిశెట్టి స్రవంతి, ఎండీ రజియా, రేణుక, రమ, ఐలమ్మ, ఉషయ్య, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్మెటలో జై గౌడ్ ఉద్యమ గ్రామ కమిటీ ఏర్పాటు

- **గౌడుల ఐక్యత, హక్కుల సాధనకు కృషి**

**ప్రజావాణి,నంగునూరు సెప్టెంబర్ 10:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. గ్రామ గౌడ సంఘం సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంధపు హరి గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. నెమలి సుభాష్ గౌడ్, ముస్కిర్ పరశురాం గౌడ్, మహేంద్ర గౌడ్ తదితరుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు.

గ్రామ అధ్యక్షుడిగా గోనెపల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడిగా బొలగం నరసింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బందారం యాదగిరి గౌడ్, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రాజు గౌడ్, ప్రచార కార్యదర్శిగా బందారం నరసింహులు గౌడ్ ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా దమ్మక్కపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ పరశురాం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పరకాల ప్రశాంత్ గౌడ్, సహాయ కార్యదర్శిగా దమ్మక్కపల్లి విజయ్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. గౌడ పెద్దలను గౌరవిస్తూ యువతకు ప్రాధాన్యత



కల్పించాలని నాయకులు అన్నారు. యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా గౌడుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని సూచించారు.గౌడుల అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రాజకీయ అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. గౌడ సామాజిక వర్గం నుంచి మరింత మందిని చట్టసభలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

అన్ని జిల్లాల్లో కమిటీలను పునర్వ్యవస్థీకరిం చనున్నట్లు తెలిపారు. ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తామని చెప్పారు. కొత్తవారికి కూడా అవకాశం కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.

గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రచార విభాగాలతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నర్మెట గౌడ సంఘం సభ్యులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు

- **క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: మండల వైద్యాధికారి బాపురెడ్డి**



**బీర్కూర్:** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి బాపురెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ప్రజలతో ఆత్మహత్యల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బాపురెడ్డి మాట్లాడుతూ.. ఆత్మహత్య కారణంగా కుటుంబంలో ఒకరి స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుందని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుందని అన్నారు. ప్రతి సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, ప్రణాళికాబద్ధమైన జీవనశైలిని అలవర్చుకుని సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు.పరీక్షల్లో వైఫల్యం,ప్రేమలో విఫలం,కుటుంబ కలహాలు,తగాదాలు, ఇతర వ్యక్తిగత సమస్యలతో మానసికం గా బాధపడుతున్న వారు ఒంటరిగా ఉండకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో తమ సమస్య లను పంచుకోవాలని తెలిపారు. అవసరమైతే సైకియాట్రిస్ట్‌ను సంప్రదించి తగిన కౌన్సెలింగ్, వైద్య సహాయం పొందడం ద్వారా జీవితాన్ని కొత్త మలుపు తిప్పుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో పీడీ నరేందర్, సాగర్, ఏఎన్ఎం శాంతి, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

- రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 10** తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్రనాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్నమల్లయ్య పిలుపునిచ్చారు.

## మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక....

- అధ్యక్షుడు గా గట్టిగుండ్ల రాము...



**ప్రజావాణి మోతె సెప్టెంబర్ 10:**మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ను బుధవారం మండల మీడియా కార్యాలయం లో ఎన్ను కోవడం జరిగింది. అధ్యక్షుడిగా ప్రజాదర్బార్ విలేకరి అయిన గట్టిగుండ్ల రాము ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు, కోశాధికారిగా గురిజాల వెంకన్న ను, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ కోటి , గౌరవ సలహాదారులుగా ఏర్పుల సాయికృష్ణను , సహాయ కార్యదర్శిగా దార మల్ల ఎలిషాను, ప్రచార కార్యదర్శిగా చిలక చిరంజీవి ని కమిటీ సభ్యులుగా కొండ ఉదయ్ ని, యాతాకుల మధుసూదన్ ని , వేముల రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షుడు రాము మాట్లాడుతూ.. జర్నలిస్టు సంక్షేమం కోసం జర్నలిస్టుల హక్కుల కోసం లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష:





**రామగుండం ప్రజావాణి సెప్టెంబర్ 10 :** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 8 మందిని, గోదావరిఖని, ప్రిన్సిపల్ జ్యూడిషల్ కోర్టు మేజిస్ట్రేట్, వెంకట సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా 7గురికి 21000 రూపాయల ఫైన్ వేయడం జరిగింది. కమిటీ సర్వీస్ లో భాగంగా 3000/-రూపాల నోట్ బుక్స్ ను ఇవ్వడం జరిగింది. గురువారం స్థానిక 5ఇంక్ లైన్ చౌరస్తాదగ్గర ఉన్న గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. ఆటో డ్రైవర్డ్రైవర్ గా పని చేస్తున్న ఒక వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష విధించారు. శిక్ష పడ్డ వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనం నడప రాదని, నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ బి. రాజేశ్వరరావు తెలియజేయడం జరిగింది.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కాంగ్రెస్ ఆత్మగౌరవ ప్రదర్శన!

- రాజ్యాంగబద్ధ పదవిని అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్





**ఘట్కేసర్, సెప్టెంబర్ 10 (ప్రజా వాణి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చౌదరిగూడలో భారీ ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించారు. పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నిరసనకు సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని మండిపడ్డారు. స్పీకర్ పదవికి రాజకీయాలకు అతీతంగా గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కాపాడటంలో అన్ని పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వజ్రేష్ యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

ఈ ఆత్మగౌరవ ప్రదర్శనలో మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్, 6వ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, ఘట్కేసర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బండ్లగూడ వాణి నగేష్ గౌడ్, ఎర్ర మాధవి రాజు తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి ఉంది.. పిల్లలూ ఉన్నారు.. మరి ‘బయాలజీ’ టీచర్ ఎక్కడ?

- కేసముద్రం జెడ్పీహెచ్ఎస్‌లో అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు!
- పీడీ మేడమే దిక్కు.. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి పేద విద్యార్థులు బలికావాలా?

**కేసముద్రం, సెప్టెంబర్ 10 ప్రజావాణి.**మా పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడకండి.. మా పేదరికాన్ని ఆసరాగా చేసుకుని వారి చదువులను అర్ధాంతరంగా ఆపేయకండి అంటూ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యాశాఖ క్షేత్రస్థాయి వాస్తవాలను ఎందుకు విస్మరిస్తోందని వారు నిలదీస్తున్నారు. ఈ పాఠశాలలో గత రెండు నుంచి మూడు నెలలుగా జీవశాస్త్రం ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.



పీడీ మేడం చొరవ: బాధ్యత మరిచిన అధికారులకు కనువిప్పు!

క్లాసులు ఖాళీగా ఉంటుంటే చూడలేక, పిల్లల చదువు ఎక్కడ ఆగమైపోతుందోనన్న ఆవేదనతో ఆ పాఠశాలలో పనిచేస్తున్న పీడీ (శారీరక విద్యా దర్శకురాలు) మేడం తనకున్న విద్యా అర్హతలతో జీవశాస్త్రం బోధిస్తున్నారు. విధి నిర్వహణలో ఆమె చూపిస్తున్న ఈ మానవతా దృక్పథం, చొరవ నిజంగా అభినందనీయం. అయితే, టెన్త్ క్లాస్ బోర్డు పరీక్షలు ఎదుర్కొనే విద్యార్థులకు సబ్జెక్టుపై లోతైన అవగాహన, ప్రత్యేక శిక్షణ ఉన్న సబ్జెక్టు టీచర్ ఉంటేనే న్యాయం జరుగుతుంది. ఒక వ్యాయామ ఉపాధ్యాయురాలితో నెలల తరబడి ప్రధాన సబ్జెక్టులు చెప్పించడం విద్యాశాఖ పరిపాలనా వైఫల్యం కాదా? అని విద్యా మేధావులు ప్రశ్నిస్తున్నారు.

తల్లిదండ్రుల ఆవేదన..కార్పొరేట్ ఫీజులు కట్టలేం.. సర్కారు బడి నమ్మితే నట్టేట ముంచుతారా?

పరీక్షల సమయం ముంచుకొస్తున్న తరుణంలో సబ్జెక్టు టీచర్ లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మాకు కార్పొరేట్ స్కూళ్లకు పంపి వేలల్లో ఫీజులు కట్టే స్తోమత లేదు. నమ్మకంతో ప్రభుత్వ బడికి పంపితే, ఇక్కడ ఉపాధ్యాయుల్నే నియమించరా? మా పిల్లలు పెద్ద చదువులు చదవకూడదా? వారి భవిష్యత్తుతో ఆటలాడకండి అని తల్లిదండ్రులు భోరుమంటున్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల కలలను చిదిమేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారని వారు ఆక్రోశిస్తున్నారు.విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే నిర్లక్ష్యం వీడి, కేసముద్రం పాఠశాల వైపు చూడాలని టీచర్ ని నియామకం చెయ్యాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నాగార్జునసాగర్ నీళ్లపై మళ్లీ వివాదం

- తెలంగాణకు ఎడమ కాలువ.. ఆంధ్రప్రదేశ్‌కు కుడి కాలువ --- నీటి విడుదలపై కొనసాగుతున్న ఉత్కంఠ
- కృష్ణా జలాల పంపిణీపై తేలని పంచాయితీ.. రైతుల్లో ఆందోళన





**గరిడేపల్లి సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**నాగార్జునసాగర్: కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీళ్ల విషయంలో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి వివాదం నెలకొంది. ఒకవైపు సాగు, మరోవైపు తాగునీటి అవసరాలు.. ఇరు రాష్ట్రాల డిమాండ్ల మధ్య నాగార్జునసాగర్ జలాల వినియోగంపై ఉత్కంఠ కొనసాగుతోంది.నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణా నది ప్రధాన నీటి వనరు. ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు, ఎడమ ప్రధాన కాలువ తెలంగాణ ప్రాంతాలకు సాగునీటిని అందిస్తుంది. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం రెండు రాష్ట్రాల రైతాంగానికి ఈ జలాశయం కీలక ఆధారంగా మారింది.

2 వేల క్యూసెక్కుల విడుదలతో మొదలైన వివాదం

ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్ అధికారులు నాగార్జునసాగర్ కుడి కాలువలోకి సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో తెలంగాణ అధికారులతో వివాదం తలెత్తింది. దీనికి ప్రతిస్పందనగా తెలంగాణ అధికారులు కూడా ఎడమ కాలువ వైపు సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు నిర్వహణ, నీటి విడుదలపై ఇరు రాష్ట్రాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

కృష్ణా జలాలపై తేలని నిర్ణయం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల వినియోగంపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీడీ) సమావేశాల్లోనూ పూర్తిస్థాయి ఏకాభిప్రాయం కుదరలేదు. సెప్టెంబర్ 4న జరిగిన సమావేశం కూడా తుది నిర్ణయం లేకుండానే ముగిసినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

నీటి కొరత పరిస్థితుల్లో తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని ఖ=వీడీ చర్చించింది. ముఖ్యంగా నాగార్జునసాగర్ నీటిపై హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల తాగునీటి అవసరాలు కూడా కీలక అంశంగా మారాయి.

తెలంగాణ వాదన ఏమిటి?

తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకోవడంతో పాటు తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేస్తోంది. ఇటీవల తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కుల కోసం పోరాడతామని ప్రకటించారు.

మరోవైపు నాగార్జునసాగర్‌కు నీరు చేరేందుకు శ్రీశైలం నుంచి నీటి ప్రవాహం, విద్యుత్ ఉత్పత్తి, దిగువకు నీటి విడుదల వంటి అంశాలు కూడా వివాదానికి కారణమవుతున్నాయి. తాగునీటి అవసరాలు తమకు అత్యంత ప్రాధాన్యమని తెలంగాణ అధికారులు కేంద్ర జలసంఘం సమావేశంలో స్పష్టం చేశారు.

రైతుల పరిస్థితి ఏంటి?

నీటి విడుదలపై రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగితే దాని ప్రభావం చివరకు రైతులపైనే పడుతుంది. కాలువలకు సమయానికి నీరు అందకపోతే సాగు పనులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ముఖ్యంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని తెలంగాణ రైతులు కాలువలకు వచ్చే నీటిపైనే ఆధారపడి ఉన్నారు.

ఇటీవల నీరు వస్తున్నప్పటికీ కాలువల చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతుందా? చెరువులు నిండుతాయా? రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందుతుందా? అనే ప్రశ్నలు రైతాంగంలో ఉన్నాయి.

నీళ్లు ఎవరివి అన్నదానికంటే.. రైతులకు ఎప్పుడు అందుతాయన్నదే ముఖ్యం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండూ కృష్ణా నదీ పరివాహక ప్రాంత రాష్ట్రాలే. నీటి సమస్యను రాజకీయ వివాదంగా కాకుండా శాస్త్రీయంగా, చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. KRMB, కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాలు కూర్చొని అందుబాటులో ఉన్న నీటి లెక్కలు, తాగునీటి అవసరాలు, సాగు అవసరాలు, ఆయకట్టు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలి.

నీటి కోసం రాష్ట్రాలు కొట్లాడుకోవడం కాదు.. నీటి కొరతతో రైతులు నష్టపోకుండా చూడడమే ప్రభుత్వాల అసలు బాధ్యత. నాగార్జునసాగర్ జలాలపై శాశ్వత పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాలు రాజకీయాలకు అతీతంగా చర్చలు జరిపి స్పష్టమైన నీటి విడుదల విధానం రూపొందించాలని రైతాంగం కోరుతోంది.

# విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మీటర్ లంచాల దందా: స్తంభం ఎక్కి కనెక్షన్ ఇస్తే వెయ్యి రూపాలయ్యా!

- ఉచితంగా చేయాల్సిన మీటర్ ఫిక్సింగ్‌కు అడ్డగోలు వసూళ్లు... లైన్‌మెన్ తీరుపై వినియోగదారుల నిరసన!

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) పరిధిలో క్రొత్త విద్యుత్ మీటర్లు అమర్చే పేరుతో అక్రమ వసూళ్ల దందా జోరుగా సాగుతోంది. నిబంధనల ప్రకారం ఉచితంగా అందించాల్సిన సేవలకు క్షేత్రస్థాయి సిబ్బంది వినియోగదారుల నుంచి అడ్డగోలుగా డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రూ. 1000 ఇస్తేనే కనెక్షన్!

కొత్తగా విద్యుత్ మీటర్ మంజూరైన తర్వాత, వినియోగదారుడి ఇంటి వద్దకు మీటర్ తీసుకువచ్చి విద్యుత్ స్తంభం ఎక్కి లైన్ కలపడానికి స్థానిక లైన్ సిబ్బంది నేరుగా రూ. 1000 లంచం డిమాండ్ చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడిగినంత మొత్తం ఇస్తేనే కనెక్షన్ ఇస్తామని, లేకపోతే రకరకాల సాంకేతిక కారణాలు చెబుతూ రోజుల తరబడి తిప్పుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. సామాన్య, ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఈ రకమైన దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనలు ఏం చెబుతున్నాయి?

విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం మంజూరైన కొత్త మీటర్‌ను వినియోగదారుడి ప్రాంగణంలో అమర్చడం, విద్యుత్ స్తంభం నుండి లైన్ కలిపి సర్వీసు ప్రారంభించడం పూర్తిగా సంబంధిత లైన్‌మన్ యొక్క ప్రాథమిక బాధ్యత. ఈ సర్వీసు ప్రక్రియ కోసం వినియోగదారుల నుంచి ఎలాంటి అదనపు రుసుము లేదా విడిగా నగదు వసూలు చేయడం పూర్తిగా చట్టవిరుద్ధం. వినియోగదారులు ఆన్‌లైన్ లేదా అధికారిక చలానా ద్వారా చెల్లించే నిర్దేశిత రుసుము తప్ప, క్షేత్రస్థాయిలో ఇచ్చే ప్రతి రూపాయి అక్రమ వసూలు కిందకే వస్తుంది.

ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి!

శాఖాపరంగా లభించే వేతనంతో బాధ్యతలు నిర్వర్తించాల్సిన కొందరు సిబ్బంది, ఇలా సేవలను ఆసరాగా చేసుకుని లంచాలు డిమాండ్ చేయడంపై టీఎస్ఎన్‌పిడిసిఎల్ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. వెంకటాపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి, వినియోగదారులను వేధిస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సేవల పారదర్శకతను కాపాడాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## నేటి తరానికి ఆదర్శ మూర్తి చిట్యాల ఐలమ్మ

- కట్టేబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 10(ప్రజా వాణి )** తెలంగాణ వీరనారి,సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతిని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ,చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని అన్నారు.భూస్వాముల దోపిడీ,వెట్టిచాకిరీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.తనకు సాగు హక్కుగా ఉన్న భూమిని భూస్వాములు ఆక్రమించేందుకు ప్రయత్నించినప్పుడు ఐలమ్మ వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారని,తన భూమి కోసం మాత్రమే కాకుండా పేద రైతులు, కూలీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా పోరాడారని తెలిపారు.ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమానికి మరింత బలాన్ని ఇచ్చిందన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళలు కూడా సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమాల్లో ముందుండాలని ఐలమ్మ తన పోరాటం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ భూమి,ఉపాధి,విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న,సారిక శ్రీనివాస్, రాగం రమేష్,భూక్య హరినాయక్,మాజీ ఉపసర్పంచ్ లావుడ్య భీముడు,కట్టేబోయిన పిచ్చయ్య,బాదం రాజేష్, దొడ్ల రాంబాబు,ఇల్టూరి శ్రీనివాస్,యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

- పోలీస్ పోర్టల్‌లో మండపాలు, ఊరేగింపుల వివరాలు నమోదు చేయాలి
- రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు
- డీజేలు, రాజకీయ నినాదాలు, మద్యం, బలవంతపు వసూళ్లకు నో
- మండపాల వద్ద సీసీ కెమెరాలు, విద్యుత్ బ్యాకప్ తప్పనిసరి





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 10, ప్రజావాణి:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంథని ఎస్ఐ సందీప్ కుమార్ సూచించారు. గురువారం మంథని సీఐతో కలిసి వినాయక విగ్రహాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంథని తహసీల్దార్, సిఐ బుద్దే స్వామి, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రతి బహిరంగ వినాయక మండపం, ఊరేగింపునకు సంబంధించిన సమాచారాన్ని జూశీశ్రీఅఎవజూశీఱశ్రీ.ంజూశీ-శ్రీఅఎవ.స్త్రశీఙ.ఱఅలో నమోదు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అనుమతించిన డిస్కాం కనెక్షన్ మాత్రమే వినియోగించాలని, విద్యుత్ హుకింగ్‌కు పాల్పడరాదని తెలిపారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపంలో రెండు బాక్స్ టైప్ స్పీకర్లను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లను వినియోగించరాదని స్పష్టం చేశారు. కేవలం భజన కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించారు. మండపాల వద్ద 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు విధుల్లో ఉండేలా చూసుకోవాలని, వారి పేర్లను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. రికార్డింగ్ సౌకర్యంతో కూడిన సీసీ కెమెరాలు, విద్యుత్ బ్యాకప్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఉత్సవాల్లో రాజకీయ నినాదాలు చేయరాదని, మద్యం వినియోగం, లక్కీ డిప్‌లు, బలవంతపు చందాల వసూళ్లకు పాల్పడరాదని హెచ్చరించారు. విగ్రహాల నిమజ్జనం అధికారులు సూచించిన స్థానిక చెరువులోనే నిర్వహించాలని, ఒక్కో విగ్రహానికి ఒక్క వాహనాన్ని మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన వాహనాలపై డీజేలు, స్పీకర్లు ఏర్పాటు చేయరాదని ఎస్ఐ సందీప్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజావాణి ఎఫెక్ట్

- ప్రమాదకరపు వ మూల మలుపులు మృత్యుకుహారాలు శీర్షికకు స్పందించిన కార్యదర్శి నరేష్
- రోడ్డు సమస్య పరిష్కారం





ప్రమాదకరపు మూల మలుపులు మృత్యుకుహారాలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 10(ప్రజా వాణి )** ప్రజావాణి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గార్ల మండల పరిధి,చిన్నకిష్టాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్,సర్పంచి భద్రు నాయక్ ఆదేశాల మేరకు వేగంగా స్పందించి రోడ్డుకు అడ్డదిడ్డంగా పేరుకుపోయిన ముళ్ళపొదులు,కొమ్మలను తొలగించి సమస్యను పరిష్కరించారు.ఎన్నో రోజులుగా ప్రయాణికులకు ప్రమాదకరపు మూలమలుపులు ఉండి ప్రయాణికులకు నరకం చూపుతూ,ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు.సమస్యను వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేసిన ప్రజావాణి దినపత్రిక, యాజమాన్యానికి స్థానిక ప్రజలు,వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# దళిత సమాజాన్ని అవమానించిన బీఆర్ఎస్.. క్షమాపణ చెప్పాల్సిందే!

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎర్రవల్లిలో దళితుల నిరసన అనంతరం శుద్ధి చేయడం దళితులను అవమానించడమే : కాంగ్రెస



**మేడ్చల్--మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 10 (ప్రజా వాణి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి వైఖరిని, ఎర్రవల్లిలో దళిత సంఘాలు నిర్వహించిన నిరసన ర్యాలీ అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు.

సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ డీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ పథకం ప్రకారం కుట్ర పన్ని తమ పార్టీ సభ్యులను రెచ్చగొట్టి దాడులకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని, దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై కేవలం అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు కాకుండా వారి పదవీకాలం పూర్తయ్యే వరకు సస్పెన్షన్ వేటు వేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

**దళితులంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపు**

ఎర్రవల్లిలో దళిత సంఘాలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతతో నిరసన తెలిపిన అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దారుణమని మహేష్ గౌడ్ మండిపడ్డారు. దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి మొదటి నుంచీ చిన్నచూపు ఉందని, ఆ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా, దొరల పార్టీగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌దేనని ఆరోపించారు. ప్రస్తుత పరిణామాలకు కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే అసెంబ్లీకి వచ్చి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు, యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన, అట్టడుగు వర్గాలను అక్కున చేర్చుకుని వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గోమారం బాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటీక్యాల కృష్ణారెడ్డి, బీపీటీ రాజు, సురకంటి శ్రీకాంత్ రెడ్డి, పంగ హరిబాబు, జిల్లా కార్యదర్శులు బక్కని నర్సింగ్ రావు, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల వైర్లు చోరీ

- ఖానాపూర్ రైతులకు భారీ నష్టం..
- దొంగల ముఠాను పట్టుకోవాలని విజ్ఞప్తి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 10, ప్రజావాణి:** మంథని మండలం ఖానాపూర్ గ్రామ పరిధిలోని బొక్కలవాగు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్లకు సంబంధించిన పెద్ద వైర్లు, వాటిలోని రాగి వైర్లను గుర్తుతెలియని దొంగలు రాత్రివేళ చోరీ చేసినట్లు ఖానాపూర్ రైతులు తెలిపారు. దీంతో పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఘటనపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి దొంగల ముఠాను గుర్తించి అరెస్టు చేయాలని రైతులు కోరారు. వ్యవసాయ మోటార్లు, పంటలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలో ఘనంగా విద్యార్థుల పుట్టినరోజు వేడుకలు!

- తోటి పిల్లలకు అరటిపండ్ల పంపిణీ.



**కేసముద్రం సెప్టెంబర్ 10,ప్రజావాణి.** స్థానిక పాఠశాల లో విద్యార్థుల జన్మదిన వేడుకలు సేవాభావంతో, ఎంతో ఘనంగా జరిగాయి. పాఠశాలలో చదువుతున్న బబ్బురు శ్రీతన్ అనిరుధ్, బుర్ర చైత్ర శ్రీ ల పుట్టినరోజును పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు (బబ్బురు సతీశ్-అఖిల, బుర్ర సుధాకర్-హేమలత) ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ వారి చేతుల మీదుగా ఉచితంగా అరటిపండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుఏ. రమాదేవి మాట్లాడుతూ.. పిల్లల్లో చిన్నతనం నుంచే పంచుకునే తత్వాన్ని, సేవాభావాన్ని అలవర్చడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు. విద్యార్థుల ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను పంపిణీ చేసి, ఆదర్శంగా నిలిచిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు జన్మదినం జరుపుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. నర్సింహరాజు, ఎమ్.నరసింహ స్వామి, బి.శ్రీను, యూ.ప్రణయ్ కుమార్, బి.సురేష్ కుమార్, యాదగిరి పాల్గొన్నారు

# వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అసలైన వారసులు కమ్యూనిస్టులే.
- సిపిఎం యాచారం మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 10 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని యాచారం మండల కేంద్రం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 41 వర్ధంతి మరియు వారోత్సవాలు గురువారం మండల కమిటీ అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ్మ హాజరై కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో వారికి గులాములు గా జమీందార్లు,జాగీర్దార్లు, దేశ్ ముఖ్‌లలో జెన్నరెడ్డి ప్రతాపరెడ్డి,విసునూర్ రామచంద్రారెడ్డి, లాంటి దుర్మార్గులు ఉన్నారని ఇ లాంటి ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి,వెట్టిచాకిరి విముక్తి కోసం పుచ్చలపల్లి సుందరయ్యగారి నాయకత్వంలో రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలా దేవి, భీమి రెడ్డి నర్సింహ్మ రెడ్డి,తోలి అమరుడు దొడ్డి కొమరయ్య, వీరనారి చిట్యాల ఐలమ్మ,కాచం క్రిష్ణ మూర్తి,(రాగన్న), షేక్ బందాగి ముఖ్దుం మొహియుద్దీన్, షోయబుల్లా ఖాన్, అల్లం కుందిమీరి లాంటి మహనీయులు మరెందరో చేసిన పోరాటం ద్వారా చైతన్యం పొందిన మట్టి మనుషులు తిరుగుబాటుతో ధిక్కార స్వరాలై "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనుషులు చేత 'దొర ఏందిరో నీ దొర పికుడేందిరో" అంటూ బందూకులు పట్టించిన. కమ్యూనిస్టులు నడిపిన పోరాట మదిని కొనియాడారు.4వేల మంది వీర మరణం పొందారన్నారు. అ పోరాటమే ఫలితమే 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని 3 వేలకు పైగా గ్రామ స్వరాజ్యాలు ఎర్పాటు చేసిన చరిత్రాత్మకమైన పోరాటమన్నారు. కానీ కులం పేర మతం పేర ప్రాంతం పేరుతో జరిగిన పోరాటం కాదని కానీ ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని కాషాయ మూకలు హిందూ, ముస్లిం పేరుతో మతం రంగు పులిమి బిజెపి రాజకీయ పబ్బంగడుపుకోవాడాని హిందూ ముస్లింలపై మధ్యన చిచ్చు పెట్టుతుందన్నారు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్దాలతో కమ్యూనిస్టుల పోరాట చరిత్రను తూడిచేయాలని "రజాఖార్ ఫైల్స్" లాంటి సినిమాలు తీసి సమాజంలోని నేటి యువతి యువ కులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రా ష్ట ప్రజలు పోరాట చైతన్యం కలిగిన వారని బిజెపి మత రాజకీయాలు ఈ గడ్డపై సాగనివ్వరని హెచ్చరించారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాట వారసత్వాన్ని స్ఫూర్తితో ప్రజ సమస్యలపై సిపిఎం పనిచేస్తుందని భవిష్యత్తులో యాచారం మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్ మంతన్ గౌరెల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి కిషన్, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, కే తావు నాయక్ నాయక్, ఉడతల జంగయ్య, విప్లవ కుమార్, భూషణ్, శ్రీకాంత్, కుంటుర గిరి కాంత్, ఆర్ కృష్ణ, రమేష్, మహేష్ ఉస్మాన్, శ్రీనాథ్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయురాలు కు సన్మానం

- తుడుందెబ్బ నాయకుల ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 10. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపధ్యాయురాలుగా (అడిషనల్) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలూరి శ్రీలత శ్రీను లను, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగ రావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలను ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం నేత ఐలబోయిన వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సునీల్, మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**సెప్టెంబర్ 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని-వెనుకబడిన తరగతుల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులు , వివిధ కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత , సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని , ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్య క్రమం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సుబ్బారెడ్డి , వివిధ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో క్రైస్తవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మంథని డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ప్రతినిధులు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 10, ప్రజావాణి:** మంథని పట్టణంలో క్రైస్తవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గురువారం మంథని డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు పాస్టర్ శ్రీనివాస్ పాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని పట్టణంలో క్రైస్తవ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రూ. 50 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.అయితే పట్టణంలో సరైన స్థలం అందుబాటులో లేకపోవడం వల్ల భవన నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నామని పేర్కొన్నారు.వెంటనే అధికారులు స్పందించి పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయించాలని వారు కోరారు. వినతిపత్రం స్వీకరించిన తహశీల్దార్ స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీనివాస్ పాల్, ఎ. జోసెఫ్, ఎం. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించాలి

- డీజేలకు అనుమతి లేదు.. ఎస్ఐ మోహన్‌బాబు హెచ్చరిక



**చిలుకూరు, సెప్టెంబర్10(ప్రజావాణి)::** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చిలుకూరు పోలీస్‌స్టేషన్ లో మండలంలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పీస్ కమిటీ సభ్యులతో ఎస్ఐ బి. మోహన్‌బాబు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపం నిర్వాహకులు పోలీస్‌స్టేషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు ఉండేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత మండపాల వద్ద మైకులు వినియోగించరాదని స్పష్టం చేశారు.జిల్లాలో 30 యాక్ట్ అమల్లో ఉన్నందున డీజేలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్ఐ మోహన్‌బాబు కోరారు.

## మద్ది మేడారంలో ఘనంగా ప్రత్యేక పూజలు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 ప్రజావాణి** :మండలంలోని నాగరాజుపల్లె పరిధిలో వేంచేసియున్న శ్రీ మద్ది మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లకు శ్రావణ మాసం పురస్కరించుకుని గురువారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు శ్రావణ మాస కానుకగా పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.?ఆలయ ప్రధాన పూజారి దురుశెట్టి నాగరాజు - దీపిక దంపతులు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేసి పూజలు జరిపారు. అనంతరం ఆలయ చైర్మన్ పబ్బు రాజేష్ - మీనా దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి అమ్మవార్లకు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల శివసత్తుల పూనకాలతో, ఆధ్యాత్మిక నినాదాలతో మారుమోగింది.?ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల లలిత రఘు, ఉప సర్పంచ్ బైరి శోభన అశోక్, పంచాయతీ కార్యదర్శి విష్ణు, జీపీఓ నూనె ఉపేందర్, ముత్యాల అశోక్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 10, ప్రజావాణి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని మంథని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగాతెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- రజక సంఘం అధ్యక్షులు వరంగంటిసదానందం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**జమ్మికుంట సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అలాంటి వీరవనిత వారి అడుగుజాడల్లో నడుస్తూ మనం కూడా మనకు తోచిన విధంగా నడుచుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కొలుగూరి సురేష్,ఫిరోజ్ పిఎసిఎస్.చైర్మన్ పోనగంటి సంపత్ రజక సంఘం అధ్యక్షులు వరంగంటిసదానందం,బూరుగుపల్లి రాము,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యాస పాటలో శ్రీనిక గౌడ్ ప్రతిభ.. ఉత్తమ సింగర్‌గా ఎంపిక



**తంగళ్లపల్లి ప్రజావాణి సెప్టెంబర్ 10** తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండేపల్లి ఆదర్శ పాఠశాలలో బుధవారం వివిధ సాంస్కృతిక విభాగాల్లో పోటీలు నిర్వహించారు. తెలంగాణ యాస, భాషపై నిర్వహించిన పాటల పోటీలో 6వ తరగతి విద్యార్థిని గుగ్గిళ్ల శ్రీనిక గౌడ్ ప్రతిభ కనబరిచి పాఠశాల స్థాయిలో ఉత్తమ సింగర్‌గా ఎంపికైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు శ్రీనిక గౌడ్‌ను మెమెంటోతో సత్కరించి అభినందించారు. మండేపల్లి సర్పంచ్ గాదగోని సాగర్, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన మధుకర్, సారంపల్లి సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నరసయ్యలు శ్రీనికను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో గొప్ప గాయనిగా ఎదగాలని ఆకాంక్షించారు.

## బి ఆర్ ఎస్. ఎమ్మెల్సీ తాతా మధుపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఫిర్యాదు

- కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్ ఆధ్వర్యంలో



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 10. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్, ఎస్సీ సెల్ నాయకులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ?ఈ సందర్భంగా బానోత్ రూపుసింగ్ మాట్లాడుతూ... రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నాయకుడిపై ఎమ్మెల్సీ తాతా మధు హద్దుమీరి మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. స్పీకర్ ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రీతిలో వ్యవహరించిన ఆయనపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.? ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జ సారయ్య, చల్ల నారాయణ రెడ్డి, వీరనేని వెంకటేశ్వర రావు, సిద్దబోయిన లక్ష్మి నారాయణ, చెన్నూరి మహేందర్, కాయితోజు ఉపేంద్ర చారి, వల్లెపు రంజిత్, నోముల ప్రశాంత్, తాటికాయల వెంకటేష్, రామటెంకి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ డెర్బీలో తెలంగాణ బాలికల సత్తా!

- డా. కర్ణి సింగ్ ఫెడరేషన్ కప్--2026లో కాంస్య పతకం
- బాలుర జట్టుకు నాలుగో స్థానం.. ఆరు రాష్ట్రాల జట్ల మధ్య హోరాహోరీ పోరు







**సెప్టెంబర్ 8 (ప్రజా వాణి):** రాజస్థాన్‌లోని బికనీర్‌లో సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు నిర్వహించిన డా. కర్ణి సింగ్ ఫెడరేషన్ కప్--2026 జాతీయ స్థాయి రోలర్ డెర్బీ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటారు. ఆరు రాష్ట్రాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో తెలంగాణ బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించగా, బాలుర జట్టు నాలుగో స్థానంలో నిలిచింది.రాజస్థాన్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో తెలంగాణ నుంచి బాలికలు, బాలుర విభాగాల్లో జట్లు పాల్గొన్నాయి. బాలికల జట్టు పోటీల్లో క్రమశిక్షణ, సమన్వయం, పట్టుదలతో రాణించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

బాలికల జట్టులో కెప్టెన్ ఎం. సాయి చరిత, వైస్ కెప్టెన్ కె. ప్రయుక్త శర్మతో పాటు కె. నాగ నిషిత, ఎస్. శరణ్య, బి. రసజ్ఞ, వి. నీల్షిక, హారిణి అయ్యర్, బి. వైష్ణవి రెడ్డి, యశికా సాహ్, ఎస్. లక్ష్య కాంస్య పతక విజయంలో కీలక పాత్ర పోషించారు.

బాలుర జట్టులో కెప్టెన్ అబ్దుల్ రఖీబ్, వైస్ కెప్టెన్ పి. సహర్ష్‌తో పాటు ఆర్. సాయి వీక్షిత్, డి. అరవ్, సయ్యద్ ముస్తఫా, కె. సాయి వర్ధన్, కె. శ్రీనివాస్, పి. శ్రీకాంత్, జి. రాచిత్, సయ్యద్ ఫర్హాన్ ప్రతిభ కనబరిచారు. బాలుర జట్టు నాలుగో స్థానంలో నిలిచింది.

కోచ్, మేనేజర్‌కు అభినందనలు

జట్టుకు కోచ్ సయ్యద్ ముఖ్తార్ శిక్షణ, క్రీడా వ్యూహం, క్రమశిక్షణలో మార్గనిర్దేశం చేయగా, టీమ్ మేనేజర్ శృతి అయ్యర్ జట్టు నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్‌లో తెలంగాణ బాలికల జట్టు కాంస్య పతకం సాధించడం రాష్ట్ర రోలర్ డెర్బీ రంగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. క్రీడాకారుల కష్టపాటు, అంకితభావం, జట్టు స్ఫూర్తిని అభినందించారు. జట్టుకు సహకరించిన నిర్వాహకులు, అధికారులు, రిఫరీలు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిచ్యా నాయక్ తండాలో 'ఫామ్ పాండ్' నిర్మాణానికి శ్రీకారం.!

- వి బి జి--ఆర్ ఏ ఎం జి. పథకం కింద పనులు ప్రారంభించిన సర్పంచ్ రవి నాయక్.
- భూగర్భ జలాల పెంపు, సాగునీటి సంరక్షణే ధ్యేయం.





**కేసముద్రం సెప్టెంబర్ 10,ప్రజావాణి.**గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వీబీజీ --ఆర్ ఏ ఎం జి.పథకం కింద బిచ్యా నాయక్ తండా గ్రామపంచాయతీలో ఫామ్ పాండ్ (పెద్ద ఇంకుడు గుంత) నిర్మాణ పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ ఈ పనులకు భూమిపూజ చేసి అధికారికంగా పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా సంరక్షించుకోవడం ద్వారానే గ్రామీణ ఉపాధి, రైతు సంక్షేమం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ ఫామ్ పాండ్ నిర్మాణంతో వర్షపు నీరు ఒకే చోట నిల్వ ఉండటమే కాకుండా, భూమిలోకి నీరు ఇంకి తండా పరిధిలోని వ్యవసాయ బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా ఈ నిల్వ నీరు ఎంతో తోడ్పాటునందిస్తుందని తెలిపారు.గ్రామ అభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ పంచాయతీ ముందుకు సాగుతోందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తండాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, ఎఫ్ ఎ రమేష్,వార్డు సభ్యుడు రాజేష్, గ్రామపంచాయతీ పెద్దమనుషులు రెడ్యా, సోమ్లా,బిచ్య, హర్ల,జమ్మూ,లక్ష్మి,ఈరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట...

- ఆలేరు నియోజకవర్గంలో బస్సులు పునరుద్ధరణ చేయాలి.
- అసెంబ్లీలో తన గలాన్ని వినిపించిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**సెప్టెంబర్ 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు పెద్దపీట వేసి , వారి ఆత్మ గౌరవాన్ని పెంచేలా నిర్ణయాలు తీసుకోవడంతో మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం రోజు అసెంబ్లీలో బీర్ల అయిలయ్య తన గలాన్ని వినిపిస్తూ ఆలేరు నియోజకవర్గానికి , యాదగిరిగుట్ట ఆలయానికి సంబంధించిన పలు రవాణా సమస్యలను ఆయన ప్రస్తావించారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని తెలిపారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని యాదగిరిగుట్ట బస్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో మరిన్ని సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అనుకోని ఘటనలను అరికట్టడంతో పాటు భక్తుల భద్రతను మరింత పటిష్టం చేయ వచ్చని తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందు బాటులోకి వచ్చిన నేపథ్యంలో పలు గ్రామాలు , తండాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆయా గ్రామాలు , తండాలకు అవసరమైన మేరకు అదనపు బస్సులు కేటాయించాలని కోరారు. యాదగిరిగుట్ట ప్రముఖ పర్యాటక , ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున ప్రయాణికుల రద్దీకి అను గుణంగా బస్సు సర్వీసు లను పునరుద్ధరించాలని కోరారు. అలాగే యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన వంగపల్లి నుంచి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు బస్సు సౌకర్యం అందు బాటులో లేకపోయిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారం తో వంగపల్లిలో శాశ్వత బస్ స్టాప్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అయితే కొన్ని డిపోల బస్సులు వంగపల్లి వద్ద ఆగడం లేదని , అందువల్ల ప్రయాణికుల సౌకర్యార్థం అక్కడ టికెట్ పాయింట్ ఏర్పాటు చేసి, అన్ని సంబంధిత బస్సులు ఆగేలా చర్యలు తీసు కోవాలని కోరారు. అలాగే యాదగిరిగుట్ట ఆలయానికి , యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు నూతన బస్సులు కేటాయించాలని బీర్ల అయిలయ్య రవాణా శాఖ మంత్రిని కోరారు.

మంత్రి పొన్నం సాను కూల స్పందన...

బీర్ల అయిలయ్య ప్రస్తా వించిన అంశాలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సాను కూలంగా స్పందించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయా నికి , యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు అవసరమైన బస్సులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే వంగపల్లి వద్ద వరంగల్ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా టికెట్ పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**భూమి కోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పలువురు నాయకులు అన్నారు. గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలు, రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు.

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితుల్లోనూ ఐలమ్మ ధైర్యంగా నిలబడి దొరల పెత్తనాన్ని సవాలు చేశారని, తనకు చెందిన భూమిని కాపాడుకోవడమే కాకుండా పేదలకు భూమి, గౌరవం, స్వేచ్ఛ కోసం పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. మహిళలు కూడా అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమించగలరని నిరూపించిన ధీరవనితగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పాలెల్లి అంజయ్య, పెద్ద సాకలి గూడెపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు నాగరాజు, పాలెల్లి సూరయ్య, కొమ్రరాజు నాగయ్య, ఆంజనేయులు, మిట్టపల్లి లక్ష్మయ్య, పాలెల్లి రమేష్, పాలెల్లి హరీష్, గూడెపు అంజయ్య, గూడెపు నర్సిరావు, నరేష్, నవీన్, శేఖర్, రాజు, వెంకట, సైదులు, సతీష్, నాగేశ్వరరావు తదితర పెద్దలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు కేరాఫ్ అడ్రస్ లక్ష్మి భవాని ట్రేడర్స్

- నాణ్యమైన విగ్రహాలను అందించడమే లక్ష్యం
- లక్ష్మి భవాని ట్రేడర్స్ యజమాని కంభంపాటి నీరజ్



**జమ్మికుంట సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో వినాయక విగ్రహాల కు భారీ డిమాండ్ ఏర్పడిందిఈనెల 14న వినాయక చవితి సందర్భంగా జమ్మికుంట పట్టణంతోపాటు చుట్టుపక్క ప్రాంతాల నుండి ప్రజలు భారీ ఎత్తున వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడానికి జమ్మికుంట పట్టణానికి రావడం జరుగుతుంది. పట్టణంలో చాలామంది వర్తకులు వినాయక విగ్రహాల విక్రయాలు చేస్తున్నారు కొండూరు కాంప్లెక్స్ లోని లక్ష్మీ భవాని ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల విక్రయాలు జోరుగా జరుగుతుంది. ఈ సందర్భంగా లక్ష్మీ భవాని ట్రేడర్స్ యజమాని నీరజ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలను తీసుకుని వచ్చి విక్రయిస్తామని అతి తక్కువ ధరలో నాణ్యమైన విగ్రహాలను తీసుకురావడం జరుగుతుందని జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గ్రామాల నుండి చాలామంది మా వద్దకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తారని మా పై నమ్మకంతో ప్రతి సంవత్సరం వారు రావడం జరుగుతుందని తెలిపారు మావద్ద 500 నుండి మొదలుకొని 20 వేల వరకు విగ్రహాలు అమ్మడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పట్టణ మండల పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన యువకులు, కోడం నవీన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని కొనుగోలు చేసి తమ గ్రామానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ధరకు నాణ్యమైన విగ్రహాలను లక్ష్మీ భవాని ట్రేడర్స్ వారు అందిస్తున్నారని ఇక్కడ చాలా వెరైటీలు లభిస్తున్నాయని తెలిపారు. ఇందులో యజమాని నీరజ్ కోడం రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఏపూరి సోమన్న 25 ఏండ్ల పాటల ప్రవాహం సభ...

- ప్రజలను చైతన్య పరిచే పాటకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి.
- సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి.



**సెప్టెంబర్ 10 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

ప్రజా కళాకారుడు , ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న పాటకు 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా గురువారం రోజు భువనగిరిలో ఏ ఆర్ గార్డెన్ లో పాటల ప్రవాహం సభ జరిగింది. ఈ సభకు ప్రజా కళా కారుడు మీసాల గణేష్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఏపూరి సోమన్న జీవితంలో సగం జీవితం ప్రజా కళాకారుడి గా ప్రజలను చైతన్య పరిచాడని ఆయన అన్నారు. ఏపూరిసోమన్న సేవలను ప్రజలు గుండెల్లో దాచుకుంటారని ఆయన అన్నారు. ప్రజా కళాకారు లకు చట్టసభల్లో ప్రాతి నిధ్యం కల్పించాలని , ఈ సభ ద్వారా ప్రపంచానికి పరిచయం చేయాలని ఆయన అన్నారు. ఏపూరి సోమన్న చట్టసభలకు వేళ్ళే వరకు మనమంతా సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏపూరి సోమన్న పాటకు “25 ఏండ్ల పాటలు ప్రవాహం” పుస్తకాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరి పోతుల పరుశురాం , జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ , ఎంఆర్పి ఎస్ జిల్లా నాయకులు చిలుకమారి గణేష్ , ఐ ల జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్ , కవి బైరపాక స్వామి , కళాకారులు ఎర్ర సూర్యం , మహిళా కళాకా రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో తప్పులుంటే.. ఆధారాలతో సరిచేసుకోండి!

- నోటీసులు అందుకున్న ఓటర్ల ధ్రువపత్రాల పరిశీలన
- వ్యత్యాసాల సవరణ..
- తుది ఓటరు జాబితాకు పంపింపు
- తహసీల్దార్ అశోక్. ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం.




**కొండాపూర్, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో నమోదైన పేర్లు, వ్యక్తిగత వివరాల్లో ఉన్న తప్పులు, వ్యత్యాసాలను సరిచేసి తుది ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తెలిపారు. గురువారం మండలంలోని చెర్లగోపులారం, మమ్మదాపూర్ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నోటీసులు అందుకున్న దరఖాస్తు దారులు తమకు సంబంధించిన ఆధారాలు, ధ్రువపత్రాలతో హాజరుకాగా అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటరు పేరు, ఇతర వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, అవసరమైన సవరణలు చేపట్టారు. సవరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, తదుపరి ప్రక్రియ పూర్తి అనంతరం తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

తహసీల్దార్ అశోక్ స్వయంగా కార్యక్రమంలో పాల్గొని సవరణల ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా గుర్తించిన తప్పులు, వ్యత్యాసాలను నోటీసుల ద్వారా సంబంధిత ఓటర్లకు తెలియజేసి, వారి నుంచి అవసరమైన ఆధారాలు స్వీకరించిన అనంతరం పరిశీలించి సవరణలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, వ్యత్యాసాలు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు సూచించిన విధంగా ఆధారాలతో హాజరై సవరణలు చేసుకోవాలని తహసీల్దార్ అశోక్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఎల్ఓ అనసూయ, సర్పంచ్ మహేశ్వరీ, సతీష్, ఎంపీడీఓ సౌమ్యశ్రీ, గొల్ల రాములు, కిష్టయ్య, వార్డు సభ్యుడు రవీందర్తో పాటు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ ఇమ్రాన్ ఎన్నిక

- బిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పా న్నం ప్రభాకర్
- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షులు ఏడవల్లి వెంకట్ స్వామి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది





**జమ్మికుంట సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**ఎన్ ఎస్ యు ఐకరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్ ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షులు ఏడవల్లి వెంకట్ స్వామి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందిఅనంతరం ఇమ్రాన్ దీనికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో తాను విద్యార్థి నాయకుడిగా కాలేజీ అధ్యక్షుడిగా మొదలై ఆ తరువాత ఎన్ ఎస్ యు ఐనియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా ఆ తర్వాత ఎన్ ఎస్ యు ఐకరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ ఎమ్మెల్యే ఎన్నికల ఇంచార్జిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా కో-ఆర్డినేటర్ గా సేవలు చేసిన తరువాత నా యొక్క పది సంవత్సరాల నుండి విద్యార్థులకు చేస్తున్న సేవలను, విద్యార్థుల కోసం చేస్తున్న పోరాట ఎమ్మెల్.ప్రతి ఫలముగా కష్టపడ్డ కార్యకర్తను గుర్తించి ఎన్ ఎస్ యు ఐకరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర అధ్యక్షులు ఏడవల్లి వెంకట్ స్వామి కి ఈ నియామకానికి సహకరించిన బీసీతెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కరీంనగర్ జిల్లా డి సి సి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి అలాగే మానకొండురు ఎమ్మెల్యేకవ్వంపల్లి సత్యనారాయణ కి కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఐమెంబర్ పడాల రాహుల్ కి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీఅభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇటు పార్టీకి అటు విద్యార్థి సంఘానికి కృషి చేస్తాననిపార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తానని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నా

# మన భూమి ట్రస్ట్ తెలుగు రచయితల మహాసభల 2027 పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మనభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ తెలుగు రచయితల మహాసభల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర్ గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణతో పాటు రచయితలను ప్రోత్సహించడం అభినందనీయమని, సాహిత్య కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించవచ్చని అన్నారు. యువతలో తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఇలాంటి సాహిత్య సభలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రచయితలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సాహిత్య చర్చలకు, భావ వ్యక్తీకరణకు మంచి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. మనభూమి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, కవి, రచయిత అశోక్ ఉబ్బేపల్లి మాట్లాడుతూ, తెలుగు భాషా సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో జాతీయ తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రచయితలు, కవులు, సాహితీ వేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యంపై చర్చలు, కవితా కార్యక్రమాలు, రచయితల సన్మానాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.“సమాజాన్ని చైతన్యపరిచే శక్తి సాహిత్యానికి ఉంది. రచయిత తన కలంతో సమాజంలోని సమస్యలను ప్రశ్నించడంతో పాటు, మంచి మార్పుకు మార్గం చూపాలి.

తెలుగు భాషా సాహిత్యానికి సేవ చేస్తున్న ప్రతి రచయితకు వేదిక కల్పించడమే మనభూమి ట్రస్ట్ లక్ష్యం” అని అశోక్ ఉబ్బేపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మనభూమి ట్రస్ట్ గౌరవ సలహాదారు వార నాగేశ్వరరావు,ట్రస్ట్ కోశాధికారి చెరుకుపల్లి యశ్వంత్ పాల్గొన్నారు.

# రాష్ట్ర విభాగం సీఐడీకి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బెల్లపు స్వామి

- ప్రత్యక్ష ఎన్నికల్లో ఘన విజయం259 ఓట్లతో 144 ఓట్ల ఆధిక్యం
- నియోజకవర్గానికి చెందిన స్వామికి ప్రముఖుల అభినందన



**జమ్మికుంట సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** పోలీస్ శాఖలో సిబ్బంది సంక్షేమ సంఘాల యూనిట్లకు సంబంధించి ప్యానల్ విధానంలో ఎన్నికలు జరుగుతున్న వేళ సీఐడీలో మాత్రం అందుకు భిన్నంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఎన్నికల్లో రంగాపూర్ గ్రామం హుజూరాబాద్ మండలం కి చెందిన ఎస్సై బెల్లపు స్వామి ఘన విజయం సాధించి సీఐడీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారుఎన్నికల్లో మొత్తం 478 ఓట్లు పోలవగా బెల్లపు స్వామికి 259 ఓట్లు లభించాయి. ప్రత్యర్థిపై 144 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి రాష్ట్ర సీఐడీ ఉపాధ్యక్ష పదవినికైవసంచేసుకున్నారుబెల్లపు స్వామి హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన విజయం పట్ల నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారుగతంలో కరీంనగర్ టాస్క్ ఫోర్స్, జమ్మికుంట లో ఎస్సైగా విధులు నిర్వహించారుసీఐడీ సిబ్బంది సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలనిఆకాంక్షించారుసీఐడీ డీజీని కలిసిన బెల్లపు స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం బెల్లపు స్వామి సీఐడీ డీజీ చారు సిన్హా, ఐపీస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సంబంధించిన విషయాలను తెలియజేసి, సీఐడీ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఇనుగుర్తి లో ఘనంగా అయిలమ్మ వర్ధంతి..



**ప్రజావాణి,ఇనుగుర్తి:**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతిని మండల కేంద్రం ఇనుగుర్తిలో అంబేద్కర్,రజక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆహూతు లైన వక్తలు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం తొలి భూపోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి ఐలమ్మ అన్నారు. సామాజిక ఆధునిక పరిణామానికి ఆద్యురాలైన వీరమాత ఐలమ్మ పోరాట స్ఫూర్తిని,తెగువను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోపశీదాస్ కృష్ణ, రజక సంఘము అధ్యక్షులు కొలిపాక నారాయణ, ఉపసర్పంచి సత్తూరి యాదగిరి,దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్,సట్ల మల్లయ్య,దార్ల రామ్మూర్తి,దీకొండ వెంకన్న,పప్పుల వెంకన్న (టీచర్),చిన్నాల కట్టయ్య,దుంపల సందీప్, పప్పుల వెంకన్న (108)బేతమళ్ళ మనోజ్, మహేందర్ రెడ్డి,పింగిళి శ్రీనివాస్,బూర రజినీకాంత్,మంకాళి రామ్ సలీమ్,మల్లెపాక రమేష్,బూర విస్తారి,వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు,సామజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయంచాకలి ఐలమ్మ వర్ధంతి

- కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపెల్లి రాజేశ్వర్ రావు





**జమ్మికుంట సెప్టెంబర్ 10 ప్రజావాణి** జమ్మికుంట పట్టణంలో ఆమె విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపెల్లి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, భూమి కోసం భూక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమనిఅన్నారుమహిళా శక్తికి ధైర్యసాహసాలకు చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు పోరాట స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలనిపిలుపునిచ్చారుచాకలి ఐలమ్మ చూపిన ధైర్యం తెగువ, ఆత్మగౌరవ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వారు తెలిపారుఈ కార్యక్రమం లో రజక సంఘం యూత్ జిల్లా అధ్యక్షులు ఆలేటి శ్రీరామ్ ఉపాధ్యక్షులు గూడెపు దేవేందర్.బిఆర్ఎస్ వి నాయకులు శ్రీకాంత్ నాగరాజు వినోద్ అంజన్ తదితరులు పాల్గొన్నారు

# ఓల్డ్ ఎంఐజీలో అక్రమ అంతస్తుల కూల్చివేత!

- డీసీ ప్రదీప్‌కుమార్ పర్యవేక్షణలో చర్యలు..
- పట్టణ ప్రణాళిక అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో కూల్చివేత





**రామచంద్రపురం, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**పటాన్‌చెరువు నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీలో అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులపై అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేస్తూ అధికారులు చర్యలు కొనసాగించారు.అమీన్‌పూర్ డీసీ ప్రదీప్‌కుమార్ పర్యవేక్షణలో, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కూల్చివేత ప్రక్రియను చేపట్టారు. భవన నిర్మాణ అనుమతు లకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులను తొలగించారు.పట్టణ ప్రణాళిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై తనిఖీలు కొనసాగిస్తూ, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

# గిరిజన రైతుల పోడు భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

● సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గురువారం నాడు ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయం లోనీ సమావేశ మందిరంలో మండలం పరిధిలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గిరిజన దర్బార్ నిర్వహించారు.
గిరిజన దర్బార్ లో పాల్గొన్న రైతులు వారి భూములకు సంబంధించిన వివరాలు మరియు పోడు పట్టాలు, పట్టా భూములలో కరెంట్ సౌకర్యం, బోర్ వెల్స్ తవ్వించుకోవడానికి అనుమతి అలాగే కొత్తగా పోడుకోట్టుకున్న భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ మాట్లాడుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలంలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నాయని రైతులు పిఓ దృష్టికి తీసుకువచ్చినందున ప్రత్యేకంగా గిరిజన దర్బార్ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులు కొత్తగా ఎవరు పోడు



కొట్టకూడదని, గతంలో మీకు ప్రభుత్వము అందించిన భూములలో మాత్రమే పోడు వ్యవసాయం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇప్పుడు పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములలో ఫారెస్ట్ వాళ్ల సమస్యలు ఏమి సృష్టించరని కొత్తగా పోడు కొడితే మాత్రం అడ్డుకుంటారని అందుకు రైతులు ఉన్న భూములలోనే వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందాలని అన్నారు. కొంతమంది రైతులు వారి పంట పొలాలలో బోర్



వెల్స్ నిర్మాణం కొరకు 295 మంది, కరెంట్ కనెక్షన్ కొరకు 21 మంది, కొత్తగా పోడు పట్టాల కొరకు 12 మంది, రైతు భరోసా రుణం కొరకు ఇద్దరు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.వివిధ సమస్యల గురించి రైతులు అందించిన దరఖాస్తులను ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తాసిల్దార్ శ్వేత ఎంపీడీవో అశోక్ కుమార్ పివిటిజి అధికారి గన్యా నాయక్ మరియు రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● దామెర పోలీసుల సూచన.. భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

● దామెర పోలీస్ స్టేషన్, వరంగల్




**ప్రజావాణి నవీన్ బ్యూరో** దామెర: దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవాల కోసం మండపాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు తమ మండపాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని దామెర పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సూచించారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించిన భద్రతా, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజలకు, వాహనదారుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్‌లో నమోదు ఇలా..మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ మండప వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.
ఆన్‌లైన్ నమోదు: పోలీస్ శాఖ అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా మండప వివరాలను నమోదు చేసుకోవాలి.సందేహాలుంటే సంప్రదించండి మండపాల ఏర్పాటు, ఆన్‌లైన్ నమోదు లేదా భద్రతా చర్యలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే దామెర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.దామెర పోలీస్ స్టేషన్ దామెర పోలీస్ స్టేషన్, వరంగల్ కమిషనరేట్

# వాహనాల తనిఖీలు ఎస్ఐ నర్సింలు



**చిలిపిచెడ్. సెప్టెంబర్ 10 ప్రజావాణి** మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండల కేంద్రంలో గురువారం స్థానిక పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఓవర్ లోడ్‌తో తరలి వెళ్తున్న ఆటోలు కార్లు పాలు వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. గ్రావెల్, మట్టి, ఇసుక సంబంధించి అనుమతి పత్రాలు చూపించి తీసుకెళ్లాలని వాహనదారులకు ఎస్ఐ నర్సింలు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అట్లా వాహనాలు నడిపే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. పలు వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో జరిమానా విధించారు. చలానాలు పెండింగ్ ఉన్న వాహనదారులతో ఆన్‌లైన్ ద్వారా బకాయిలు చెల్లించేలా చూశారు. ఈ వాహనాల తనిఖీలో చిలిపిచెడ్ పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు

# అర్హతే ప్రామాణికం.. సీఎంఆర్ఎఫ్‌తో అండ!

**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ విక్రమ్ అన్నారు. మండల కేంద్రంలోని పదహారు చింతల తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. సీఎంఆర్ఎఫ్



చెక్కుల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ.. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాధవరెడ్డికి, సర్పంచ్ విక్రమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేశ్, వార్డు సభ్యులు కేశ్య, రాంజీ, గ్రామస్థులు శంకర్, ఈర్య, శ్రీను, బీచ్చు, రాజు, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్‌పై బైక్ అదుపుతప్పి మహిళకు తీవ్రగాయాలు!



**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రజావాణి.** కేసముద్రం మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గురువారం అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ద్విచక్రవాహనం ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడిపోవడంతో అర్పనపల్లి గ్రామానికి చెందిన హైమ అనే మహిళ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు ఆమె రక్తమడుగులో స్పృహతప్పి పేవ్‌మెంట్‌పై పడిపోవడంతో స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ‘108’ అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మరుక్షణమే ఇనుగుర్తి 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ ప్రశాంత్,ఈఎంటి ప్రభాకర్ క్షణం కూడా ఆలస్యం చేయకుండా వేగంతో ప్రమాద స్థలానికి చేరుకున్నారు. రక్తం మడుగులో ఉన్న బాధితురాలికి ఈఎంటి ప్రభాకర్ అత్యంత చాకచక్యంతో ఘటనా స్థలంలోనే అత్యవసర ప్రథమ చికిత్స అందించారు. అనంతరం పైలట్ ప్రశాంత్ చాకచక్యంగా వాహనాన్ని నడుపుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.మృత్యువుతో పోరాడుతున్న మహిళను సమయస్ఫూర్తితో స్పందించి ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన 108 సిబ్బంది ప్రశాంత్, ప్రభాకర్‌ల తెగువను, మానవత్వాన్ని స్థానిక ప్రజలు, బాధితురాలి బంధువులు కొనియాడారు. “సమయానికి మీరు రాకపోయి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది” అంటూ గ్రామస్తులు అంబులెన్స్ సిబ్బందిపై అభినందనల వర్షం కురిపించారు.

# ఉద్యమ చరిత్రపై పరిశోధన.. అజయ్‌కు డాక్టరేట్!

**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవంలో చెన్నారావుపేట రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ఓయూ విద్యార్థి నాయకుడు డా.తాళ్ల అజయ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.‘రోల్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ మూమెంట్ (1956--2014)’అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది.ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ శివప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ చైర్మన్ డా. కృష్ణ ఎల్లా, వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. డాక్టరేట్ సాధించడం తనకు మరింత సామాజిక బాధ్యతను పెంచిందన్నారు.తన విద్యా ప్రయాణానికి అండగా నిలిచిన గురువులు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులతో పాటు తెలంగాణ సాధన కోసం త్యాగాలు చేసిన విద్యార్థులు, ఉద్యమకారులకు అంకితం చేస్తున్నట్లు డా. అజయ్ పేర్కొన్నారు.




# వెంకటాపురం ఏజెన్సీలో భారీగా అక్రమ ఇసుక రవాణా: ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర నిలిచిన లారీలు!

● ఏదిరా గ్రామం వద్ద అడ్డగోలుగా సాగుతున్న ఇసుక దందా... వేబిల్లుల దుర్వినియోగంతో నిబంధనలు గాలికి!

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 10 (ప్రజావాణి):** మండల పరిధిలోని ఏదిరా గ్రామం సరిహద్దుల వద్ద అక్రమ ఇసుక రవాణా దందా రోజురోజుకూ శ్రుతిమించుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరగాల్సిన ఇసుక క్వారీ నిర్వహణను పక్కనబెట్టి, అనుమతించిన పరిమితులకు మించి యథేచ్ఛగా ఇసుకను తోడేస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అక్రమార్కులు ఏజెన్సీ సహజ వనరులను విచ్చలవిడిగా దోచుకుంటూ కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
వేబిల్లుల దుర్వినియోగం -- విచ్చలవిడిగా అక్రమ రవాణా!
ఏదిరా రీచ్ వద్ద ఇసుక తోడే ప్రక్రియలో తీవ్రస్థాయిలో నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చీకటి పడిన తర్వాత లభించే రవాణా అనుమతులను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపుతున్నారు. ఒకే ఒక అధికారిక వేబిల్లును ఆధారంగా చూపిస్తూ, దానికి విరుద్ధంగా అనేక లారీల్లో ఇసుకను నింపి సరిహద్దులు దాటిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయానికి




గండి కొడుతూ, నిబంధనలను కాగితాలకే పరిమితం చేస్తూ ఈ రకమైన దందా సాగిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.
ఏదిరా వద్ద రవాణా నిర్బంధం -- 7 కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్!
ఇసుక రవాణాకు వస్తున్న వందలాది భారీ లారీల కోసం ఏదిరా గ్రామ సమీపంలో ఎలాంటి ప్రత్యేక పార్కింగ్ యార్డు లేదా సురక్షితమైన ప్రాంగణం ఏర్పాటు చేయలేదు. దీంతో భద్రాచలం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపైనే ఒకేవైపు లైనులో ఏకంగా 7 కిలోమీటర్ల మేర లారీలను వరుసగా నిలిపివేస్తున్నారు. ఈ అస్తవ్యస్త పార్కింగ్ కారణంగా నిత్యం తీవ్రస్థాయిలో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. అత్యవసర వైద్య సేవల కోసం మండల కేంద్రానికి లేదా జిల్లా ఆసుపత్రికి వెళ్లే అంబులెన్సులు, గిరిజన



రోగులు, పాఠశాల విద్యార్థులు మరియు నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు గంటల తరబడి రహదారిపైనే నరకయాతన అనుభవిస్తున్నారు.
పట్టించుకోని యంత్రాంగం -- కలెక్టర్ స్పందించాలి!
ఏదిరా గ్రామం వద్ద నిత్యం ముదురుతున్న ఈ ట్రాఫిక్ సమస్యపై, అక్రమ ఇసుక తోడకంపై స్థానిక ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. గనుల శాఖ (టీజీఎండీసీఎల్), రెవెన్యూ మరియు పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఏదిరా రీచ్ వద్ద సమగ్ర తనిఖీలు చేపట్టాలని, అక్రమ రవాణాను అరికట్టి, రహదారిపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం.....!

● జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన



మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలగొండ స్వామి, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు జక్కుల వెంకటరమణ, తమ్మరపు బ్రహ్మం, మాచర్ల యెలాద్రి, కోడి లింగయ్య,నట్టు వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూగౌడ్, మునిగ



కోటేశ్వరరావు, ఎల్లురి విజయ్ కుమార్, ఎస్ కే సయ్యద్ బాషా, వల్లపు సోమరాజు, అప్పారావు, ఉపేందర్, పడిగల కృష్ణవేణి, రమాదేవి, బాబురావు, సత్యనారాయణ, హనుమంతు రావు, వెంకన్న,రమణ కుమార్,సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరిలో మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్యస్పందన

● 144 మందికి వైద్య పరీక్షలు,ఉచిత మెడిసిన్ పంపిణీ ● సర్పంచి మాదరి ప్రశాంత్





**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా శ్రీ రామగిరి లో స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెగా హెల్త్ క్యాంప్ ను స్థానిక ఉపసర్పంచి రామగిరి సుమన్, ప్రజా వైద్యులు డా. ఆదూరి కళాధర్ రాజు, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,సీనియర్ నేత పత్తిపాక తిరుపతా చారి,బిజెపి బి ఆర్ఎస్ నాయకులు రొయ్యల చంటి, ఎడ్ల మహేష్, వార్డు సభ్యులు ప్రభృతలతో కలిసి గురువారం సర్పంచి ప్రశాంత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామగిరి ప్రజల ఆరోగ్య పరిరక్షణకే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరంలో 144 మందికి వివిధ డిసీజ్ లైన గ్యాస్ట్రో, లివర్, ఉదరకోశ,కిడ్నీ,ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, సర్జికల్ గ్యాస్ట్రో, గ్యాస్ట్రో మెడిసిన్, ఆంకాలజీ, కార్డియాలజీ, అంకాలజీ, దయాబెటిక్, సైనస్, ఆప్తమాలజీ, జనరల్ సర్జన్, డెర్మటాలజీ, తదితర విభాగాలకు చెందిన గుర్తింపు పొందిన వైద్యులు పాల్గొని రోగులకు ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు.కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన డాక్టర్లు నర్సులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు డా. జంగాల సునీల్ కుమార్, డా.జంగాల స్వాతి,డా. ప్రశాంతి,డా.తబస్సుమ్,జంగాల రాజేశ్వర్రావు శ్రీసామ్యూల్, వార్డు సభ్యులు అంగోతు పంతులు, గొల్లపెల్లి వేణు, జంజిరాల నరేశ్గ్రామ,నర్సులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల చెరువుల కబ్జాకు కాంగ్రెస్ --బీఆర్ఎస్ హయాంలోనే బీజం..

- మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ మరియు మేడిపల్లి డివిజన్ల లో చెరువు భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం -- హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలన





**మేడిపల్లి సెప్టెంబర్ 10( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ-10 డివిజన్‌లో మేడిపల్లి ప్రభుత్వ భూములు, చెరువు బఫర్‌జోన్ పరిరక్షణపై బీజేపీ నాయకులు చేపట్టిన పోరాటానికి స్పందన లభించింది.సర్వే నంబర్ 28లో ఉన్న సుమారు 15 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ స్థలంలో చెరువును ఆనుకుని ఉన్న బఫర్‌జోన్ భూములపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరుగుతున్నాయంటూ బీజేపీ నాయకులు పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో హైడ్రా అధికారులు గురువారం మేడిపల్లి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడిపల్లి డివిజన్ అధ్యక్షులు జమ్ముల ప్రభాకర్ రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర నాయకులు బండారు పవన్ రెడ్డి,బీజేపీ జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డిలు ప్రభుత్వ భూముల పరిస్థితిని అధికారులకు వివరించారు.బీజేపీ నాయకుల ఆరోపణల ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సర్వే నంబర్ 28 పరిధిలోని ప్రభుత్వ భూముల్లో సుమారు ఏడు ఎకరాల మేర భూమి మాయమైనట్లు,చెరువులో మట్టి పోసి కొందరు వ్యక్తులు కమర్షియల్ పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ భూముల పరిరక్షణపై నిర్లక్ష్యం కొనసాగిందని వారు ఆరోపించారు. అదేవిధంగా సర్వే నంబర్ 29లో కొంత మంది కన్స్ట్రక్షన్ పేరుతో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని,ప్రభుత్వ భూములు,చెరువు బఫర్‌జోన్‌లను కాపాడాల్సిన అధికారులు గతంలో పట్టించుకోకపోవడం వల్లే ఆక్రమణదారులకు ధైర్యం వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వాలే ఆక్రమణలకు పరోక్షంగా అవకాశం కల్పిస్తే ప్రజా ఆస్తులు ఎక్కడ మిగులుతాయి?" అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వ భూములు,చెరువుల పరిరక్షణ విషయంలో జరిగిన నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.చెరువు బఫర్‌జోన్,ప్రభుత్వ భూముల్లో జరిగిన ఆక్రమణలు,మట్టి పూడ్చివేతలు,నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కోరారు.ప్రభుత్వ భూమిని ఒక్క గజం కూడా ఆక్రమించ కుండా కాపాడే వరకు బీజేపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మేడిపల్లిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటనతో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

# ప్రజాబాటలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం




**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో బెజ్జంకి విద్యుత్ సెక్షన్ సిబ్బంది ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విద్యుత్ సంబంధిత సమస్యలను పరిశీలించి, పరిష్కార చర్యలు చేపట్టారు.హెచ్‌జీ ఫ్యూజ్‌ల మార్పు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న తీగల తొలగింపు, ఎర్తింగ్ వైర్ రీకనెక్షన్ వంటి పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఏఈ మాహేష్, లైన్‌మెన్ మల్లయ్య, జూనియర్ లైన్‌మెన్ నరేష్ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం... మట్టి గణపతులను పూజిద్దాం

- పర్యావరణ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ



**మేడిపల్లి సెప్టెంబర్ 10( మన ప్రజావాణి)** ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి మట్టి గణపతులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని పర్యావరణ క్లబ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.ఈ మేరకు మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతతో వివిధ రకాల మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.ఉత్తమ విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్,ఉపాధ్యా యులందరూ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులను అభినందించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై వేధింపులు ఆపాలని కోటగిరిలో రైస్ మిల్లర్ల ప్రెస్‌మీట్

- డిసెంబర్ 31 వరకు సీఎంఆర్ చెల్లింపునకు గడువు ఇవ్వాలి.
- రైస్ మిల్లర్లపై దాడులు,కేసుల నమోదు తగదు.
- కరెంటు,హామాలీ చార్జీల పెంపుతో కుదేలవుతున్న రైస్ మిల్లులు.
- 67 శాతం టార్గెట్ రీచ్ కావడం లేదన్న మిల్లర్లు.



**కోటగిరి/ప్రజావాణి:-**రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కోటగిరి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కోటగిరి, వర్ని,రుద్రూర్,పోతంగల్,చందూర్,మోస్రా మండలా లకు చెందిన ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యూనియన్ల కార్యవర్గ సభ్యులు, మెంబర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పటేల్, ప్రధాన కార్యదర్శి నిశాంత్ సేట్ మాట్లాడుతూ.ప్రభుత్వంపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని,రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే తాము అన్ని రకాల ధాన్యాన్ని దించుకుంటున్నామని స్పష్టం చేశారు.ప్రస్తుతం వస్తున్న ధాన్యం నాణ్యత తక్కువగా ఉండటం, తడిసిపోవడం వల్ల మిల్లింగ్ సమయంలో నూక శాతం విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సివిల్ సప్లై ద్వారా 67 శాతం బియ్యాన్ని (సీఎంఆర్) కోరుతున్నప్పటికీ,ప్రస్తుత ధాన్యం నాణ్యతరీత్యా ఆ శాతం సాధించడం సాధ్యం కాదని తెలిపారు. నూకలు, పరం తరుగు పోను తీవ్రమైన షార్టేజ్ ఏర్పడుతోందని పేర్కొన్నారు.సీఎంఆర్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు, ఎఫ్‌సీఐకి చెల్లించడానికి డిసెంబర్ 31 వరకు గడువు ఇవ్వాలని కోరారు.ఆ లోపు బాకీ ఉన్న బియ్యాన్ని పూర్తిగా చెల్లిస్తామని,అప్పటికీ ఇవ్వని వారిపైనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మిల్లింగ్‌లో సమస్యలు తలెత్తినప్పుడు మిల్లర్లను దొంగలుగా చిత్రీకరించి,కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించడం సరికాదని అన్నారు. అధికారులు భూతద్దం పెట్టి పరీక్షలు చేయడం మాని,సివిల్ సప్లై దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇదే విధంగా వేధింపులకు గురిచేస్తే తామందరం కలిసి రైస్ మిల్లులకు తాళాలు వేసి ప్రభుత్వానికి హ్యాండోవర్ చేస్తామని హెచ్చరించారు.కరెంట్ చార్జీలు,హమాలీ చార్జీలు విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వాలు మిల్లింగ్ చార్జీలను సకాలంలో చెల్లించడం లేదని తెలిపారు. గోదాముల కొరత వల్ల లారీలు రోజుల తరబడి వెయిటింగ్ చేయాల్సి వస్తోందని,ఈ స్టోరేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సిరాజ్,కోశాధికారి అన్సర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తన్వీర్ హైమద్, జాయింట్ సెక్రెటరీ నిసార్ హైమద్, మెంబర్స్ గణేష్ సేట్,జుబేర్,ఏక్బాల్, మహమ్మద్ సోహెల్,అన్వర్,సాయి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వాసు,సునీల్,అక్రమ్ ఖాన్,కరీం అతిక్,లయక్,కూచి సిద్దు, కృష్ణారెడ్డి,అశ్వక్ హైమద్,రౌఫ్,సత్తార్, మమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం.. తరతరాలకు స్ఫూర్తిదీపం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షుడు చాపర్తి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కంది కృష్ణచైతన్యరెడ్డి, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు సంఘం రమేష్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కంది కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ.. నాటి దౌర్జన్యాలను ఎదిరించి అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రజక సమాజం ఐక్యంగా ముందుకు సాగి విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గౌరవం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ఉప్పుల బిక్షపతి, బర్ల యాకయ్య, మర్రి రమేష్, గట్ల కృష్ణయ్య, పొదిల ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టం

- కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయకుండా ఉత్తర తెలంగాణను ఎండబెడుతున్నారు
- 22ఏ భూముల సమస్యపై రై తులు ఆందోళన చెందొద్దు:
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 10**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

గురువారం పెద్దపల్లి పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నప్పటికీ కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుల మోటార్లను పూర్తిస్థాయిలో వినియోగించడంలేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు చేపట్టి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాజకీయ కక్షతోనే ఉత్తర తెలంగాణకు సాగునీరు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు.

శ్రీశైలం ప్రాజెక్టు విషయంలోనూ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తాగునీటి అవసరాల పేరుతో తెలంగాణకు నీటి కేటాయింపులపై ఆంక్షలు విధిస్తున్నారని, మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు నీటి తరలింపుపై రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించడం లేదని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం గట్టిగా పోరాడాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్‌పై విమర్శలు చేస్తోందని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వకుండా, రాజకీయంగా ప్రత్యర్థులపై దాడులకు మాత్రం ప్రోత్సాహం ఇస్తోందని విమర్శించారు.

తెలంగాణ సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, ఆయనను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

22ఏ భూముల సమస్య పరిష్కరించాలి

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పెద్దఎత్తున భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రైతులు, భూమి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భూముల విషయంలో ఎవరూ అక్రమంగా డబ్బులు చెల్లించవద్దని, రాజకీయ నాయకులు లేదా అధికారులకు పర్సంటేజీలు ఇవ్వవద్దని సూచించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 22ఏ భూముల సమస్యతో పాటు హైడ్రా అంశంపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోబడి అధికారులు చట్టవిరుద్ధంగా వ్యవహరించవద్దని ఆయన హెచ్చరించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే అధికారులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి

కేసీఆర్ కిట్, రైతుబీమా, రైతుబంధు వంటి గత ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించడం లేదని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్, 42 శాతం రిజర్వేషన్లు, గొర్రెల పంపిణీ తదితర హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.ఉద్యోగ నియామకాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, సంక్షేమ పథకాల అమలు, పరిపాలనపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోరాటాలకు వెనుకాడబోరని స్పష్టం చేశారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యలను విస్మరిస్తే ప్రజలే తగిన సమయంలో ప్రభుత్వానికి సమాధానం చెబుతారని అన్నారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్‌లో ఉప్పరపల్లి విద్యార్థుల సత్తా

- రాష్ట్రస్థాయి పోటీలకు నిఖిల్, కిషోర్ ఎంపిక



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** చదువుతోపాటు క్రీడల్లోనూ మండల కేంద్రంలోని ఉప్పరపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. వరంగల్ ఓసిటీ క్రీడామైదానంలో ఈనెల 3న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు బి.నిఖిల్, ఆర్.కిషోర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 11 నుంచి 13 వరకు బెల్లంపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన నిఖిల్, కిషోర్, పీఈటీ స్వప్నను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# చూపునిచ్చే సేవకు జనతా ట్రస్ట్ శ్రీకారం

- 13న చెన్నారావుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచేందుకు జనతా ట్రస్ట్ ముందడుగు వేసింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో, సిద్దార విద్యాసంస్థల వ్యవస్థాపకుడు కందిగోపాల్ రెడ్డి సహకారంతో, శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో ఈ నెల 13న చెన్నారావుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్ రెడ్డి తెలిపారు.సిద్దార్థ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి నిపుణులైన వైద్యులతో చికిత్స, సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యానికి దూరమవుతున్న వారికి చేయూతనివ్వడమే శిబిరం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని రాణాప్రతాప్ రెడ్డి తెలిపారు. శిబిరానికి సహకరిస్తున్న కందిగోపాల్ రెడ్డి, శంకర ఐ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పోషణ మాసం వేడుకలు - ఆకట్టుకున్న మగవారి వంటల పోటీ



**రాయికల్, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**పోషణ మాసం వేడుకలను పురస్కరించుకుని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాయికల్ మండలంలోని కట్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో వేడుకలను ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అనూహ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రోజూ తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. చిన్నారులకు తల్లిపాలు ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, ఆకుకూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు తీసుకోవడం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు. ఇంటి పెరట్లోనే ఆకుకూరలు, కూరగాయలు పెంచుకోవాలని సూచించారు.పిల్లల్లో ఆహారంపై అవగాహన పెంచేందుకు పాఠశాల విద్యార్థులకు ప్రశ్నల పోటీ నిర్వహించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించారు.వేడుకల్లో భాగంగా మగవారితో వంటల పోటీ నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ పోటీల్లో పడాల తిరుపతి, ఉపాధ్యాయులు అనిల్, రాజేందర్ తో పాటు పలువురు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వంటకాలు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధ,సంధ్య, వైద్యసిబ్బంది, మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందోల్ గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి




● ప్రిన్సిపాల్ సద్గుణ మేరి గ్రేస్

మన సమగ్ర ప్రజావాణి (అందోల్ ) సెప్టెంబర్ 10 సంగారెడ్డి జిల్లాప్రతినిధి అందోల్–జోగిపేటలోని తెలంగాణ సామాజిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో పార్ట్‌టైమ్ సిబ్బంది కొరతతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. పాఠశాల ఆవరణలో కుక్కల బెడద నివారణకు మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, పక్క గ్రామం నుంచి మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించి తాగునీటి సమస్య తీర్చాలని, అధికారులు తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంగన్వాడీలో పోషణ మాసం వేడుకలు



రాయికల్;సెప్టెంబర్ 10(ప్రజావాణి) రాయికల్ పట్టణంలోని 12వ వార్డులో గల 4వఅంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వేడుకలను ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.రోజూ తీసుకునే ఆహారంలో పప్పు దినుసులు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, కూరగాయలతో పాటు ఇంటి పెరట్లో పెంచే మునగ, తోటకూర, గోంగూర, పాలకూర, కరివేపాకు వంటి ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణకు పల్లీపట్టీలు, బీట్ రూట్, క్యారెట్ తీసుకోవాలని తెలిపారు.అలాగే పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, బిడ్డ పుట్టగానే ముర్రిపాలు పట్టించడం, సకాలంలో టీకాలు వేయించడం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు రాధిక, వనిత, రజిత, పద్మ, ఉమాదేవి, రమాదేవి, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి





ప్రజావాణి సెప్టెంబర్ 10 కమలాపూర్ మండల్ మరిపల్లిగూడెం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పేదలు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు భూస్వామ్య నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు ఆమె త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని అన్నారు

# చేతుల్లో మట్టి.. రూపుదిద్దుకున్న పర్యావరణ హిత వినాయకులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పర్యావరణ హిత వినాయక విగ్రహాలను తయారు చేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో విద్యార్థులు స్వయంగా విగ్రహాలను రూపొందించారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు దూరంగా ఉండి సహజసిద్ధమైన పదార్థాలతో వినాయకులను తయారు చేయడం విశేషం. పండుగ సంబరాలతో పాటు ప్రకృతి పరిరక్షణపై సమాజానికి చక్కటి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇల్లా సూరయ్య, అనిల్‌కుమార్ పూదోట, మర్రి రాజు, కన్యధార అనిల్‌కుమార్, భూక్యా క్రాంతి పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

● నల్లబెల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



నల్లబెల్లి, సెప్టెంబర్10 ప్రజావాణి :భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సదాశివ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సీహెచ్ దళపతి ప్రారంభకులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు నూతనకంటి ఆనంద్, డాక్టర్ ఫోనుగోటి గోపాల్, డాక్టర్ అలుగునూరి వినయ్‌కుమార్, పొదికి వసంత శోభన్ అతిథులుగా సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాశ్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు తదితరులు హాజరయ్యారు. విగ్రహ దాతలు పెద్ది మణిపాల్‌రెడ్డి, పెద్ది గణేష్‌రెడ్డిలను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, కొల్లారి లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకింది కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుడు భట్టు సాంబయ్య, సీపీఎం మండల కార్యదర్శి కడం సమ్మయ్య, కడియం మనోహర్, మామిడాల నర్సయ్య, పొదిళ్ల రాంచందర్, సంగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దళపతి మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన వారిని అభినందించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటాన్ని గుర్తుచేశారు.కార్యక్రమంలో నల్లబెల్లి మండలంలోని రజక సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల గణనతోనే బీసీలకు న్యాయమైన వాటా

● విశ్రాంత ప్రొఫెసర్ కే. మురళి మనోహర్





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 10 బీసీలు బానిసత్వ భావజాలాన్ని వీడి విముక్తి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి

ఓబీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి కుల గణన ఎంతో కీలకమని కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్, జాతీయ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజం అధ్యక్షులు కే. మురళి మనోహర్ అన్నారు. దేశ జనగణనలో ఓబీసీల కుల గణన చేపట్టి ప్రతి కులానికి ప్రత్యేక క్యాస్ట్ కోడ్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.గురువారం పెద్దపల్లిలో బహుజన ప్రజాస్వామిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఓబీసీల రౌండ్ టేబుల్ సమావేశానికి కే. మురళి మనోహర్‌తో పాటు ప్రొఫెసర్ తిరునగరి శేషు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగణనలో కుల గణన -- భవిష్యత్తు బీసీ ఉద్యమ కార్యాచరణ అంశాలపై వారు ప్రసంగించారు.ఈ సందర్భంగా కే. మురళి మనోహర్ మాట్లాడుతూ.. బీసీల జనాభా, సామాజిక స్థితిగతులకు సంబంధించిన ఖచ్చితమైన లెక్కలు లేకపోవడంతో ఆర్థిక, రాజకీయ, సామాజిక, పారిశ్రామిక, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలు తీవ్రంగా వెనుకబడుతున్నారని అన్నారు. బీసీలకు దక్కాల్సిన వాటా, అవకాశాలు నిర్ధారించాలంటే ముందుగా వారి జనాభా లెక్కలు తేలాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా డ్రాప్‌డౌన్ పద్ధతిలో కుల గణన నిర్వహించి, ప్రతి కులానికి ప్రత్యేక క్యాస్ట్ కోడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓబీసీల లెక్కలు తేల్చకుండా అడ్డుకోవడం వల్ల వారికి న్యాయమైన ప్రాతినిధ్యం, అవకాశాలు దక్కడం లేదని ఆరోపించారు.బీసీలు తమపై తాము ఏర్పరచుకున్న బానిసత్వ భావజాలాన్ని విడిచిపెట్టి హక్కుల సాధన కోసం విముక్తి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కులాల మధ్య ఉన్న వైషమ్యాల కారణంగా బీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతునా ్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో వెనుకబడిన వర్గాల ప్రజలు కీలక పాత్ర పోషించారని, వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తుచేశారు.

రాష్ట్ర జనాభాలో బీసీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ రాజ్యాధికారంలో తగిన వాటా దక్కడం లేదని అన్నారు. బీసీలకు రాజ్యాధికారంలో న్యాయమైన వాటా లభించే వరకు అస్తిత్వం, హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆధారపడటమే కాకుండా సామాజిక, రాజకీయ అభివృద్ధి కోసం బీసీలు సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.తెలంగాణ నేలపై బలమైన బీసీ ఉద్యమ నిర్మాణానికి పునాది పడుతోందని, భవిష్యత్తులో జరిగే బీసీ ఉద్యమాల్లో పెద్దపల్లి జిల్లా కీలక భాగస్వామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలోని బహుజన ప్రజాస్వామిక వేదిక నిర్మాణాత్మకమైన బీసీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు.

కుల గణన కోసం ఉద్యమిస్తాం

సమావేశంలో పాల్గొన్న వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక రంగాలకు చెందిన పలువురు మాట్లాడుతూ.. భవిష్యత్తు జనగణనలో కుల గణన చేపట్టే వరకు ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. బీసీల హక్కుల కోసం ప్రజలను చైతన్యపరిచి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు న్యాయమైన వాటా, ప్రాతినిధ్యం లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# భైంసాలో 21 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యం సీజ్

● కిరాయి మడిగిలో అక్రమ నిల్వలు.. ఆరు గ్యాస్ సిలిండర్లు కూడా పట్టివేత







నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 10:-నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని మదీనా కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించిన 21 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యాన్ని కరీంనగర్ నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. మదీనా కాలనీకి చెందిన షేక్ ఫరూక్ కిరాయికి తీసుకున్న మడిగిలో బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. సీజ్ చేసిన బియ్యాన్ని ప్రస్తుతం జమీల్ బేగ్‌కు చెందిన పీడీఎస్ దుకాణంలో భద్రపరిచారు. గురువారం ఉదయం ప్రభుత్వ గోదాముకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. బియ్యం నిల్వకు సంబంధించిన వివరాలు, దాని మూలాలు తదితర అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అదేవిధంగా షేక్ రజాక్ వద్ద అక్రమంగా ఉన్నట్లు గుర్తించిన ఆరు గ్యాస్ సిలిండర్లను కూడా అధికారులు పట్టుకున్నారు. బియ్యం, గ్యాస్ సిలిండర్లకు సంబంధించి అధికారులు పంచనామా నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సివిల్ సప్లైస్ కరీంనగర్ ఏఎస్ఓ సీతారెడ్డి, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అక్రమ నిల్వలు, పీడీఎస్ బియ్యం దుర్వినియోగం, అనధికార గ్యాస్ సిలిండర్ల వినియోగంపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# కొత్తపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

● ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్





ప్రజావాణి సెప్టెంబర్ 10 బయ్యారం : గంధంపల్లి--కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సర్పంచ్ పూలమాల వేసి నివాళులర్పించారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ప్రవీణ్ నాయక్ అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చాకలి పెద్దమనుషులు మాచర్ల సుక్కయ్య, కందకట్ల రాములు, కాంగ్రెస్ నాయకులు కారుబోతుల రామ్మూర్తి, చల్లా సురేష్, భూక్య శ్రీను, పసుపులేటి సతీష్, బుర్ర దుర్గారావు, పుల్లూరి బాలరాజు, తిప్పారపు మదను, బోడ సాయి, ఎం.యాకూబ్, రాచమల్ల మహేష్, పుల్లూరి ప్రశాంత్, సిద్ధు, రేపల్లె విజయ్, రేపల్లె మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలలుగా జీతాలు లేక అల్లాడుతున్నాం

● జగిత్యాల జిల్లాలో ఈ-పంచాయతీ ఆపరేటర్ల సామూహిక సెలవు




జగిత్యాల, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):జగిత్యాల జిల్లాలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఐదు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీతాలు లేక కుటుంబాన్ని పోషించుకోవడం, రోజువారీ ఖర్చులు భరించడం, కనీసం విధులకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులు కూడా పెట్టుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు సామూహిక సెలవు పెట్టి నిరసన తెలిపారు. కాగా గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కు సామూహిక సెలవు పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ, గత ఐదు నెలలుగా ఒక్క రూపాయి జీతం అందలేదని, ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని వాపోయారు. పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అన్ని ఆన్ లైన్ పనులు, ప్రభుత్వ పథకాల నమోదు, ప్రజలకు అందించే వివిధ సేవల్లో తాము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వేతనాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆపరేటర్లు దిండిగాల రమేష్, చిలువేరి ప్రశాంత్ కుమార్, గోనె కృష్ణహరి, దాసరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయి





రాయికల్, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):వ్యవసాయానికి సరైన విద్యుత్ ఇవ్వడం లేదని, వచ్చే కరెంటు కూడా అస్తవ్యస్తంగా ఉండటంతో మోటార్లు కాలిపోతున్నాయని ఆరోపిస్తూ రాయికల్ మండల రైతులు గురువారం రోడ్డెక్కారు.పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో రైతులు రాయికల్ పట్టణంలోని విద్యుత్ ఉప కేంద్రం ఎదుట ఆందోళనకు దిగారు. జగిత్యాల–రాయికల్ ప్రధాన రహదారిపై కాలిపోయిన మోటార్లను అడ్డంగా పెట్టి బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో గంట పాటు రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి.రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన 12 గంటల ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని, రాత్రి వేళల్లో ఇస్తున్న విద్యుత్ లో వోల్టేజ్ హెచ్చుతగ్గులతో మోటార్లు కాలిపోయి వేల రూపాయలు నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, పగటి పూటే నాణ్యమైన 12 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న రాయికల్ ఎస్సై సుధీర్ రావు, జగిత్యాల రూరల్ విద్యుత్ శాఖ ఏడీఈ సింధూర శర్మ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం రైతులు ఆందోళన విరమించారు. ఈ నెల 20వ తేదీలోగా సమస్య పరిష్కారం కాకపోతే రహదారిపై వంటావార్పు కార్యక్రమం చేపట్టి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు.

# నోటీసులు అందుకున్న ప్రతిఒక్కరూ ఓటరు పత్రాలు సమర్పించాలి

- మరికల్‌లో యస్ఐఆర్ ఫేజ్--2 ఓటర్ల సవరణ కార్యక్రమం
- ఓటు హక్కును కాపాడుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్10:**చౌడాపూర్ మండల పరిధిలో మరికల్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్ ఫేజ్--2 కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల హాజరు అయ్యారు.పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించచి ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్లు హాజరై,తమ ఓటు హక్కు తొలగిపోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకున్నారు అన్నారు.అధికారులు ఓటర్లకు సంబంధిత ప్రక్రియపై అవసరమైన సూచనలు,అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు సంబంధిత రెండు గుర్తింపు/అర్హత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని,దాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందిర సత్యకుమార్, ఉపసర్పంచ్ పాండు,పిఎసిఎస్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి,బిఎల్ఓ నిరంజన్,గౌస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- ఎంపీడీవో బింగి చిరంజీవి



**రాయికల్, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):**స్వశక్తి మహిళా సంఘ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో బింగి చిరంజీవి అన్నారు.గురువారం రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న మహిళా సంఘ భవన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సర్పంచ్ భారతపు రాజేష్ కు, సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతపు రాజేష్, కార్యదర్శి రాజ్ కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్ సుమిత పాల్గొన్నారు.

## యూరియా యాప్.. రైతులకు శాపం!

- సకాలంలో ఎరువు అందక పంటలకు నష్టం
- ఆఫ్‌లైన్ విధానంలో యూరియా పంపిణీ చేయాలి: జన్ను రమేష్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** రైతుల కష్టాలు తీర్చాల్సిన యూరియా యాప్.. కొత్త సమస్యలకు కారణమవుతోందని ఎంసీపీఐయూ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. యాప్‌లో సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయాలు, రైతులకు అవగాహన లేకపోవడంతో చిన్న, సన్నకారు, కౌలు రైతులు యూరియా కోసం రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.పంటకు కీలకమైన సమయంలో యూరియా అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల అవసరాలు తెలిసిన వ్యవసాయశాఖ అధికారులు ఉండగా యాప్ పేరుతో వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. మండలంలో సాగైన పంటల విస్తీర్ణాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన మేరకు యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను తక్షణమే రద్దుచేసి ఆఫ్‌లైన్ విధానంలో ఎరువులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ..

- తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ..



**కోదాడ, సెప్టెంబర్ 10/ ప్రజావాణి** పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాడు భూస్వాములకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ రజక సంఘం అధ్యక్షుడు సట్టు ఎల్లయ్య, కౌన్సిలర్ తోట శ్రీను, ఉపాధ్యక్షుడు సట్టు నాగేంద్ర, సురేష్, సతీష్, పిల్లుట్ల కిష్టయ్య, జక్కుల శివ,శేఖర్, వీర్యయ, లింగయ్య,సింహా చలం,భాస్కర్,భూమా శ్రీను రజక సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన పత్తిపాక జనార్దన్ వర్మ..



**కోదాడ, సెప్టెంబర్ 10/ ప్రజావాణి** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను గురువారం సూర్యాపేట జిల్లా పెరిక పురగిరి క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్ వర్మ అసెంబ్లీ ఆవరణలో పెరిక కుల సంఘ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి, సంక్షేమం మరియు భవిష్యత్ ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పీకర్‌తో సానుకూలంగా చర్చించారు.అనంతరం జనార్దన్ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిక పురగిరి క్షత్రియ సమాజానికి మరింత గుర్తింపు, గౌరవం మరియు సముచిత ప్రాధాన్యత లభించేలా స్పీకర్ తమవంతు సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి స్పీకర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజ సంక్షేమం, సంక్షేమ ఫలాలు అందరికీ దక్కేలా సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి

- బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నయీమ్.



**కోదాడ, సెప్టెంబర్ 10/ ప్రజావాణి :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూదోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్ఎస్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.టౌన్ అధ్యక్షుడు నయీమ్ మాట్లాడుతూ భూమి కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన తొలి తెలంగాణ మహిళా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. వెట్టిచాకిరీ, భూదోపిడీ, సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తిబాబు, కుక్కడప్పు బాబు, ఉపేందర్, కరీముల్లా, బత్తుల ఉపేందర్, కౌన్సిలర్ నరేష్, పిట్టల భాగ్యమ్మ, అబూ, క్రాంతి, శ్రీకాంత్‌తో పాటు టౌన్ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం



**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 10(మన సమగ్ర ప్రజావాణి):**నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని అరుంధతి ఫంక్షన్ హాల్ లో గణేష్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిరణ్ మై, సి.ఐ వినోద్, ఎస్.ఈ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వినాయక మండప నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. డీజే సౌండ్ విషయంలో నిబంధనలు పాటించాలని, అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

## మేడపల్లి పీహెచ్‌సీలో వైద్య సేవలపై డీఎంహెచ్‌వో సమీక్ష





**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 ప్రజావాణి:** నల్లబెల్లి మండలం లోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి గురువారం సందర్శించారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేశారు. వైద్య సేవలకు సంబంధించిన సూచికలు, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల సాధనపై సమీక్ష నిర్వహించారు.ప్రతి విభాగంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని డీఎంహెచ్‌వో సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రికార్డుల నిర్వహణలో కచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా దొంతరవేణి మహేష్



**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** యాదగిరిగుట్ట లో నిర్వహిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన దొంతరవేణి మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బెజ్జంకి మండల సీపీఐ కార్యదర్శి బొనగిరి రూపేష్ మాట్లాడుతూ మహేష్‌ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. యువజన సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహేష్ కి బెజ్జంకి మండలంలోని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## యం బి బి ఎస్,సీటు సాధించిన అక్షయకు ఘన సన్మానం



**భిక్కనూర్ , సెప్టెంబర్ 10 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన ముదాం అక్షయ యం బి బి ఎస్ లో ఉచిత సీటు సాధించిన సందర్భంగా మున్నూరుకాపు సదర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముదాం సురేందర్--శిరీష దంపతుల కుమార్తె అయిన అక్షయ సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో యం బి బి ఎస్ ఉచిత సీటు సాధించడం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్షయను శాలువాతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్, పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బాల్యాల వెంకట్ నర్సింలుతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు. అక్షయ సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని వారు సూచించారు.

## అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా




**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఖాదర్‌పేట సర్పంచ్ గూడ సంధ్య అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. గురువారం ఖాదర్‌పేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా పెండ్లి రాజలక్ష్మికి రూ.86 వేలు, కూస శ్రీనుకు రూ.44 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడ మహేందర్, ఉపసర్పంచ్ మధుకర్, వార్డు సభ్యులు పెండ్లి ఐలయ్య, వడ్డే రమేష్, మాజీ ఎంపీటీసీ దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొరల పెత్తనాన్ని ధిక్కరించిన ధీరవనిత చాకలి ఐలమ్మ..!

- తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, మహిళా పోరాట స్ఫూర్తికి చిరస్మరణీయ ప్రతీక
- బడుగు బలగిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను స్మరించుకుందాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే







**షాద్‌నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 10 :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారుఈ సందర్భంగా ఐలమ్మ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.సామాజిక వివక్ష, వెట్టి చాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు మున్సిపల్ వార్డు సభ్యులు. కోఆప్షన్ సభ్యులు. రజక సంఘం తాలూకా నాయకులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

## కాచనపల్లి--కోయగూడెం ప్రజలకు ఇక కష్టాలకు చెక్





**ప్రజావాణి సెప్టెంబర్ 10 బయ్యారం:** మండలంలోని కాచనపల్లి--కోయగూడెం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పది పంపుల చింతరేవు వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి కదలిక మొదలైంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు గురువారం వాగు వద్దకు చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.సుమారు రూ.4.01 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న వంతెనకు సంబంధించి బ్రిడ్జి పొడవు, వెడల్పు, నీటి ప్రవాహం, నీటిమట్టం, నిర్మాణం చేపట్టాల్సిన స్థాయి, వంతెన ఎత్తు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అవసరమైన సాయిల్ టెస్టులు, లెవెల్ పరీక్షలు నిర్వహించి నిర్మాణానికి అనుకూలతను పరిశీలించారు. వాగు ఉధృతి, భవిష్యత్‌లో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జి నిర్మాణ స్థాయిని నిర్ణయించనున్నట్లు అధికారులు తెలిపారు.SE, DE, EE, AE స్థాయి అధికారులు స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వంతెన నిర్మాణంతో కాచనపల్లి, కోయగూడెం పరిసర గ్రామాల ప్రజలు, రైతులకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్శిక రాజు, షేక్ యూసఫ్, బానోతు రాంబాబు, నునావత్ కిషన్, నునావత్ సక్రు, ఇర్ప పొటయ్య, గ్రామ పెద్దలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- రూ. 4,500 నగదు సీజ్, ఎనిమిది మందిపై కేసు నమోదు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 ప్రజావాణి:** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గురువారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు నల్లబెల్లి పోలీసులు దాడి చేసి, పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు.?ఎస్సై సాయి ప్రసన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామంలో రహస్యంగా పేకాట స్థావరం నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ. 4,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దళితుల ఆత్మగౌరవాన్ని అవమానిస్తారా?

- బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కన్నం సందీప్ ధ్వజం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ప్రజావాణి** దళితుల పట్ల వివక్ష చూపుతున్న బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు గమనించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కన్నం సందీప్ అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో దళితులు కీలక పాత్ర పోషించినా.. కేసీఆర్ ప్రభుత్వం వారి ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని, మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దళితులను మోసం చేశారని ఆరోపించారు.ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులపై జరిగిన అవమానకర ఘటనపై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్‌కుమార్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మాదారపు చరణ్, విజయ్, రామ్మోహన్, స్వామి, అశోక్, దిలీప్, ప్రభాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఐడి కోసం కర్షకులు నమోదు చేసుకోవాలి

- ఏఈఓ మణికంఠ



**ప్రజావాణి,నెల్లికుదురు:** కర్షకులు రైతు ఐడి కోసం వెంటనే నమోదు చేసుకోవాలని నెల్లికుదురు మండలం ఆలేరు వ్యవసాయ విస్తరణ అధికారి మణికంఠ రైతులకు సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.మండలంలోని ఆలేరు క్లస్టర్ కు చెందిన అన్నదాతలు ఇంకా రైతు ఐడి కోసం నమోదు చేసుకోని వారు వెంటనే తమను సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతు ఐడి ఎంతో ప్రాముఖ్యమైనదని పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు రైతు ఐడి ఎంత కీలకమన్నారు. ఎరువులు పొందడానికి కేంద్రం కొత్తగా యాప్ విధానాన్ని అమలు చేస్తోందని దీనికి రైతు ఐడి తప్పనిసరి అన్నారు. ఆలస్యం చేయకుండా రైతులు ఐడి నమోదు చేసుకోవాలని సూచించారు.

# పారిగామ్ లో పోలాల అమావాస్య సందడి

- సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించిన రైతులు
- రంగురంగుల వస్త్రాలు, పూలమాలలతో బసవన్నలకు అలంకరణ
- బాజాభజంత్రీల నడుమ ఎడ్లను హనుమాన్ ఆలయానికి తరలింపు
- ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు
- పశుసంపద వృద్ధి, పాడిపంటల సమృద్ధికి ప్రత్యేక పూజలు
- పండుగతో గ్రామంలో నెలకొన్న సందడి



**కుమురంభీమ్, సెప్టెంబర్ 10,( ప్రజావాణి) సిర్పూర్(టి):** పోలాల అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని పారిగామ్‌లో రైతులు సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. బసవన్నలను రంగురంగుల వస్త్రాలు, పూలమాలలు, వివిధ రకాల అలంకరణలతో ముస్తాబు చేశారు. అనంతరం బాజాభజంత్రీలతో బసవన్నలను హనుమాన్ ఆలయానికి తీసుకెళ్లి ప్రదక్షిణలు చేయించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పశుసంపద వృద్ధి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఊకె శిరీష దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న ఆదివాసీ ఫాస్టర్స్ ఐక్యవేదిక



**ములకలపల్లి, ప్రజావాణి న్యూస్ , సెప్టెంబర్ 10:** జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో హైద్రాబాద్ ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తూ కామాంధుడి చేతిలో కర్కశంగా బలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన మహిళ ఊకె శిరీష పెద్ద కర్మ(దశదిన కర్మ ) కార్యక్రమంలో పాల్గొని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకోవాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 5 ఎకరాల భూమి, కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక తరుపున జాతీయ అధ్యక్షులు కుర్సం నిరీక్షణరావు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సెక్రటరీ మడివి ఎలీషా , తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాక రమేష్ జాషువా , అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమరం యేసురత్నం , ములకలపల్లి మండల అధ్యక్షులు మడివి మోషే , దమ్మపేట కమిటీ సభ్యులు కోర్స జాన్ బాబు , జోసెఫ్ , ఆదివాసీ నాయకులు సోయం సత్యనారాయణ , ఆరెం ప్రశాంత్, అడ్వకేట్ ఊకె రవి ,రవీంద్రబాబు , మాజీ ఎంపీపీ లలిత, తాటి చిన్న వెంకటేశ్వర్లు, పద్దమ్ నగేష్ ,పూసం సూర్యచంద్రారావు, కుటుంబ సభ్యులు,తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంతో అధికారుల నిద్ర మత్తు వదలగొడుతున్న స్థానిక పౌరుడు

- ఏడు నెలల కాలానికి 10,000 పేజీల రికార్డు పరిశీలనలకు దరఖాస్తు చేసుకున్న బృందం

**భిక్కనూరు, సెప్టెంబర్ 10 ( ప్రజావాణి ):** పారదర్శకతకు ప్రతీకగా చెప్పుకునే ప్రభుత్వ యంత్రాంగం, భిక్కనూరు మండలంలో మాత్రం అక్రమాలకు నిలయంగా మారుతోందా? అధికార దుర్వినియోగం, నిధుల దుర్వినియోగంపై స్థానిక అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించే పరిణామం చోటుచేసుకుంది. భిక్కనూరు మండలానికి చెందిన ఓ సామాజిక కార్యకర్త బొందుగుల భాస్కర్ ఒక నిర్దిష్ట కాలంలో జరిగిన ప్రభుత్వ/ పంచాయతీ కార్యకలాపాలపై సమాచార హక్కు చట్టం, 2005 కింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అట్టి దరఖాస్తుకు ప్రతిగా పంచాయతీ అధికారి దాదాపు 21వేల రూపాయలు జిరాక్సుకు గాను కట్టమని ప్రత్యుత్తరం పంపించడం జరిగింది.దాదాపు 7 నెలల కాలానికి పదివేల పేజీలు ఎలా ఉంటాయి అని మొదటి ఆపిలేట్ అధికారికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మొదటి అప్పిలేట్ అధికారి కూడా అదే సమాధానాన్ని పంపడంతో దరఖాస్తుదారుడు అట్టి 10,600 పేజీలను సమాచార హక్కు చట్టంలో భాగంగా పరిశీలన చేయడానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

ఈ దరఖాస్తులో భిక్కనూరు మండల ప్రజా సమాచార అధికారి అందించడం జరిగింది . దరఖాస్తుదారుడు 01.01.2026 నుండి 29.07.2026 వరకు కాలానికి సంబంధించిన ప్రతి పత్రాన్ని పరిశీలించడానికి అవకాశం కోరారు. కేవలం ఫైళ్లు చూపడమే కాదు, వాటిని పరిశీలించిన తర్వాత అవసరమైన పేజీలను ధృవీకరించిన కాపీలుగా కోరడం ఈ కేసులోని అసలు మలుపు.

ఈ మొత్తం వ్యవహారం వెనుక నిధుల దుర్వినియోగం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ ఉద్దేశపూర్వకంగానే పెద్ద మొత్తంలో డబ్బులు అడుగుతూ నాకు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు అని వాపోయారు. ఒక సామాన్యుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజల కోసం ఖర్చు పెట్టిన ప్రతి రూపాయి ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని వాపోయారు.



దరఖాస్తులోని ప్రధాన డిమాండ్లు:

నిధుల దుర్వినియోగంపై అనుమానం...

01.01.2026 నుండి 29.07.2026 వరకు జరిగిన అన్ని పనులకు సంబంధించిన బిల్లులు, వౌచర్లు, చెల్లింపు ఉత్తర్వులను పరిశీలించడానికి అవకాశం కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా ప్రజల కోసం ఖర్చుపెట్టిన ప్రతి రూపాయి తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని అట్టినిధులు దుర్వినియోగం కాకుండా ప్రజల కోసమే ఖర్చు పెట్టినప్పుడు చూపించడానికి అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు.

అధికారుల కుమ్మక్కు బట్టబయలు..

దాదాపు ఒక 15 చెక్కులకు పదివేల పేజీలు రాశారు అంటే నమ్మశక్యంగా లేదని అందుకే మండల అధికారిని సంప్రదించాలని వారు కూడా సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోవడంతో ఒకే రకమైన సమాధానం ఇవ్వడంతో రికార్డు పరిశీలనకు దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. ఏవైతే 10000 పేజీలు ఉన్నాయో సమాచార హక్కు చట్టం కింద పరిశీలన చేసి నాకు కావాల్సిన ముఖ్యమైన పేజీలను చట్టం ప్రకారం డబ్బులు కట్టి తీసుకుంటానని తెలిపారు.

సమావేశాల మినిట్స్....

పంచాయతీ తీర్మానాలు, సమావేశ మినిట్స్, మరియు హాజరు వివరాలను పరిశీలించడం ద్వారా, అనధికారికంగా లేదా తప్పుడు పద్ధతిలో నిర్ణయాలు తీసుకున్నారా అనేది నిర్ధారితమవుతుంది అని ఏడు నెలల కాలంలో పదివేల పేజీలు ఏ గ్రామ పంచాయతీలో కూడా రాయడం సాధ్యం కాదని ఉద్దేశపూర్వకంగా నాకు సమాచారం అందించకుండా ఉండడానికి ఇది చేసిన ప్రయత్నం లాగా భావిస్తానని నా బృందం చే రికార్డు పరిశీలనలు చేసిన తర్వాత ప్రజలకు అన్ని వివరాలు అందజేస్తానని తెలిపారు.

ఒకవేళ ప్రజా సమాచార అధికారి ఈ సమాచారం/రికార్డులను అందించడంలో విఫలమైతే, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(6) ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో సమాచారం ఇవ్వని పక్షంలో, ఆ సమాచారం ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉంది అని సమాచార హక్కు చట్టంలో ఉంది అని తెలిపారు.ఈ దరఖాస్తుతో భిక్కనూరు గ్రామంలో ప్రతి అధికారి, ప్రతి ప్రజాప్రతినిధి ఉక్కిరిబిక్కిరి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సామాజిక కార్యకర్త పోరాటం విజయవంతమైతే, భిక్కనూరు మండల చరిత్రలో అతిపెద్ద సంచలనంగా మారే అవకాశం ఉంది. ఇది ప్రజలందరూ గమనించాల్సిన పరిణామం.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**భిక్కనూర్ సెప్టెంబర్ 10 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వివిధ విభాగాల్లో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ప్రసూన దేవి భిక్కనూర్ మండల ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. అదే పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అర్చన మండల ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న జ్యోతి మండల ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. పెద్దమల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా



సన్మానించి వారి సేవలను అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి, విద్యారంగానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దమల్లారెడ్డి ఉపసర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, నట లింగం, బుద్ద సుగుణ, సత్తయ్య, గీజివెల్లి మాధవరెడ్డి, కంతి




వసంత, నరసింహులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ గిరి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుల పడాల సతీష్ అరెస్ట్.. బీఆర్ఎస్ నేతలపై పోలీసుల ఉక్కుపాదం

- పడాల సతీష్ అరెస్ట్‌తో కలకలం!
- సీఎం ఇంటి ముట్టడి సమాచారంతో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు
- హైదరాబాద్‌లో: బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్ అరెస్ట్
- మెదక్‌లో: నాగరాజు, లాలు నాయక్, గంజి నవీన్, కాసాపురం కిరణ్ అదుపులోకి
- బీఆర్ఎస్ ఫైర్:"అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అణచలేరు.. ప్రజా సమస్యలపై పోరాటం ఆపలేరు
- "పడాల సతీష్ అరెస్ట్‌తో పోలీసుల ఉక్కుపాదం.. ముట్టడికి ముందే బీఆర్ఎస్ నేతలకు బేడీలు!"
- ప్రశ్నిస్తే అరెస్టు.. నిరసిస్తే నిర్బంధం..
- ఇదేనా ప్రజాస్వామ్యం? అంటూ బీఆర్ఎస్ నేతల మండిపాటు!
- "ముట్టడికి ముందే అరెస్టులు..
- పడాల సతీష్ టార్గెట్‌గా పోలీసుల దూకుడు!"
- "గొంతు విప్పితే అరెస్టా?
- ప్రజా సమస్యలపై పోరాటం ఆపేదే లేదు!"
- సీఎం ఇంటి ముట్టడి సమాచారంతో తెల్లవారుజామునే ముందస్తు అరెస్టులు
- హైదరాబాద్‌లో పడాల సతీష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మెదక్‌లోనూ బీఆర్ఎస్ నేతల ఇళ్ల వద్ద పోలీసుల హడావుడి
- నాగరాజు, లాలు నాయక్, గంజి నవీన్, కాసాపురం కిరణ్ అదుపులోకి
- "ప్రశ్నిస్తే అరెస్టులేనా? ఉద్యమాన్ని ఆపగలరా?" అంటూ బీఆర్ఎస్ నేతల ఫైర్
- ముట్టడికి ముందే అరెస్టుల ముహూర్తం!











**మెదక్ జిల్లా బ్యూరో, ప్రజావాణి, సెప్టెంబర్ 10:** సీఎం ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. గురువారం తెల్లవారుజామునే పలువురు నేతల ఇళ్లకు చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.మరోవైపు మెదక్ జిల్లాలోని చిన్నశంకరంపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అత్తెల్లి నాగరాజు, నూనావత్ లాలు నాయక్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉదయం సుమారు 7 గంటల సమయంలో వారి ఇళ్లకు పోలీసులు చేరుకున్నట్లు తెలిపాయి.అలాగే బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ నాయకుడు గంజి నవీన్, కాసాపురం కిరణ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

"ప్రశ్నిస్తే అరెస్టులేనా?"

ముందస్తు అరెస్టులపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కు అని పేర్కొన్నారు"ప్రశ్నించే గొంతులను అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయగలరా?" అంటూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు!

పోలీసుల చర్యలతో ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజల తరఫున నిలబడి ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై గళం.. పోలీసుల అదుపు!

ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న నేతలను ముందస్తు నిర్బంధాలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలి

- రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుల ఫిర్యాదు




**నంగునూరు, సెప్టెంబర్ 10 (ప్రజావాణి):** శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించేలా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా దళితులు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన పరిణామాలపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వైపు దళితులు నిరసన కార్యక్రమంలో భాగంగా వెళ్లిన అనంతరం, వారు ప్రయాణించిన రోడ్లపై బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం దళితులను అవమానించే చర్యగా భావిస్తున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులను గుర్తించి చట్టపరంగా విచారణ జరిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పెట శంకర్ సూచనలతో నంగునూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాగుల కృష్ణ, సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాగుల కనకయ్య ఆధ్వర్యంలో రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సమాజంలో దళితులపై వివక్ష, అవమానకరమైన చర్యలు కొనసాగడం బాధాకరమన్నారు. దళితులు వెళ్లిన రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం వంటి చర్యలు వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనూ సహించబోమని, వివక్షకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు స్పష్టం చేశారు. ఫిర్యాదుపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) చట్టం కింద తగిన కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాత్రి తిరుపతి, అచ్చిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలకు పెద్దవంగర మండల విదార్థులకు బహుమతులు.



**పెద్దవంగర సెప్టెంబర్ 10 ప్రజావాణి** 09-09-2026 నుండి 10-09-2026 వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ గేమ్స్ లో పెద్దవంగర మండలంలోని క్రీడాకారులు పాల్గొని వాలీబాల్ గర్ల్స్ అండర్ 17 ప్రథమ బహుమతి అలాగే కబడ్డీ గర్ల్స్ లో ద్వితీయ స్థానం, అలాగే అండర్ 14 వాలీబాల్ బాలురు మరియు బాలికలు ద్వితీయ స్థానంలో అలాగే ఖో ఖో లో బాలురు ద్వితీయ స్థానంలో రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు గుర్తూరు గ్రామ సర్పంచి కవిత బాలకృష్ణ, మహబూబాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీ వి. ప్రవీణ్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచి వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం అలాగే జోనల్ లో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దవంగర మండల స్పోర్ట్స్ కన్వీనర్ కంచెర్ల ప్రభాకర్ ,దంతాల పెల్లి స్పోర్ట్స్ కన్వీనర్ శ్రీ నాగి రెడ్డి, తొర్రూరు స్పోర్ట్స్ కన్వీనర్ గీత మేడం అలాగే జోనల్ లో పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యత

- ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు సరికాదు
- సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీఓ 641ను వెంటనే రద్దు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






**షాద్‌నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 10:** సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీఓ 641ను వెంటనే రద్దు చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను, వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా జనావాసాలకు సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లడం సరికాదని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని సిద్దాపూర్ డంపింగ్ యార్డు అంశంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల సిద్దాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజల ఆరోగ్యానికి ముప్పుడంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల చెత్త నుంచి వెలువడే దుర్వాసన, వాయు కాలుష్యం, దోమలు, ఈగలు, ఇతర కీటకాల వ్యాప్తి వంటి సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. అంతేకాకుండా చెత్త నుంచి వెలువడే వ్యర్థాలు భూమిలోకి చేరితే భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని అన్నారు. దీనివల్ల పరిసర గ్రామాలు, జనావాసాల్లో నివసించే ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు వారి ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పుగా మారకూడదని ఆయన అన్నారు. ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏ నిర్ణయాన్ని బలవంతంగా అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి

"ప్రజలకు ఇబ్బంది కలిగించే అభివృద్ధి అవసరం లేదు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత కావాలి. సిద్దాపూర్ డంపింగ్ యార్డు విషయంలో స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పరిస్థితుల్లో ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించు కోవాలి" అని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

డంపింగ్ యార్డు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని ఆయన సూచించారు. జనావాసాలకు దూరంగా, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగని ప్రాంతాన్ని ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ఉద్యమానికి పూర్తి మద్దతు సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం తెలంగాణ సమాఖ్య, SDVP JAC ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రకటించారు. ప్రజల న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యే వరకు వారి తరఫున తన వాణిని వినిపిస్తానని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డు అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక ప్రజలతో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని జీఓ 641ను పునఃపరిశీలించి, సిద్దాపూర్ డంపింగ్ యార్డు ప్రతిపాదనను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి



**పెద్దవంగర సెప్టెంబర్ 10 ప్రజావాణి** పెద్దవంగర మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ దొరల దౌర్జన్యాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ఆమె ధైర్యం, తెగువ, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు సంకపల్లి రవీందర్ రెడ్డి, అనపురం వినోద్ గౌడ్, దాసరి శ్రీను,శోభన్, వెంకన్న సిరి శ్రీనివాస్, కొండ్రతి శ్రీనాథ్, కొండ్రతి కొమరమల్లు వెంకటేష్, లింగమూర్తి, రాములు, రజక సంఘం కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి యువ క్రికెటర్ శతకం

- అండర్-16 స్కూల్ గేమ్స్‌లో 120 పరుగులతో సాత్విక్ శర్మ సత్తా



**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన చేపూరి గోపి కుమారుడు, యువ క్రికెటర్ సాత్విక్ శర్మ అండర్-16 స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీసరలోని లెజెండ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో నీరజ్ పబ్లిక్ స్కూల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉమ్మడి మెదక్ జట్టు తరఫున బరిలోకి దిగిన సాత్విక్ శర్మ 120 పరుగులు చేసి శతకం సాధించాడు. జట్టు విజయంలో కీలకపాత్ర బ్యాటింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి 120 పరుగులు చేసిన సాత్విక్ శర్మ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతడి ప్రతిభను గుర్తించిన బెజ్జంకి క్రీడాకారులు, గ్రామస్థులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పీహెచ్డీ సాధించిన దీపా బానోత్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కాప్రా ECILకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధక విద్యార్థిని డా. దీపా బానోత్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఇద్దరు పిల్లల తల్లిగా, గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందడం అభినందనీయం. డా.దీపా బానోత్ తెలంగాణలో ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన పబ్లిక్ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పరిశోధన జరిగింది. ఉన్నత విద్యా సంస్థల్లో ఉద్యోగుల సంతృప్తికి తగిన సూచనలను కూడా ప్రతిపాదించారు. ఈ పరిశోధనను డా. వి .సమున్నత




పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాములు, డీన్ ప్రొఫెసర్ జహంగీర్, డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ రావు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు సిబ్బంది డా. దీపా బానోత్‌ను అభినందించారు. ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబ బాధ్యతలను పెద్ద కుమారుడు వీదీదూ మరియు చిన్న కుమారుడు ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలోనూ కుటుంబ భాధ్యతలు చూసుకుంటూ పీహెచ్‌డీ సాధించడం ద్వారా దీపా బానోత్ తన సంకల్పం, పట్టుదల, కృషితో కుటుంబ బాధ్యతలు ఉన్నా ఉన్నత లక్ష్యాలను సాధించినట్లు నిరూపించారు. ఈ సందర్భంగా డా. దీపా బానోత్ తన విజయానికి సహకరించిన తన భర్త రవి తేజకు, కుటుంబ సభ్యులకు మరియు తన పరిశోధన పర్యవేక్షకురాలు డా.వి. సమున్నతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన సమయంలో వారు అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం తన పీహెచ్డీ ప్రయాణంలో కీలకమని ఆమె పేర్కొన్నారు. ఆమె సాధించిన ఈ విజయం కుటుంబ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగించాలని ఆకాంక్షించే మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# ఇండోర్ పాఠశాలలో కబడ్డీ ఎంపికలు

- ఇండోర్ పాఠశాలలో 70వ ఎస్‌జీఎఫ్ కబడ్డీ ఎంపికలు




**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 10 :** ఫరూక్‌నగర్ మండలం ఇండోర్ పాఠశాలలో 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపికలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఎంఈవో టి. మనోహర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14 బాలికల విభాగంలో TGWRS కమ్మదనం ప్రథమ, MJP మొగిలిగిద్ద ద్వితీయ స్థానాలు సాధించగా, అండర్-17లో TMRIES నాగులపల్లి ప్రథమ, MJP మొగిలిగిద్ద ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఎంఈవో సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సాగర్ చిన్నబాతిని, డైరెక్టర్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ సాయికిరణ్, క్రీడా అధికారులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# గుత్తి కోటకు అరుదైన గౌరవం

- స్మారక తపాలా బిళ్లకు కీలక ముందడుగు
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషికి మరో గుర్తింపు



**అనంత పురం సెప్టెంబర్ 10 ప్రజా వాణి** అనంతపురం జిల్లాకు చెందిన చారిత్రక వారసత్వ సంపద గుత్తి కోటకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చే దిశగా కీలక ముందడుగు పడింది. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదల చేయాలని అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి చేసిన ప్రతిపాదన కేంద్ర తపాలా శాఖలో కీలక దశకు చేరుకుంది. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదల చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించారు. ఈ ప్రతిపాదనపై కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ, తపాలా శాఖ పరిశీలన జరిపి, స్మారక తపాలా బిళ్ల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రివర్యుల ఆమోదం కోసం సమర్పించింది. తపాలా శాఖ అధికారిక నోట్‌లో గుత్తి కోట రాష్ట్రంలోని అతిపెద్ద కోటల్లో ఒకటిగా, 1921 నుంచి భారత పురావస్తు సర్వే శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర రక్షిత స్మారక చిహ్నంగా ఉన్నట్లు పేర్కొంది. చాళుక్యులు, విజయనగర సామ్రాజ్యం, మొఘులులు, మరాఠాలు, బ్రిటిష్ పాలన వంటి అనేక చారిత్రక దశలకు గుత్తి కోట సాక్ష్యంగా నిలిచిందని గుర్తించింది. గుత్తి కోటలోని బహుళస్థాయి ప్రాకారాలు, బురుజులు, పురాతన మార్గాలు, నీటి నిల్వలు, చారిత్రక శ్రీ రఘునాథస్వామి ఆలయం వంటి నిర్మాణాలు దాని అపారమైన చారిత్రక, నిర్మాణ,సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబిస్తున్నాయని తపాలా శాఖ పేర్కొంది. గుత్తి కోటపై ఇప్పటివరకు స్మారక తపాలా బిళ్ల విడుదల కాలేదని కూడా తపాలా శాఖ అధికారికంగా నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రతిపాదనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. 1 లక్ష బిళ్లల తప్పనిసరి కొనుగోలు నిబంధనకు మినహాయింపుస్మారక తపాలా బిళ్లల విడుదలకు సాధారణంగా అమల్లో ఉన్న 1 లక్ష బిళ్లల తప్పనిసరి కొనుగోలు నిబంధన నుంచి గుత్తి కోట ప్రతిపాదనకు మినహాయింపు ఇవ్వాలని ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు కేంద్రాన్ని కోరారు. ఈ మినహాయింపుతో కూడిన ప్రతిపాదనను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రివర్యుల ఆమోదం కోసం తపాలా శాఖ ఫైల్‌లో సమర్పించింది. గుత్తి కోటకు స్మారక తపాలా బిళ్ల విడుదలైతే అనంతపురం జిల్లా చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించడంతో పాటు, గుత్తి కోటను ప్రముఖ వారసత్వ, సాంస్కృతిక, విద్యా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. "అనంతపురం జిల్లాకు ఉన్న గొప్ప చారిత్రక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదలకు ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే గుత్తి కోట చరిత్రకు, అనంతపురం జిల్లా ప్రజలకు ఇది ఒక ప్రత్యేక గౌరవంగా నిలుస్తుంది" అని ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి పేర్కొన్నారు. గుత్తి కోటకు స్మారక తపాలా బిళ్ల.. అనంతపురం చారిత్రక వారసత్వానికి జాతీయ గుర్తింపు దిశగా మరో కీలక అడుగు.

# వికలాంగుల హామీలు ఏమయ్యాయి

- ఆరోగ్య రక్ష పథకం వెంటనే ప్రకటించాలి గిద్దె రాజేష్
- హామీలు అమలు చేయకుంటే సీఎం రాజీనామా వరకు ఉద్యమం



**చిలుకూరు సెప్టెంబర్10( ప్రజావాణి):** రాష్ట్రంలోని వికలాంగులందరికీ ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో ఉచిత వైద్యం అందించేలా 'వికలాంగుల ఆరోగ్య రక్ష' పేరుతో ప్రత్యేక పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం చిలుకూరు మండలంలో నిర్వహించిన సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచుతామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, వికలాంగుల అట్రాసిటీ చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేస్తామని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా వికలాంగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తరహాలోనే పదవికి రాజీనామా చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, మండల నాయకులు జానకి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## 16 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టిన ఛోటా ప్యాకెట్.. అదేంటంటే?



దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ బ్యాట్‌తో చరిత్ర సృష్టించాడు. సౌత్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 350 పరుగులు చేసిన అతడు, టోర్నీలో ఒకే మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతో భారత క్రికెట్‌లో 16 ఏళ్లుగా కొనసాగుతున్న రికార్డును తన పేరిట మార్చుకున్నాడు.తొలి ఇన్నింగ్స్‌లో భారీ డబుల్..

సౌత్ జోన్‌పై తొలి ఇన్నింగ్స్‌లో ఇషాన్ ఏకంగా 270 పరుగులు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ అతడి బ్యాట్ ఆగలేదు. మరో 80 పరుగులు సాధించాడు. దీంతో రెండు ఇన్నింగ్స్‌ల మొత్తం 350 పరుగులకు చేరింది. ఒకే మ్యాచ్‌లో ఇషాన్ ప్రదర్శించిన ఈ పరుగుల వరదే దులీప్ ట్రోఫీ రికార్డుల్లో అతడిని అగ్రస్థానానికి చేర్చిందిఇషాన్ కిషన్ ఈ ఘనతతో మాజీ భారత వికెట్‌కీపర్ దినేశ్ కార్తిక్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. 16 ఏళ్ల క్రితం వెస్ట్ జోన్‌పై ఒక దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో కార్తిక్ మొత్తం 333 పరుగులు చేశాడు. ఇషాన్ 350 పరుగులతో ఆ మార్కును దాటడంతో కొత్త రికార్డు నమోదైంది.టాప్ జాబితాలో ఇషాన్..దులీప్ ట్రోఫీలో ఒక మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఇషాన్ ఇప్పుడు నంబర్ వన్. కార్తిక్ 333 పరుగులతో తర్వాతి స్థానంలో ఉండగా, రమణ్ లాంబా 320, యూసుఫ్ పఠాన్ 318, కేఎల్ రాహుల్ 315 పరుగులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలోని ఇతర ఆటగాళ్లను అధిగమిస్తూ ఇషాన్ 350 పరుగులతో ప్రత్యేక స్థానం సంపాదించాడు.ఈస్ట్ జోన్‌కు ఇషాన్ అండ..సౌత్ జోన్‌తో ఫైనల్లో ఇషాన్ కిషన్ బ్యాటింగ్ ప్రదర్శన ఈస్ట్ జోన్‌కు కీలకంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 80 పరుగులతో మొత్తం 350 పరుగులు చేయడం ద్వారా తన కెప్టెన్సీలో జట్టుకు భారీ సహకారం అందించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో అతడి ఈ ప్రదర్శన భారత దేశవాళీ క్రికెట్‌లో ప్రత్యేక రికార్డుగా నమోదైంది.

## టీమిండియాకు బిగ్ షాక్.. అఫ్గాన్ టీ20 సిరీస్‌కు స్టార్ పేసర్ దూరం




అఫ్గానిస్థాన్‌తో త్వరలో జరగబోయే టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాను గాయాల భయం వెంటాడుతోంది. ఫిట్‌నెస్ ఆధారంగా జట్టులోకి ఎంపికైన నలుగురు కీలక ఆటగాళ్లలో యంగ్ పేసర్ హర్షిత్ రాణా పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ సిరీస్ నుంచి తప్పుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా బుమ్రా, నితీష్ కుమార్ రెడ్డిల రీఎంట్రీ మీద సస్పెన్స్ కొనసాగుతోందిహర్షిత్ రాణాకు మళ్లీ తిరగబెట్టిన గాయం భారత్, అఫ్గానిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లన్నీ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరగనున్నాయి. దీనికోసం భారత్ ఆటగాళ్లు ఇప్పటికే ఢిల్లీ చేరుకుంటున్నారు. అయితే జట్టులో చోటు దక్కించుకున్న యంగ్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఆశలు నిరాశగా మారాయి. పిక్క కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) నుంచి అతను ఇంకా పూర్తిగా కోలుకోలేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. టీ20 ప్రపంచకప్‌కు ముందు గాయపడిన అతను ఇంగ్లాండ్ పర్యటనలో రీఎంట్రీ ఇచ్చినప్పటికీ మళ్లీ అదే గాయం బాధిస్తుండటంతో అఫ్గాన్ సిరీస్‌కు దూరం కాక తప్పలేదు.

గ్రీన్ సిగ్నల్ సాధించిన వాషింగ్టన్ సుందర్

జట్టుకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చే అంశం ఏంటంటే.. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి స్థాయిలో కోలుకున్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షల్లో అతను పాస్ అయ్యాడు. టీ20 సిరీస్ ప్రారంభ మ్యాచ్ నుంచి తుది జట్టులో ఆడేందుకు సుందర్ అందుబాటులో ఉంటాడని బోర్డు ప్రతినిధి తెలిపారు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ లోతును పెంచడంతో పాటు పవర్ ప్లేలో పొదుపుగా బౌలింగ్ చేయగల సుందర్ రాకతో భారత స్పిన్ విభాగం మరింత బలోపేతం కానుంది.

బుమ్రా, నితీష్ రెడ్డి గాయాలపై సస్పెన్స్

టీమిండియా ప్రధాన వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, తెలుగు యంగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి రీఎంట్రీ మీద క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జులైలో జరిగిన ఇంగ్లాండ్ వన్డే పర్యటన నుంచి బుమ్రా ఎడమ మోకాలు గాయంతో బాధపడుతున్నాడు. నితీష్ రెడ్డి తొడ కండరాల గాయం (క్వాడ్రిసెప్స్) కారణంగా మైదానానికి దూరమయ్యాడు. ప్రస్తుతం వీరిద్దరూ కోలుకునే దిశగా అడుగులు వేస్తున్నారని, ఎన్‌సీఏ మెడికల్ టీం వీరి పురోగతిని నిశితంగా

## భారత్ వర్సెస్ ఆఫ్ఘానిస్తాన్ పోరుకు అంతా సిద్ధం.




భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఆసక్తికరమైన మూడు మ్యాచ్‌ల ౨20 సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఈ సిరీస్ ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ల టెలివిజన్ ప్రసార హక్కులను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ దక్కించుకుంది. దీంతో భారత్‌తో పాటు నేపాల్, మాల్దీవులు, భూటాన్‌లోని క్రికెట్ అభిమానులు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా ఈ మ్యాచ్‌లను వీక్షించవచ్చు.ఓటీటీలో మ్యాచ్‌లు చూడాలనుకునే వారికి సోనీ లివ్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించే అవ కాశం లేదు. ఫ్యాన్‌కోడ్ యాప్‌లో మాత్రమే ఈ మ్యాచ్‌లు అందు బాటులో ఉంటాయి. ఎక్కువమంది చదివినది: ఎఊవశీ: 16 ఫోర్లు, 12 సిక్సర్లతో బీభత్సం.. 37 బంతుల్లో సెంచరీ.. వైభవ్ కంటే డేంజరస్‌గా ఉన్నాడేందయ్యా..!

ఈ సిరీస్ ముందు టీమ్ ఇండియాకు కొన్ని ప్లేయర్ ఫిట్‌నెస్ అప్‌డేట్స్ ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించినట్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధికారికంగా ప్రకటించింది. అయితే, తేదీన అతడు ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనే అవకాశం ఉంది. టెస్ట్ పూర్తయ్యాకే బుమ్రాను సిరీస్‌కుస్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతో సహా మరో ఇద్దరు ప్లేయర్ల ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే తొలి ౨20 మ్యాచ్‌కు మరో నాలుగు రోజులే సమయం ఉండగా, బుమ్రా ఇంకా మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేయలేదు. ఈ నెల తొమ్మిదవ తేదీన అతడు ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనే అవకాశం ఉంది. టెస్ట్ పూర్తయ్యాకే బుమ్రాను సిరీస్‌కు పంపాలా వద్దా అనే దానిపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుంది.

క, హర్షత్ రాణ, నితీష్ కుమార్ రెడ్డి ఇద్దరూ ఇప్పటికే ఫిట్‌నెస్ టెస్టులు, మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేశారు. అయినప్పటికీ, వారిని ఇంకా పూర్తిగా ఫిట్‌గా ప్రకటించలేదు. ఈ నెల తొమ్మిదిన సాయంత్రానికి తుది ఫిట్‌నెస్ నివేదిక వెలువడే అవకాశం ఉంది.

## బంగారం కొనాలనుకునేవారికి భారీ ఊరట.



. ధరలు ఒక్కసారిగా పతనం

గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.బంగారం ధరలు ఇవే..

-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది.-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి.వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్దిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది.-హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది.-ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

## రేషన్ కార్డు ఈకేవైసీ ఇంకా పూర్తి చేయలేదా



రేషన్ కార్డు ఉన్నవారు తమ ఈకేవైసీని పూర్తి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రేషన్ కార్డుల్లో దుర్వినియోగాన్ని అరికట్టడం, బ్లాక్ మార్కెటింగ్‌ను అడ్డుకోవడం, నిజమైన లబ్దిదారులకు మాత్రమే రేషన్ అందేలా చేయడంలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈకేవైసీ పూర్తి చేసేందుకు మీరు రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పని లేదు. రేషన్ డీలర్ల అవసరం కూడా లేదు. ఇందుకోసం ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ కూడా తిరగాల్సిన పని లేదు. ఇంట్లోనే ఉండి మొబైల్ ద్వారా ఈ ప్రక్రియ సులువుగా పూర్తి చేయవచ్చు. ఈ విషయం చాలామంది తెలియక రేషన్ షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొంతమంది మీ సేవ కేంద్రాల చుట్టూ కేవైసీ కోసం తిరుగుతుంటారు. ఆ అవసరం లేకుండా మొబైల్ ద్వారా రెండు నిమిషాల్లోనే కేవైసీ పూర్తి చేసుకోవచ్చుఈ యాప్ ఒక్కటి ఉంటే చాలుకేంద్ర ప్రభుత్వం మేరా రేషన్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో మీ రేషన్ కార్డుకు సంబంధించిన వివరాలతో పాటు కేవైసీ కూడా కంప్లీట్ చేయవచ్చు. మీ రేషన్ కార్డు డిజిటల్ కాపీ డౌన్ లోడ్ చేసుకోవడం, మార్పులు, చేర్పులు చేసుకోవడం, ఇప్పటివరకు ఎంత రేషన్ తీసుకున్నారనే వివరాలు తెలుసుకునే సదుపాయం ఉంది. మీరు కేవైసీ ఇదే యాప్ ద్వారా చేసుకోచ్చు. మేరా రేషన్ యప్, ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ఉంటే సరిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ రెండు యాప్స్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేయడం ఎలా..?

-మేరా రేషన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోండి

-యాప్ ఓపెన్ చేశాక మీ రాష్ట్రాన్ని ఎంచుకోండి-అనంతరం మీ రేషన్ కార్డు నెంబర్, క్యాప్చా నమోదు చేయండి-ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయండి-ఆ తర్వాత ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ సాయంతో మీ ఫేస్ కెమెరా స్క్రీన్‌కు చూపించండి-కళ్లు బ్లింక్ చేయడం ద్వా స్కాన్ సులువుగా పూర్తవుతుంది-ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్క్రీన్‌పై సక్సెస్ అని కనిపిస్తే మీ కేవైసీ పూర్తయినట్లు అర్థం చేసుకోవచ్చు.ఆఫ్‌లైన్ ద్వారా చేసుకోవడం ఎలా..?మీ సమీపంలోని ఏదైనా రేషన్ షాపుకు వెళ్లి మీ రేషన్ కార్డు అందించండి. డీలర్ వద్ద ఉండే బయోమెట్రిక్ మెషిన్ ద్వారా మీ వేలిముద్రలు అందించడం వల్ల ఈకేవైసీ పూర్తవుతుంది. అలాగే సమీపంలోని మీ సేవా కేంద్రానికి వెళ్లి అయినా పూర్తి చేయవచ్చు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీఒక్కరూ ఈ

## పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?



ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్ౖరాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్‌ఆర్‌ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంద్రూ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖవూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ౨ సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.



ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకొలేదు. ఇక ఈ చిన్నది ఫంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహర్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అస్సాంలో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహర్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహర్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..

## ఆడపిల్లలంటే ఆట వస్తువులు కాదు.. అలా చూపిస్తే ఒప్పుకోను

## చూడ్డానికి సరదాగా కనిపించే షాలినీ జీవితంలో ఇంతటి విషాదం ఉందా



బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా జరుగుతోంది. సెప్టెంబర్ 06న ప్రారంభమైన ఈ రియాలిటీ షోలో మొత్తం 16 మంది కంటెస్టెంట్స్ అడుగు పెట్టారు. అందులో 10 మంది సెలబ్రిటీ కంటెస్టెంట్స్ కాగా, మరో ఆరుగురు కామనర్స్ కోటాలో హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చారు. అలా అగ్ని పరీక్ష సీజన్ 2 లో సత్తా చాటి మెయిన్ కంటెస్టెంట్ గా హౌస్ లోకి అడుగు పెట్టిన ఆరుగురిలో షాలినీ పటేల్ ఒకరు. ఆస్ట్రేలియాలో ఉండే ఈ తెలుగమ్మాయి సోషల్ మీడియాలో బాగా ఫేమస్. ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ రీల్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ పాపులారిటీతోనే బిగ్ బాస్ అగ్ని పరీక్షకు ఎంపికైంది. తన డైన ఆట, మాట తీరుతో జడ్జీలతో పాటు బిగ్ బాస్ అభిమానులను ఇంప్రెస్ చేసింది. కాగా 'అగ్ని పరీక్ష 2' కాంటెస్ట్ లో షాలినీ ని చూసినప్పుడు చాలా మంది ఈ అమ్మాయికి పొగరు, యాటిట్యూడ్ ఎక్కువ అని అనుకున్నారు. అసలు ఈ అమ్మాయి బిగ్ బాస్ హౌస్ లోకి రాకూడదు అని కూడా చాలా మంది కోరుకున్నారు. రివ్యూయర్స్ తో పాటు నెటిజన్లు కూడా షాలినీపై పలు సందర్భాల్లో తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. అయితే ఎప్పుడూ యారోగెంట్ గా కనిపించే షాలినీ జీవితంలో కొన్ని విషాద సంఘటనల గురించి చాలా మందికి తెలియదు. బహుశా వాటి కారణంగానే ఆమె ఎప్పుడూ సీరియస్ గా కనిపిస్తుందేమోనని నెటిజన్లు అభిప్రాయపడుఉతన్నారు.బిగ్ బాస్ అగ్ని పరీక్ష సీజన్ 2' పూర్తి అయ్యాక, బిగ్ బాస్ 10 లోకి ఎంట్రీ ఇచ్చేముందు షాలినీ పటేల్ ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది షాలిని. ఇదే క్రమంలో తన జీవితంలో జరిగిన విషాదాలను కూడా షేర్ చేసుకుంది. 'నాకు 8 ఏళ్ల వయస్సులోనే అమ్మ చనిపోయింది. ఆ తర్వాత కొన్నేళ్లకు నాన్న కూడా చనిపోయాడు. నేను ఈ విషయాన్ని అగ్ని పరీక్ష కాంటెస్ట్ లో చెప్పలేదు. ఎందుకంటే సానుభూతి తో ఓట్లు సంపాదించడం నాకు ఇష్టం లేదు' అంటూ చెప్పుకొచ్చింది షాలిని. ప్రస్తుతం షాలినీ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. అయితే ఈ విషయంలో కూడా కొందరు షాలినీని ట్రోల్ చేస్తున్నారు. ఇప్పుడు బిగ్ బాస్ హౌస్ లో సానుభూతికి ఉపయోగపడుతుందనే షాలినీ వీడియోలు బయటకు వచ్చాయని కొందరు షాలినీ ని విమర్శిస్తున్నారు.




## '15 ఏళ్ల నా కల నెరవేరింది.. నా బిడ్డలా చూసుకున్నా

మాస్ మహారాజా రవితేజ– శివ నిర్వాణ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ తో తెరకెక్కిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా ఇప్పటికే రూ. 200 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఈ సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతుండడం విశేషం. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.ఇదిలా ఉంటే ఇరుముడి సినిమా నుంచి తాజాగా మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. కార్తీకమాసం ఫుల్ వీడియో పాటను ఇరుముడి టీమ్ విడుదల చేసింది. ఈ పాటకు డైరెక్టర్ శివ నిర్వాణ లిరిక్స్ అందించడం విశేషం. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ పాడడంతో పాటు కంపోజ్ చేశారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ ఈ 'కార్తీకమాసం..' నూ రూపొందించారు. మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. కాగా ఇరుముడి సినిమాలోని పాటలన్నీ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా 'మల్లెపూల పల్లకి సాంగ్'కు ఆడియెన్స్ థియేటర్లలో పూజలు, హారతులు పడుతున్నారు. ఇటీవలే ఈ సాంగ్ ఫుల్ వీడియోను కూడా రిలీజ్ చేశారు మేకర్స్.

## డియెన్స్ గెట్ రెడీ.. ఓటీటీలోకి వచ్చేస్తోన్నరవితేజ 'ఇరుముడి'!



మాస్
మహరాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా సంచలన విజయం సాధించింది. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ కు తోడు అయ్యప్ప స్వామి నేపథ్యం ఉండడంతో ఇరుముడి సినిమాకు బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు వచ్చాయి. ఇప్పటికే ఈ సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఇరుముడి సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరుముడి సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ పై ఆసక్తి రేపుతోంది. సాధారణంగా ఒక సినిమా థియేటర్లలో రిలీజయ్యాక నాలుగైదు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేస్తోంది. మరీ పెద్ద సినిమాలైతే ఆరు వారాలు పట్టవచ్చు. మరీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఇరుముడి ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఫ్యాన్సీ ధరకు 'ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం సినిమా విడుదలైన నాలుగు వారాల తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకురావాల్సి ఉంది. దీని సెప్టెంబర్ 18 నుంచే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే ప్రచారం జోరుగా సాగింది.
అయితే ఇప్పుడు ఇరుముడి స్ట్రీమింగ్ డేట్ మారిందని సమాచారం. థియేటర్లలో మంచి కలెక్షన్లు వస్తున్నందున ఓటీటీ విడుదలను మరికొన్ని రోజులు వాయిదా వేసే యోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. దీనిపై వారు ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇరుముడి స్ట్రీమింగ్ మరింత ఆలస్యం కావొచ్చునని తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ రానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర బాగా హైలెట్ అయ్యింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.

## నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా



టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్




## విజయ్ అభిమానులకు క్రేజీ న్యూస్.. రణబాలి టీజర్ రిలీజ్

టాలీవుడ్ స్టార్, రౌడీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న మూవీ రణబాలి. ఈ మూవీ టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీకి సంబంధించిన క్రేజీ అప్డేట్ వచ్చింది. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్ తాజాగా చిత్ర బృదం రిలీజ్ చేసింది. 19వ శతాబ్దం 1854-1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి చారిత్రక నేపథ్యంలో రాయల సీమ ప్రాంత అధిపత్య పోరాటాలు, వాస్తవ ఘటనల ఆధారంగా ఈ మూవీ తెరక్కెతున్న విషయం తెలిసిందే. కాగా, రీసెంట్‌గా రిలీజ్ చేయగా సినిమా టీజర్ అదిరిపోయింది. ఇందులో విజయ్ దేవరకొండ శింగనమల బొబ్బిలి రణబాలి పాత్రలో కనిపించి, తన నటనతో అందగొట్టాడు. యాక్షన్ సీన్స్, తన డైలాగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ఈ సినిమాకు మ్యూజిక్ ప్రాణం పోసిందంని చెప్పాలి. సినిమాలో సంగీతం చాలా అద్భుతంగా ఉంది. అలాగే స్టార్ బ్యూటీ రష్మిక విజయ్ దేవరకొండ భార్య, జయమ్మ పాత్రలో తన నటనతో ఆకట్టుకుంది. మొత్తానికి టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది. ఇక ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com